సంపుటము-III
నెం. 6

27 ఆగస్టు, 1992,
గురువారము,
(శక సం. 1914,
భాద్రం - 5)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | .. 429 |
| 2. | సభా కార్యక్రమము. | .. 455 |
| 3. | ప్రకటన. | .. 473 |
| 4. | సభా సమక్షములో వుంచిన పత్రములు. | .. 473 |
| 5. | సభా కార్యక్రమము. | .. 474 |
| 6. | ముఖ్యమంత్రి తరఫున వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ప్రకటన: | |
| | - కృష్ణా నదీ రిజర్వాయర్లలోని నీటిస్థాయి గురించి. | .. 481 |
| | 1992-1993 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ. - (నాల్గవ రోజు) | .. 483 |

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది.
1993

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సిహెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాధ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకట్రావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఎడిటరు | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

# అధికార నివేదిక

(ఏడవ సమావేశము: ఆరవ రోజు)

---

గురువారము, ఆగస్టు 27, 1992

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

Mr. Speaker:- Questions 41 (*5565) and 44 (*6329) are postponed.

### ఎన్.ఆర్.ఐ.లు పరిశ్రమలను ప్రారంభించుట

42–

*6267– సర్వశ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ), ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– భారీ పరిశ్రమలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పరిశ్రమలను నెలకొల్పడానికి మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టవలసిందిగా ప్రవాస భారతీయులను (ఎన్.ఆర్.ఐ.లు) ఆహ్వానించిన విషయం వాస్తవమేనా;

(ఆ) 1991 డిసెంబరులో, హైదరాబాదులో ఎన్.ఆర్.ఐ.ల సమావేశం జరిగిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఎన్.ఆర్.ఐ.లు ఏ విధంగా ప్రతిస్పందించారు, ఎన్.ఆర్.ఐ.లకు ఇవ్వజూపిన ప్రోత్సాహకాలెవ్వి, వారు పెట్టుబడి పెట్టడానిక్కై గుర్తించిన ప్రాంతాలెవ్వి?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– (అ), (ఆ) అవునండీ.

(ఇ) వివరణ సభాసమక్షంలో ఉంచడమైనది.

ఎన్.ఆర్.ఐ.లకు సంబంధించినంతవరకు హైదరాబాదులో ఒక కాన్ఫరెన్స్ జరిగింది. దానికి నాలుగు వందలమంది ఎన్.ఆర్.ఐ.లు ఎటెండ్ అయ్యారు. దానిని పురస్కరించుకొని చాలా అప్లికేషన్స్ వచ్చాయి. ఆ అప్లికేషన్స్ లిస్ట్‌ను సమాధానానికి జతపరచి ఇక్కడ ఇవ్వడం జరిగింది. అవసరమైతే అందరికీ దీనిని సర్క్యులేట్ చేస్తాను. ఇది ఉపయోగకరమైన ఇన్ఫర్మేషన్. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం నాయకత్వంలో ఇద్దరు

---

* An asterisk before the name indicates confirmation by the Member.



J.No. 186-1

ఆఫీసర్స్‌తో కూడిన కమిటీని అమెరికాకు పంపించారు. అక్కడ ఎనిమిది రోజులు కార్యక్రమం జరిపి పరిశ్రమలకొరకు 6, 7 వందల డాలర్లు ఖర్చుపెట్టేందుకు అప్లికేషన్స్ కలక్ట్‌చేశాము. దీనిపై చాలా భోగట్టా కలక్ట్‌చేసి ఫిలిం రూపకంగా తీయడం జరిగింది, అదేవిధంగా పుస్తకరూపకంగా అచ్చువేసి అక్కడ పంచిపెట్టడం జరిగింది. ఎంబెస్సీ సహాయంతో చాలామందిని కలుసుకోవడం జరిగింది. ఇది చాలా ఎంకరేజింగ్‌గా ఉంది. వారు రెండు ప్రశ్నలు అడిగారు. అవేమిటంటే బ్యూరోక్రటిక్ డిలే కావచ్చు అని. అలాగే ఇక్కడికి వచ్చాక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెడీగా ఉండాలన్నారు. మా ప్రభుత్వం దీనికి సంబంధించిన చర్చలన్నీ తీసుకొని ఎన్.ఆర్.ఐ.లు రాగానే వారి కోర్కెలను పూర్తిచేసి పంపుతున్నాం. దానికి అప్రిసియేషన్ లెటర్స్‌కూడా వస్తున్నాయి. కంప్లీట్‌గా గేరవ్ అయి ఉన్నాయి. మనం ఆ పార్టీ ఈ పార్టీ అనకుండా మనందరం ఎంకరేజ్‌చేసి ఫారిన్ ఎక్స్చేంజి రూపకంగా మన రాష్ట్రంలో పరిశ్రమలు వచ్చేటట్లు చూడాలి. ఇక పరిశ్రమలను ఎక్కడ నెలకొల్పాలన్న విషయానికివస్తే ప్రభుత్వపాలసీ ఏమిటంటే ఇవి అన్ని జిల్లాలలోనూ స్ప్రెడ్ వోవర్ చేయాలనేది. ఆ ఎన్.ఆర్.ఐ. ఏ జిల్లాకు సంబంధించినవాడైతే ఆ జిల్లాకు ప్రిఫరెన్స్ ఇవ్వాలనుకొంటున్నాం. ఇంకా ఏమైనా భోగట్టా అవసరం ఉంటే దీనికి సంబంధించిన పుస్తకాలు చూడవచ్చు, ఒక ఫిల్మ్‌కూడా ఉంది కాబట్టి శాసనసభ సమావేశాలు పూర్తి అయ్యేలోగా గౌరవసభ్యులకు చూపించడం జరుగుతుంది. అది చాలా ఉపయోగకరంగా వుంటుంది.

ప్రశ్న నెం. 6267కు సంబంధించిన వివరణ:

<u>అనుబంధం – ఏ</u>

హైదరాబాదులో ఎన్.ఆర్.ఐ. అంతర్జాతీయ సమావేశం ముగిసిన తరువాత అందిన ప్రతిపాదనలు:

| ఎన్.ఆర్.ఐ. పేరు | ప్రాజెక్టు ప్రతిపాదన | పెట్టుబడి |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | | (రూ. కోట్లలో) |
| 1. శ్రీ అంజన్ సుభాని, యు.ఎస్.ఏ. | 100 శాతం సాఫ్ట్‌వేర్ అభివృద్ధి | 0.30 |
| 2. శ్రీ రంగస్వామి, లోకస్, ఫ్రాన్సు | సహజ చక్కెర ఉత్పత్తి | 2.00 |
| 3. శ్రీ ఆర్. లోకస్, ఫ్రాన్సు | చక్కెర ఉత్పత్తి పరికరాల తయారీ | 0.50 |
| 4. డా. కిడించి రఘునాధ్ యు.ఎస్.ఏ. | సోలాం పంపుల తయారీ | 0.40 |
| 5. శ్రీ రామ్. కె.రెడ్డి యు.ఎస్.ఏ. | బల్కు డ్రగ్స్ తయారీ | 75.00 |
| 6. శ్రీ వెంకట నరసింహా | ద్రావణి వెలికితీత (సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్) | 2.38 |

| (1) | | (2) | (3) |
|---|---|---|---|
| 7. | శ్రీ ద్వారలోకేష్‌షా | హెవి డ్యూటీ కంప్యూటర్లైజుడు న్యూమెరికల్ కంట్రోల్డు టర్నింగ్ మెషిన్ల అసెంబ్లింగ్ | 4 00 |
| 8 | డా॥ మోర వి ఎస్ రెడ్డి, యు ఎస్ ఏ | ష్రింప్ కల్చరు, ప్రాన్ కల్టివేషన్ రొయ్యల పెంపకం | 1 50 |
| 9. | శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు, యు ఎస్.ఏ. | – డిటో – | 1 50 |
| 10. | శ్రీ దాట్ల కృష్ణమరాజు యు.ఎస్ ఏ | –డిటో– | 1·50 |
| 11. | శ్రీ రషీద్‌టిన్ యూసఫ్ కె ఎస్.ఏ. | –డిటో– | 1 50 |
| 12. | శ్రీ సూర్యనారాయణరాజు వెగన్న యు ఎస్ ఏ | –డిటో | 1 50 |
| 13 | శ్రీ పి.వి సోంటి, యు ఎస్.ఏ. | వాయు, సౌర, ఇంధన వ్యవస్థ నుండి ఫోటో వోల్టాయిక్ విద్యుచ్ఛక్తి ఉత్పాదన డివైస్‌లను సంఘటిత పరచడం | 0 23 |
| 14 | శ్రీ ఎ వి. మోహనరావు, యు ఎస్.ఏ. | గ్యాసు ఆధార విద్యుచ్ఛక్తి ఉత్పాదన | 820·00 |
| 15. | డా. శ్రీధర్ సముద్రాల యు కె | కోస్తాల థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం దర్మల్ విద్యుచ్ఛక్తి | 1,560 00 |
| 16. | శ్రీ పాదం ఖన్నా, యు.ఎస్.ఏ | ఆహార ప్రక్రియ కర్మాగారం | 94·00 |
| 17. | శ్రీ సునీల్ ఆస్థాన, యు.ఎస్.ఏ | అంతర్జాతీయ మహిళా సాంకేతిక, నిర్వహణ సంస్థ | 13·00 |
| 18. | శ్రీ ఎ.ఎస్ ఎం.రావు | 100 శాతం ఎగుమతుల నిమిత్తం ఫిష్ మీల్, ఫ్రోజన్ ఫిష్‌కు సంబంధించి ఆన్ బోర్డు ప్రాసెసింగు | 14 00 |

| (1) | | (2) | (3) |
|---|---|---|---|
| 19. | శ్రీ మ్యెటర్, జర్మనీ | అక్యుమ్‌లేటర్స్, ప్రొసెస్ ఫిల్టర్స్ | 0.95 |
| 20. | శ్రీ తుల్సి రూపాణి, యు.ఎస్.ఏ. | వెల్డెడు వ్యైర్ మెష్, వ్యైర్ మెష్ ఉత్పత్తులు | 0.85 |
| 21. | శ్రీ జె.బి. కృష్ణమూర్తి, యు.ఎ.ఇ. | వినియోగించిన నూనెల రీఫైనింగు | 226.00 |
| 22. | శ్రీ సాడియా, కె.ఎస్.ఏ. | ఐ.వి.ఫ్లూయిడ్ డ్రగ్స్ ఫార్ములేషన్సు, డయాగ్నస్టిక్ కిట్స్ | 1.18 |
| 23. | శ్రీ కె. మధుకర్‌రెడ్డి | సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ (ద్రావణి వెలికితీత) ఆయిల్ యూనిట్ | 2.17 |
| 24. | శ్రీ శ్రీరామజయసింహా, యు.ఎస్.ఏ. | కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ | 0.32 |
| 25. | శ్రీ ప్రభాకరరావు కెనడా | ఎలక్ట్రోస్టేటెడ్ విధానం ద్వారా పారిశ్రామిక ప్రయోజనాల నిమిత్తం నీటిని శుద్ధి చేయడం | 0.40 |
| 26. | శ్రీ సుబ్బారావు, | పోలీ—ట్యూబ్స్ | 0.60 |
| 27. | శ్రీ ఎస్.ఎస్. నాయుడు, కె.ఎస్.ఏ. | రబ్బరు, గ్లాస్ లైనింగ్ | 1.20 |
| | | | 2,826.98 |

ప్రశ్న నెం. 6267 కోసం సంబంధించిన వివరణ:

అనుబంధం — బి

ప్రవాసేతర భారతీయులకు ఇవ్వజూపిన ప్రోత్సాహకాలు:

నామమాత్రపు సర్వీసు ఛార్జీలను చెల్లించడంద్వారా ఎన్.ఆర్.ఐ.లుచే 'ఎన్రిచ్'కు జనరల్ పవర్ ఆఫ్ అటార్నిష్పై ప్రాజెక్టులను నెలకొల్పడానికిగాను అవసరమైనట్టి వివిధ అనుమతులను, ఆమోదాలను పొందడంలో కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వంతోను ఇతర ఏజెన్సీలతోను సంబంధాలను ఏర్పరచుకోవడం, ఈ విధంగా అనుమతుల, ఆమోదాలకోసం సంబంధిత కార్యాలయాల చుట్టూ అదేపనిగా తిరుగకుండా ఎన్.ఆర్.ఐ.లకు ఈ విషయంలో సహకరించడం.

— సంస్థలనుండి, వాణిజ్య బ్యాంకులనుండి ఆర్థిక సహాయాన్ని సమకూర్చడం,

— హైదరాబాదుకు 25 కిలోమీటర్ల దూరంలోవున్న బొల్లారం గ్రామంలో మొత్తం విక్రయ ప్రాతిపదికప్తై కేటాయించవలసివున్నట్టి 162 ఎకరాల విస్తారమైన విస్తీర్ణంలో ప్రత్యేకంగా అభివృద్ధి చెందిన 'ఎన్రిచ్' పారిశ్రామిక ఎస్టేటులో ఎన్.ఆర్.ఐ లు పరిశ్రమలను నెలకొల్పడానికిగాను వెంటనే లభ్యమయ్యే పారిశ్రామిక సదుపాయాలను కల్పించడం.

— నివాసంకోసం పట్టణాభివృద్ధి సంస్థలద్వారా కేటాయించినట్టి స్థలాలను పొందడంలో ఎన్.ఆర్.ఐ.లకు సహాకరించడం.

— ఎల్.పి.జి గ్యాసు కనెక్షను/టెలిఫోను కనెక్షను మున్నగువాటిని పొందడంలో సహాయం చేయడం/వాటిని సమకూర్చడం.

— ఎన్.ఆర్.ఐ.లు హైదరాబాదుకు వచ్చివున్నప్పుడు చెల్లింపు ప్రాతిపదికప్తై వారి వినియోగార్థం టెలిఫోను, ఫాక్స్, కంప్యూటరు, వాహనాలు, ఇతర మద్దతు సర్వీసులు వంటి కార్యాలయ నిర్వాహక (సెక్రటేరియల్) సౌకర్యాలను అందుబాటులో వుంచడం.

— సదుద్దేశంతో భారతదేశానికి తిరిగివచ్చిన ఎన్.ఆర్.ఐ.లకు 'ఎన్రిచ్' ద్వారా ముఖ్యమైన సదుపాయాలను అంటే పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం, టెలిఫోను, టెలెక్సు, ఫాక్స్, ఎల్.పి.జి. గ్యాసు కనెక్షన్లు, నివాసానికి స్థలం లేదా భవనంవంటి సదుపాయాలను సమకూర్చడం.

— అంతేకాకుండా, విదేశాలలోవున్న తమ సహోద్యోగులకు సందేశాలను పంపడంలోను, వారితో ఉత్తర ప్రత్యుత్తరాలను జరపడంలోను ఎన్.ఆర్.ఐ.లకు అవసరమైనట్టి కార్యాలయ నిర్వాహక (సెక్రటేరియల్) సహాయాన్ని అంతటిని అందించడానికై - 'ఎన్రిచ్' కార్యాలయంలో సలహా విభాగాన్ని కూడా నెలకొల్పడమయింది.

— నివాస భారతీయులతో సమానంగా ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వజూపిన అన్ని రాయితీలను/ప్రోత్సాహకాలను వినియోగించుకోవడానికిగాను నివాసేతర భారతీయులు అర్హులుగా వుంటారు.

<u>ప్రశ్న నెం. 6267కు సంబంధించిన వివరణ:</u>

## అనుబంధం – సి

ఎన్.ఆర్.ఐ.ల పెట్టుబడులకు గుర్తించిన ప్రాంతాలు:

1. ఇంజనీరింగు
2. ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్స్
3. కెమికల్, అలయిడ్ ఇండస్ట్రీస్
4. డ్రగ్స్, ఫార్మాస్యూటికల్స్

5. ప్లాస్టిక్ పరిశ్రమలు
6. ఆహార పరిశ్రమ
7. ఖనిజ ప్రాతిపదిక పరిశ్రమలు
8. 100 శాతం ఎగుమతి ప్రాధాన్యతగల యూనిట్లు
9. ఇతర పరిశ్రమలు
10. చేపలు పట్టడం, రొయ్యలు, సముద్రపు లోతు జలాల్లో చేపలు పట్టడంతో సహా ఆహార ప్రక్రియ యూనిట్లు.
11. ఆయిల్ పామ్ ఉత్పత్తి
12. 100 శాతం ఎగుమతులకోసం గ్రానైట్ యూనిట్లను నెలకొల్పడం
13. సోలార్ ఎనర్జీ యూనిట్లను నెలకొల్పడం
14. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఎగుమతులు.
15. ప్రవాస భారతీయులకు గ్యాసు ఆధార విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు, ధర్మల్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):— అధ్యక్షా, అదృష్టవశాత్తు మంత్రిగారు చూపిస్తామన్న ఫిల్మ్‌ను నేను చూసే అవకాశం కలిగింది, ఢిల్లీలో చూశాను. ఈ ప్రశ్న చివరి భాగానికి స్పష్టమైన సమాధానంరాలేదు. ఇన్సెంటివ్స్ ఏమిటి? What are the incentives what you have offered to the N.R.Is.? What are the places?

Sri P. Ramachandra Reddy:- Before raising of the session, I will circulate the book to all the Hon. Members which contains all the details.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట):— అధ్యక్షా, వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో 2,826 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి 27 మంది ముందుకు వచ్చారని, 15 ప్రాంతాలను ఐడెంటిఫై చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇన్సెంటివ్ లిస్ట్‌కూడా బాగానే ఇచ్చారు. కాని నాకు తెలిసినంతవరకు ఇతర ఫార్మాలిటీస్‌ను పూర్తిచేయడంలో క్రింది స్థాయి అధికారులు అనేక రకాలైన చిక్కులు కల్పిస్తున్నారు. సెక్రటరీ లెవల్‌వరకు ఫరవాలేదు కాని సెక్షన్ ఆఫీసర్ స్థాయినుంచి నానా అవస్థలుపెట్టి చివరికి ఈ దేశానికి రాకుండాపోతే బాగుంటుందనే భావం కలిగేవిధంగా ఏడిపిస్తున్నారు. అప్రిసియేషన్ లెటర్స్‌కూడా వచ్చినట్టు వీరు చెపుతున్నారు కాని ఒకరిద్దరి దగ్గరనుంచి వస్తే రావచ్చు. మంత్రులు ఇంట్రెస్ట్ తీసుకొన్న కేసులలో తొందరగా అనుమతి వచ్చివుంటే వండవచ్చుకాని వాస్తవంగా చాలా డిఫకల్టీస్ ఉన్నాయి. వీటిని ఓవర్‌కం చేయడానికి మీరు చర్యలు తీసుకొంటారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, గత డిసెంబర్‌కంటే మొదలువారు చెప్పిన ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే. ఆ తరువాత ఎన్.ఆర్.ఐ.ల కాన్ఫరెన్స్ అయిన తరువాత వారినుంచి అన్ని విషయాలు విని సింగిల్ విండో సిస్టం అని స్టార్ట్ చేయడం జరిగింది. వారు ఎక్కడికీ పోనక్కరలేదు. ఎన్‌రిచ్ ఆఫీసుకువెళ్ళి ఎం.డి.గారిని కలిస్తే వారు సంబంధిత డిపార్ట్‌మెంట్లవారిని పిలిచి అన్ని పనులుచేసి పెడతారు. ఇబ్బందులు కలగకుండా రెక్టిఫైచేశాము. ఎందుకంటే మొదట ఎన్.ఆర్.ఐ.లు వీరు వెలిబుచ్చిన

అభిప్రాయాన్నే వెలిబుచ్చారు· ఇప్పుడు ఇబ్బందులులేకుండా చేశాము· ఇక ఫిల్మ్‌ను చూపించి సంబంధిత అధికారులు గౌరవ శాసనసభ్యులకు అన్ని విశయాలను వివరిస్తారు వారికి సంబంధించిన ఎన్·ఆర్·ఐ·లు ఎవర్కైనా ఉంటే వారి నియోజకవర్గంలో కూడా పరిశ్రమను ఏర్పాటుచేసుకోవాలని తమద్వారా కోరుతున్నాను·

అజంజాహీ మిల్స్‌చే పత్తి కొనుగోలు

43—

*5413— సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి).— జౌళి, చేనేత పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ఆదిలాబాద్, వరంగల్లు జిల్లాలో పత్తి విస్తారంగా లభ్యమవుతున్నప్పటికీ, జాతీయ జౌళి సంస్థకు చెందిన వరంగల్లులోని అజంజాహీ మిల్సు సుదూర ప్రదేశాలనుండి పత్తిని కొనుగోలు చేస్తున్న సంగతి ప్రభుత్వానికి విదితమేనా;

(ఆ) అయినచో, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రదేశాలనుండి పత్తిని కొనుగోలు చేయవలసిందని జాతీయ జౌళి సంస్థను ఆదేశించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతుందా?

జౌళి, చేనేత పరిశ్రమలశాఖ మంత్రి (శ్రీ డి· ప్రసాదరావు):— (అ) నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషను మార్కెట్టునుంచి నేరుగా ప్రత్తిని కొనుగోలు చేయడంలేదు· ఆ కార్పొరేషను, రాష్ట్రంలోగల తమ మిల్లుల అవసరాలకోసం భారత ప్రత్తి సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్యల ద్వారా ప్రత్తిని కొనుగోలు చేస్తున్నది·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ బి బాల్‌రెడ్డి:— నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ మార్కెట్‌నుంచి నేరుగా పత్తి 8·40
కొనుగోలు చేయడంలేదు అంటున్నారు· ఎందుకు చేయడంలేదని అడిగాము· అక్కడ వున్న ఉ·
అజంజాహీ మిల్లువారు ఎక్కడో దూరప్రాంతాలలో పత్తిని కొనుగోలు చేయడంవల్ల నష్టాలు వచ్చి ఆ మిల్లు మూతపడే ప్రమాదం వున్నది· ఇక్కడున్న డి·బి·ఆర్· మిల్లు మూతపడింది· స్టేట్ ఫెడరేషన్‌నుంచి కొనగోలు చేయడానికి, నేరుగా నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్‌వారికి ఎందుకు మన ఆంధ్రప్రదేశ్‌నుంచి ఆదేశాలు జారీచేయడంలేదు· కేంద్ర ప్రభుత్వంద్వారా ఏమ్కైనా ప్రయత్నం చేశారా? ఆ ప్రయత్నంలో మీరు తీసుకున్న సూచనగాని, రిక్వెస్టుగానీ వుంటే చెప్పండి? మన రాష్ట్రంలోవున్న మిల్లులు మూతపడుతున్నాయి; వాటిని కాపాడుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే ప్రదేశాలనుంచి తీసుకొనవలసిందిగా మనం రిక్వెస్టు చేయాలి· అది ఎందుకు జరగడంలేదు·

శ్రీ డి· ప్రసాదరావు·— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్‌వారి మిల్లులు కొన్నివున్నాయి· వారి అవసరంకోసం భారత పత్తి సంస్థనుంచి కొనుగోలు చేస్తుంటారు· వారు దేశవ్యాప్తంగా ఒక పద్ధతి ప్రకారం కొనుగోలు చేస్తూ

మిల్లు అవసరాలు తీరుస్తూ వుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో అజమాయిషి డైరెక్టుగాలేదు. ఒక పాలసీ ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుంది. అయినప్పటికి కూడా మన రాష్ట్రంలో వుండే ఉత్పత్తిని కూడా భారతపత్తి సంస్థ పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. ఆ వివరాలు కూడా రాష్ట్రప్రభుత్వం దగ్గర వున్నాయి.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అదిలాబాదు, వరంగల్లు జిల్లాలలో కూడా ఎక్కువగా కాటన్ ఉత్పత్తి చేస్తారు. అయితే, వేరే రాష్ట్రాలనుంచి పత్తి తీసుకురావడంవల్ల కొన్ని సందర్భాలలో అదిలాబాదు, వరంగల్లు జిల్లాలలో గ్లట్ ఏర్పడి అజంజాహి మిల్ మూతపడే దుస్థితిలోవుంది. కాటన్ బాగానే వున్నా, పక్కనేవున్నా మిల్లు నడపడానికిలేదు. యీ పరిస్థితి కలిగింది. అటువంటి పరిస్థితిలో ఇతరప్రాంతాలనుంచి తీసుకుని రావడం జరుగుతున్నది. దానితో ట్రాన్స్‌పోర్టు ఛార్జెస్ విపరీతంగా వుండడంవల్ల ప్రొడక్షన్‌రేటు పెరగడంవల్ల బయట మార్కెట్‌లో కూడా ఎక్కువరేట్లకు అమ్మడానికి అవకాశం కలిగింది. యీ పరిస్థితులను తొలగించడానికి, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిమీద ఒత్తిడి తీసుకురావడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తరాల ద్వారాగాని, డైరెక్షన్స్ యివ్వడంగాని జరిగిందా?

శ్రీ డి. ప్రసాదరావు:- అధ్యక్షా, ఈ ప్రాంతంలో కూడా సి.పి.ఐ.వారు కొన్నటువంటి వివరాలు మా దగ్గర వున్నాయి. ఇక్కడవారి అవసరాలకు సరిపడ కొనుగోలు చేశారు. 1991-92లో సుమారు 9 వేల 600 క్వింటాళ్ళు కొనడం జరిగింది. సభ్యులు వ్యక్తం చేసినట్లుగా ఇక్కడ ఏదైనా సర్‌ప్లస్ కాటన్‌వుంటే తీసుకొనడానికి అవసరమైన ఉత్తర్వులుగాని ఇక్కడనుంచి వారిపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నంచేస్తాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- కాటన్‌కు సంబంధించి అప్పుడప్పుడు స్టాకు ఎక్కువ అయినప్పుడు యీ అసెంబ్లీలో చర్చించాము. ఇదివరకు చాలాసార్లు గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాయబడింది. ఎక్స్‌పోర్టులోకూడా మన పార్టు కూడా వుండాలని దానివల్ల అమ్మకాలు ఎక్కువ అవుతాయని దీనిపై గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాస్తూ వచ్చాము. ఇక్కడ కూడా అటువంటి పరిస్థితివుంటే తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్:- దీనికి ప్రత్యేకమైన స్వభామున్నది. దూరంనుంచి తెప్పిస్తున్నారు. అజంజాహి మిల్లు ఉన్నచోట పత్తి ఉత్పత్తి అవుతున్నది. దూరంనుంచి తేవడంవల్ల ధర పెరుగుతున్నది. ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. కమీషన్లపేరుతో నడుస్తున్నది. పాలసీయే మారాలి. స్థానికంగా ఉత్పత్తి అయ్యే పత్తి కొనుగోలు చేసే విధంగా మీరు చర్య తీసుకుంటారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- లోకలైజేషన్ గురించి మేము గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాస్తాము - అది మంచి సలహాయే.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు పవర్స్ డెలిగేట్ చేశారాండి? ముఖ్యమంత్రిగారు చెప్పవచ్చు.

మిస్టర్ స్పీకర్:- దిస్ యీజ్ ఎ హ్యూమర్, నథింగ్ ఎల్స్...

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— అవన్నీ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు కిందకు వస్తాయి. మంత్రులు అయిదుగురు అయినా సెక్రటరీ ఒక్కరే. పర్మిషన్‌తో చెప్పాండి? తమకు పరిజ్ఞానం వుంటే యీ హౌసుకు చెప్పరా?

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):— వరంగల్లులో ఒకే ఒక ప్రధానమైన కర్మాగారం. దీనిలో ఇంతకు ముందు 10 వేల మంది కార్మికులువుంటే యిప్పుడు కేవలం 1200 మంది మాత్రమే మిగిలారు. కారణం ఏమిటంటే, అవకతవక విధానాలే. వాటిని సరిదిద్దడానికి కేంద్రప్రభుత్వానికి సరైన సూచన చేయడానికి ఏమి చేస్తుందని క్లియర్‌గా అడుగుతున్నాను, క్లియర్‌గా చెప్పాలి? కేంద్రప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వం ఏరకంగా అభ్యర్ధనను పంపింది? ఇక్కడే, వరంగల్లులో పత్తికొనుగోలు చేస్తే కర్మాగారానికి లాభం వచ్చే అవకాశం వున్నది. ఎక్కువ మందికి జాబ్ అవకాశాలు వున్నాయి. నష్టాలలో నడుస్తున్నదని క్లోజ్ చేయాలని అనుకుంటున్నారు నష్టాలు రాకుండావుండాలంటే, వరంగల్లు, అదిలాబాదు ప్రాంతాలలో పండే కాటన్ కొనుగోలు చేయడానికి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించడానికి ఏ చర్యలు తీసుకుంటున్నారు. నిర్దుష్టంగా, రాష్ట్రప్రభుత్వంగానీ గౌరవ నీయులైన ముఖ్యమంత్రిగారుగాని చెప్పాలి. అక్కడి మిగిలిన 1200 మంది కార్మికులు కూడా ఉపాధికోల్పోయే ప్రమాదం వున్నది. యీ విషయాన్ని గమనించాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— స్పిన్నింగ్ మిల్లు అవుట్‌డేటెడ్ అయ్యాయి. మాడ్రనైజేషన్ చేయనిది లాభాలలో నడవదు బొంబాయిలో 400 మిల్లులు క్లోజ్ అయిన సంగతి తెలుసు. దారం తీయడం, బట్ట నేయడం జరగాలి. డి.టి ఆర్. మిల్లును కూడా క్లోజ్ చేయలేదు. మాడ్రనైజేషన్‌కోసం చాలా ఇన్‌వెస్టుమెంటు కావాలి ఇంకేమీ అవకతవకలులేవు.

మిస్టర్ స్పీకర్:— లోకల్ ప్రొడక్షన్‌కు ప్రయత్నం చెప్పలేదు...

(ఇంటరప్షన్)

శ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు):— తమరు కాస్త శ్రద్ధగా ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను. వరంగల్లులో నిజాం గవర్నమెంటు స్థాపించినటువంటి మిల్లు. అప్పటి నుండి అది పబ్లిక్ సెక్టారులో ఒకటిగా నడుస్తున్నది; అంతేకాకుండా, రాష్ట్రంలో రీజినల్ ఇంబాలెన్సును తొలగించడానికి ఆ రోజు వారు మహారాష్ట్రలో, కర్నాటకలో పెట్టారు. ఇది కేవలం మేనేజ్‌మెంటు లోపం. 1971లో ఎన్.టి.సి.వారికి యిస్తే వారు దీన్నిపూర్తిగా దివాళా తీయించే స్థితికి తెచ్చారు. ముఖ్యంగా మన రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు శ్రద్ధతీసుకుని మూతపడకుండా చూడాలి. తమకు తెలుసు; చెన్నారెడ్డిగారు యిక్కడ ఉన్నప్పుడు పాలసీ స్టేటుమెంటు చేసి, ఎన్.టి.సి వారు 100 కోట్లు ఇస్తున్నారని చెప్పారు. ఫాలో అప్ లేదు. హౌసులో చెప్పిన ఎన్.టి.సి. పాలసీ స్టేటుమెంటు ఏమైంది. మూతపడే పరిస్థితి ఎందుకు వచ్చింది? బజారులో ఎందుకు పడ్డారు? నక్సలైట్లు పోస్టర్స్ వేస్తున్నారు. ఇంతవరకు, ఏ సమస్య వచ్చినా, ఏదీ వచ్చినా కూడా అజంజాహీ మిల్లు నడిచేది ఇప్పుడు బజారులో పడేపరిస్థితి వున్నది. రాష్ట్రప్రభుత్వం కాని, కేంద్రప్రభుత్వంగాని, శ్రద్ధ తీసుకోకుంటే మాత్రం చాలా

తీవ్రమైన పరిణామాలు ఏర్పడతాయి. కాబట్టి, ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకుని వారు కూడా సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

8.50 ఉ. శ్రీ డి. ప్రసాదరావు:- అధ్యక్షా, భారతప్రభుత్వ యాజమాన్యంలోవున్న ఎన్.టి.సి. క్రింద మన రాష్ట్రంలో 6 మిల్స్ వున్నాయి.

(అంతరాయం)

శ్రీ టి. రాజేశ్వరరావు:- ఇప్పటివరకు ఇద్దరు కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):- అధ్యక్షా, తమరు అనుమతి ఇస్తే ఒకమాట చెబుతాను. ఇది కాటన్‌కు సంబంధించిన ప్రశ్న. అజంజాహీ మిల్స్ పేరుతో వచ్చింది. గౌరవసభ్యులు పురుషోత్తంరావుగారు ఆ నియోజకవర్గం నుంచి వచ్చారు కాబట్టి దాని గురించి గతంలో నా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఢిల్లీకి వెళ్ళినప్పుడు ప్రధానమంత్రిగారిని కలుసుకుని వారికి నివేదిక యివ్వడం జరిగింది. ఇది వారికి సంబంధించినది కాకపోయినా దానిమీద వారితో మాట్లాడి ఏ చర్య తీసుకోవలయునో వాటిని తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):- ఆయోమయ పరిస్థితి వున్నది. ఒక కార్మికుడి భార్య ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఒకరోజు మూసి వేస్తామని, వాలంటరీ రిటైర్ స్కీము క్రింద కొంత మందిని తీసి వేస్తామని ఈ విధంగా ప్రతిరోజు ప్రకటనలు మెనేజ్‌మెంట్‌వారు చేస్తున్నారు. ఇంకొక నాలుగు రోజులలో మూసి వేసినా కూడా ఆశ్చర్య పడవలసిన పనిలేదు. అందుచేత ముఖ్యమంత్రిగారు గట్టి హామీ ఇస్తే బాగుంటుంది. ఎందుకని అంటే తెలంగాణాలోవున్న పరిశ్రమలలో ఇది ఒక్కటే ముఖ్యమైన పరిశ్రమ. అందులో వరంగల్‌లోవున్న పరిశ్రమలలో ఇది ఒక్కటే పెద్ద పరిశ్రమ. ఇలాంటి దాని విషయంలో తాత్సారం పనికిరాదు. త్వరగా చర్య తీసుకోవాలి.

శ్రీ డి. ప్రసాదరావు:- ఈ ప్రశ్నకు దీనికి సంబంధంలేదు. పూర్తి వివరాలతో ఇంకొక ప్రశ్నవేస్తే సమాధానం చెప్పగలను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- 44వ నెంబర్‌గల క్వశ్చన్ పోస్ట్‌పోన్డ్.

(44వ నెంబర్‌గల క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్డ్ చేయడమయినది.)

**MISAPPROPRIATION IN THE PURCHASE OF RUGS BY T.T.D. OFFICIALS**

45-

*5858-Q.- Sarvasri C. Narsi Reddy (Makthal), Chikkala Ramachandra Rao (Tallarevu) and G. Nagi Reddy (Dharmavaram):- Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that T.T.D. Officials have misappropriated lakhs of rupees in purchasing Rugs etc.,

intended for supplying to the Guest Houses and to the low paid employees;

(b) whether it is also a fact that cheap and low quality sarees have been supplied to the Sweepers etc., working in T.T.D.; and

(c) if so, the action taken by the Government against the officials responsible for the same?

On behalf of the Chief Minister, Minister for Commercial Taxes (Sri K. Bapiraju):- (a) No Sir. The Tirumala Tirupati Devasthanams have placed order on the National Co-operative Consumers Federation for the supply of Woolen rugs. The N.C.C.F. has supplied the stock and while they are being given to the employees as annual supply, the T.T.Ds. Vigilance Department took some samples and sent them for verification with reference to the Master samples supplied by the N.C.C.F. The test report indicated that there is slight variation in the weighment and quality. The explanation of the concerned officers has been called for.

(b) No Sir.

(c) Does not arise.

శ్రీ. సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, రగ్గులు నాసిరకమువి సప్లయ్ చేశారు. అసలు శాంపిల్‌గా సప్లయ్‌చేసిన రగ్గులు వేరే. వాస్తవానికి ఆర్డర్ పొందిన తరువాత సప్లయ్‌చేసిన రగ్గులకు తేడా వున్నది. కంప్లెయింట్ వచ్చిన తరువాత ఇందులో నిఘా విభాగం వారు జోక్యం చేసుకొని చూస్తే ఇందులో తేడా వున్నది.

(ఉప సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

దాదాపు లక్ష రూపాయలవరకు కుంభకోణం వున్నదనే విషయం చెప్పడం జరిగింది. ఈ రగ్గులు తీసుకునేప్పుడు సప్లయ్‌చేసిన శాంపిల్, ఆర్డర్ పొందిన తరువాత సప్లయ్ చేసిన శాంపిల్ రెండు ఒకేరకంగా వున్నాయా, లేదా అని తేల్చిన తరవుఆతనే రిసీవ్ చేసుకోవాలి. కానీ ఆ విధంగా గాకుండా నాసి రకం రగ్గులు రిసీవ్ చేసుకున్న వారిప్నైన తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, లక్షలాది రూపాయల కుంభకోణంకాదు. మూడు లక్షల రూపాయల విలువచేసే రగ్గులు కొనడం జరిగింది. దేవస్థానం కొనుగోలు ప్రత్యేకంగా ఈ క్లాత్ విషయంలో కానీ, రగ్గుల విషయంలో కానీ గతంలో ఎన్నడు ఇలాంటి పరిస్థితి రాలేదు. కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్‌ద్వారానే కొనడం జరుగుతూ వున్నది. దీనిలో వేరియేషన్ వస్తుందనే భావనేలేదు. శాంపిల్స్ వున్నాయి. ఫెడ్‌కాన్ వారితో కూడా సంప్రదించిన తరువాతనే ఇందులో కొంచెము వేరియేషన్ వున్నదని చెప్పడం జరిగింది. ఫెడ్‌కాన్‌వారు రేటు రూ. 230కి కొనవచ్చని రిపోర్టు వచ్చింది. ఆప్కో వారిని అడిగితే ఉలులో మటుకు కొద్దిగా వేరియేషన్ వున్నమాట వాస్తవం అని చెప్పడం జరిగింది. ఇది మొత్తం మూడు లక్షల రూపాయలు ఆనాడు ఇచ్చినప్పటికి కూడా సెంట్రల్ ఆర్గనైజేషన్‌వారు పూర్వం యివ్వవలసిన రూ.75,000ల అమౌంట్ వున్నది

intended for supplying to the Guest Houses and to the low paid employees;

(b) whether it is also a fact that cheap and low quality sarees have been supplied to the Sweepers etc., working in T.T.D.; and

(c) if so, the action taken by the Government against the officials responsible for the same?

On behalf of the Chief Minister, Minister for Commercial Taxes (Sri K. Bapiraju):- (a) No Sir. The Tirumala Tirupati Devasthanams have placed order on the National Co-operative Consumers Federation for the supply of Woolen rugs. The N.C.C.F. has supplied the stock and while they are being given to the employees as annual supply, the T.T.Ds. Vigilance Department took some samples and sent them for verification with reference to the Master samples supplied by the N.C.C.F. The test report indicated that there is slight variation in the weighment and quality. The explanation of the concerned officers has been called for.

(b) No Sir.

(c) Does not arise.

శ్రీ సి· నర్సిరెడ్డి:- అధ్యక్షా, రగ్గులు నాసిరకమువి సప్లయ్ చేశారు· అసలు శాంపిల్‌గా సప్లయ్‌చేసిన రగ్గులు వేరే· వాస్తవానికి ఆర్డర్ పొందిన తరువాత సప్లయ్‌చేసిన రగ్గులకు తేడా వున్నది· కంప్లెయింట్ వచ్చిన తరువాత ఇందులో నిఘా విభాగం వారు జోక్యం చేసుకొని చూస్తే ఇందులో తేడా వున్నది·

(ఉప సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

దాదాపు లక్ష రూపాయలవరకు కుంభకోణం వున్నదనే విషయం చెప్పడం జరిగింది· ఈ రగ్గులు తీసుకునేప్పుడు సప్లయ్‌చేసిన శాంపిల్, ఆర్డర్ పొందిన తరువాత సప్లయ్ చేసిన శాంపిల్ రెండు ఒకేరకంగా వున్నాయా, లేదా అని తేల్చిన తరవుఆతనే రిసీవ్ చేసుకోవాలి· కానీ ఆ విధంగా గాకుండా నాసి రకం రగ్గులు రిసీవ్ చేసుకున్న వారిపైన తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్షా, లక్షలాది రూపాయల కుంభకోణంకాదు· మూడు లక్షల రూపాయల విలువచేసే రగ్గులు కొనడం జరిగింది· దేవస్థానం కొనుగోలు ప్రత్యేకంగా ఈ క్లాత్ విషయంలో కానీ, రగ్గుల విషయంలో కానీ గతంలో ఎన్నడు ఇలాంటి పరిస్థితి రాలేదు· కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్‌ద్వారానే కొనడం జరుగుతూ వున్నది· దీనిలో వేరియేషన్ వస్తుందనే భావనేలేదు· శాంపిల్స్ వున్నాయి· ఫెడ్‌కాన్ వారితో కూడా సంప్రదించిన తరువాతనే ఇందులో కొంచెము వేరియేషన్ వున్నదని చెప్పడం జరిగింది· ఫెడ్‌కాన్‌వారు రేటు రూ· 230కి కొనవచ్చని రిపోర్టు వచ్చింది· ఆప్‌కో వారిని అడిగితే ఊలులో మటుకు కొద్దిగా వేరియేషన్ వున్నమాట వాస్తవం అని చెప్పడం జరిగింది· ఇది మొత్తం మూడు లక్షల రూపాయలు ఆనాడు ఇచ్చినప్పటికి కూడా సెంట్రల్ ఆర్గనైజేషన్‌వారు పూర్వం యివ్వవలసిన రూ·75,000ల అమౌంట్ వున్నది

కాబట్టి ఆ రూ. 75,000 విత్‌హెల్డ్‌చేసి వుంచారు. ప్రాపర్‌గా తప్పకుండా చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— శాంపిల్స్‌కు ఆర్డర్ తీసుకుని సప్లయ్‌చేసిన సరుకుకు తేడా వున్నది. ఆ తేడాను గమనించారా? ఆ తేడా రావడానికి కారణం ఏమిటి? శాంపిల్స్‌చూసి అధికారి సరుకును రిసీవ్ చేసుకోవాలి గదా? అతను శాంపుల్స్ చూడకుండా తీసుకున్నారు కాబట్టి అతనికి కూడా ఇందులో భాగం వున్నది. దాదాపు లక్ష రూపాయల కుంభకోణం ఇందులో జరిగిందని పత్రికల్లో కూడా రావడం జరిగింది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— కొద్దిగా వేరియేషన్ వున్నట్లుగా గమనించారు. రూ.75,000లు విత్‌హెల్డ్ చేయించామని మంత్రిగారు చెప్పారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ఆ అధికారిపైన ఏమి చర్య తీసుకున్నారు? నాసి రకముని తీసుకున్నారని తెలిన తరువాత ఆ అధికారిపైన చర్య తీసుకోవాలి గదా? అంతేకాదు చీరలు సప్లయ్‌చేసే విషయంలో 'లేదండి' అన్నారు. 'లేదండీ' అంటే అక్కడున్న ఉద్యోగస్థులకు చీరలు సప్లయ్ చేయడమే లేదా? లేకపోతే నాసిరకం చీరలు సప్లయ్ చేయడంలేదా? అడిగిన ప్రశ్నకు తేల్చి చెప్పకుండా కేవలం లేదండి అన్నారు. ఆ చీరలు ఏమిచేశారు? నాసి రకం రగ్గుల విషయం ఏమి చేశారు?

శ్రీ కె. బాపిరాజు:— చీరల గురించి ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను గదా? 'లేదండీ' అంటే వారు అడిగిన దానికి 'లేదండి' అన్నాను. వివరాలు అడిగితే నా దగ్గర అన్నీ వున్నాయి. చీరల విషయంలో ఏ రకమైన వేరియేషన్ లేదు. అందుకనే లేదండీ అన్నాను. చీరలు కొనడం వాస్తవమే. క్వాలిటీలో, రేటులో తేడాలేదు. ఏ రకమైన కంప్లయింట్ లేదు. అక్కడున్న అధికారి 16 సంవత్సరాలనుంచి ఈ కార్యక్రమాలు చూస్తున్నారు. అప్పుడు ఏ కంప్లయింట్‌లేకుండా వుండడం జరిగింది. మంచి బ్యాక్‌గ్రౌండ్ వున్నది కాబట్టి పరిశీలిస్తాము. రూ. 230లు అని ఫెడ్‌కాన్ వారు చెప్పారు. మనం రూ.232లతో కొనుగోలు చేశాము. వేరియేషన్ రూ. 2లు అని వూలులో కూడా వేరియేషన్ వున్నది అన్నారు. ఆ కొద్ది వేరియేషన్ ఒకసారి తెలుసుకోడానికి వీలు లేకపోవచ్చు. అయినప్పటికి అతను ఫ్రాడ్ చేయలేదనే విశ్వాసం నాకు వున్నది. ఏమయినప్పటికి కూడా ఈ రూ. 75,000 అమౌంట్ విత్‌హెల్డ్ చేశాము. అంతా కూడా కొన్ని వేల రూపాయలు 5, 6 వేల రూపాయలకంటే ఎక్కువ వుండదని అనుకుంటున్నాను. ఏది ఏమయినా వేరియేషన్ రూపాయలు, లక్షలు అని గాకుండా ఫ్రాడ్ ఈజ్ ఫ్రాడ్ కాబట్టి చిత్తశుద్ధితో చూస్తామని మనవిచేస్తున్నాను.

9.00 ఉ. శ్రీ సి. నర్సిరెడ్డి:— నేను అడిగిన దానికి వారు చెప్పలేదు. ఏ అధికారి అయితే ఈ సరుకు రిసీవ్ చేసాడో అది నాసిరకమని తేలిన దానిపైన ఏ రకమయిన యాక్షన్ తీసుకున్నారు? చీరల విషయంలో నిఘా విభాగం వారు ఫైల్సు ఇవ్వమంటే ఇవ్వకుండా లీవ్‌పెట్టి వెళ్ళాడు. సబార్డినేట్ అధికారులు అధికారిలేరు కాబట్టి ఆ ఫైల్సు ఇవ్వలేమని నిఘా విభాగానికి చెప్పినట్లుగా పత్రికలలో వచ్చింది. రూ. 100లది రూ. 250లకు కొన్నట్లుగా కూడా వచ్చింది. దాదాపు లక్ష రూపాయల కుంభకోణం ఉన్నట్లుగా పత్రికలలో వచ్చింది. అదంతా చెప్పకుండా కొద్దిగా నాసిరకమయినది అంటున్నారు.

రూ. 100ల తేడా అయితే కొద్దిగా ఎట్లా అవుతుంది? చాలా పెద్ద తేడా. కావాలని పొరపాటుచేసిన అధికారిపై చర్య ఏమయినా తీసుకున్నారా?

శ్రీ కె. బాపిరాజు:- ఆ అధికారిగురించి గత 16 సంవత్సరాలుగా ఎటువంటి కంప్లయింట్‌లేకుండా ఉన్నాడు. కేవలం రూ. 3 లక్షలే కోట్లాది విలువచేసే సరుకుకొనే వ్యక్తి. రేటాఫ్ డిఫరెన్సు రూ. 2 లు ఉందని ఫెడ్‌కాన్ చెప్పినప్పుడు సున్నితమయిన పని కాబట్టి జాగ్రత్తగా పరిశీలన చేస్తాము. ఆయన లక్షలాది అన్నారు. నర్సిరెడ్డిగారు పెద్దవారు. ఆయనంటే నాకు చాలా గౌరవం ఉంది అందుకని ఆర్గ్యూ చేయడంలేదు రూ.3 లక్షలే తప్పనిసరిగా ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకుంటామని ఇంతటితో సరిపెట్టుకోమని కోరుతున్నాను

శ్రీ సిహెచ్ రామచంద్రరావు:- అధ్యక్షా, జాతీయ వినియోగదారుల సమాఖ్యకి టి.టి.డి వారికి మొట్టమొదట ఒక ఒడంబడిక జరిగింది. మొదటిరకం సాంపుల్ రూ 260 ఉంటుందనీ, రెండవరకం రూ. 242లు ఉంటుందని రెండు రకాలు చూపించారు అయితే చూపించిన సాంపుల్స్‌కాకుండా నాసిరకమయినది అంటే మార్కెట్లో దాని విలువ రూ.120లు ఆనాడు ఉంది. అటువంటి దానిలో రూ. 3 లోల రూపాయలలో లక్షా యాభై వేలంటే 50 శాతం ఇందులో కుంభకోణం జరిగిందని మనవి చేస్తున్నాను. రూ. 3 లక్షలే ఏమీ లేదన్నారు. రూ. 3 లక్షలకు 50 శాతం జరిగింది. ఇదే రకం చీరలు రూ. 105లకు అగ్రిమెంటయితే అది మార్కెట్‌లో రూ. 105లు ఉంది. బాగా చీప్ క్వాలిటీ. నాణ్యతలేని చీరలు. స్వీపర్స్‌కు ఇచ్చే చీరలు ఏవయితే ఉన్నాయో రూ.100లకు మార్కెట్లో దొరికేవి ఇచ్చారు. విజిలెన్సువారు కూడా చేసారు. చేస్తే మంత్రిగారు తక్కువ అంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చీరల విషయంలో ఫ్రాడ్‌లేదని ఎంక్వయిరీలో తేలింది.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- ఫ్రాడ్ జరిగింది. ఎన్ని చీరలు కొన్నారు? ఎంత రేటుకు కొన్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫ్రాడ్ లేదన్నారు. ఎంక్వయిరీలో కూడా తేలింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అన్ని వివరాలు తిరుపతి వెళ్ళినప్పుడు సేకరించాము. ఏ కంపెనీ చీరలు, ఎన్ని, ఎంత రేటులో కొన్నారు? రూ.100లు కూడా మార్కెటులో లేదు. గౌరవ మంత్రిగారు దీనిమీద చెబుతూ 16 సంవత్సరాలు అనుభవం ఉన్న వ్యక్తి, ఎప్పుడూ లేదు అన్నారు. దీనికి బాధ్యులయిన వారెవరో చెప్పండి. నాసిరకమయినదని ఒప్పుకున్నారు కదా? మొత్తంమీద అవకతవకలు జరిగాయని ఒప్పుకుంటున్నారు. కాబట్టి ఏ చర్య తీసుకుంటారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆల్‌రెడీ క్లారిఫై చేసారు.

శ్రీ కె బాపిరాజు:- మొత్తం 3,120 చీరలు. ఒక్కో చీర ఖరీదు రూ.146.02లు కాబట్టి మంచి క్వాలిటీయే. రూ 140ల చీర అంటే మంచి చీరే అవుతుంది. రూ.4,55,582లు. ఇదికాకుండా ప్రత్యేకంగా ముందు అన్న విషయంలో అది 50 శాతం అన్నారు కాదు. ఏమయినా ఎంత సీనియారిటీ ఉన్నా, ఎంత సిన్సియర్‌గా ఉన్నా క్వాలిటీలో

తేడా ఒప్పుకున్నారు. రేటులో లిటిల్ డిఫరెన్సు ఉందని ఒప్పుకున్నారు కనుక తప్పనిసరిగా యాక్షన్ తీసుకుంటాము. వుయ్ విల్ టేక్ అప్రాప్రియేట్ యాక్షన్ ఆన్ దట్.

శ్రీ జి. నాగిరెడ్డి:- ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేసామన్నారు. ఈ సంజాయిషీ కోరడమన్నది ఈ ప్రశ్న పోస్టు అయిన తరువాతనే. అంతకు ముందు ఆ ఉద్యోగస్థునికి ప్రమోషన్‌కూడా ఇచ్చారు. విజిలెన్స్ ఎంక్వయిరీ అయిపోయింది. ప్రిమా-ఫేసీ కేసు ఉందని అన్నారు. ఇంతకాలం జరిగినా ఈ ప్రశ్న వేసేంతవరకూ ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేయలేదు. ఇంతకాలం ఎందుకు చేయలేదు? యాక్షన్ ఎందుకు తీసుకోలేదు. టి.టి.డి లో రగ్గులు మాత్రమే కాక వందలాది తిరుమల కాటేజీలలో దేశవ్యాప్తంగా ఉన్న కళ్యాణమండపాలకు, ఇన్‌ఫర్మేషన్ సెంటర్స్‌కు, అతిధి గృహాలకు బెడ్‌షీట్స్, టవల్స్, డోర్ కర్టెన్స్, టేబిల్ క్లాత్స్ ఇంకా రకరకాలయిన గుడ్డలు లక్షలాది రూపాయల విలువచేసే గుడ్డలు ప్రతి సంవత్సరం కొంటున్నారు. వీటిని అన్నిటినీ కూడా ఆప్కోలాంటి ప్రభుత్వరంగ సంస్థల నుంచే కొనమని 1986లో నేను పర్చేజింగ్ కమిటీ మెంబరుగా ఉండగా రిజల్యూషన్ చేయడం జరిగింది. కానీ ఇప్పుడు కొనే గుడ్డలు రిటెయిల్ షాప్స్‌నుంచే కొంటున్నారు. రిట్యెయిల్ షాప్స్‌లో కొంటే అందులో ఎంత ఫ్రాడ్ జరుగుతుందో, ఎంత మిస్‌అప్రాప్రియేషన్ జరుగుతుందో తమరు కూడా ఆలోచించాలి. ఇవన్నీ ప్రభుత్వరంగ సంస్థలనుంచే కొనమని డిమాండ్ చేస్తున్నాము. ఈ ప్రశ్న పోస్టు చేసేంతవరకూ ఎందుకు చర్య తీసుకోలేదో దానికి తగిన సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ కె. బాపిరాజు:- ఆయన సలహాను దృష్టిలో పెట్టుకుని చాలా జాగ్రత్తగా కొనుగోలు విషయాలు అన్నీ పకడ్‌బందీగా చేస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:- క్వశ్చన్ పోస్టు అయ్యేంతవరకూ ఎందుకు ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర చేయలేదు? ఇంత డిలే ఎందుకు ఉందో చెప్పి తీరాలి? దేవుడి దగ్గరకూడా ఇంత మిస్ అప్రాప్రియేషన్ ఉంటే ఎట్లా సార్?

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాగిరెడ్డిగారు విజిలెన్సు రిపోర్టు వచ్చిన తరువాత కూడా సంజాయిషీ ఎందుకు కోరలేదని అన్నారు. విజిలెన్సు రిపోర్టు వచ్చిన తరువాత కూడా, ప్రైమా-ఫేసీ కేసు ఎస్టాబ్లిష్ అయిన తరువాత ఎలాంటి చర్య తీసుకోలేదంటే కేవలం లక్ష రూపాయల కుంభకోణం అన్నారు. కోట్లు ఉంటే తీసుకోవాలా? దీనికి ప్రమాణాలు ఏమిటి? కుంభకోణం ఏ స్థాయిలో ఉంటే తీసుకుంటారు?

౨.10 ఉ. శ్రీ కె. బాపిరాజు:- విద్యాసాగరరావుగారు ఇంత చిన్న ప్రశ్న వేస్తారని అనుకోలేదు. నేను క్లియర్‌గా చెప్పాను. రూపాయి కానీ లక్ష రూపాయలుకానీ తప్పు తప్పే అని సభాముఖంగా చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- లక్ష అంటే చిన్న తప్పనీ, కోటి అంటే పెద్దదనా?

శ్రీ కె. బాపిరాజు:- అట్లా అనుకోలేదు. వారంటే నాకు చాలా గౌరవం ఉంది. చిన్న ప్రశ్నలువేసి గౌరవం తగ్గించుకోవద్దని మనవి.

## రెవిన్యూ గ్రామాలను కలుపుట

46-

*6282- సర్వశ్రీ వి. శివరామకృష్ణరావు (బద్వేల్), నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (కోవూరు):- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గ్రామపరిపాలన నిమిత్తం అనేక రెవెన్యూ గ్రామాలను కలిపి ఒకటిగా చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఇంతవరకు రాష్ట్రంలో ఆ విధంగా కలిపిన గ్రామాల సంఖ్య ఎంత;

(ఇ) ఆ రకంగా కలపడాన్ని కొనసాగించినట్లయితే పూర్వపు గ్రామాధికారులందరికీ సర్దుబాటు కల్పించడానికి వీలవుతుందా;

(ఈ) లేనిచో, ప్రజలకు సౌకర్యంగా వుండనటువంటి, గ్రామాలను కలపడాన్ని ఎందుకు ఆదేశించారు.

రెవెన్యూశాఖ మంత్రి (డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) రాష్ట్రంలోని మొత్తం 28,296 గ్రామాలకుగాను 17,965 గ్రామాలను 8,364 సముదాయాలుగా చేయడం జరిగింది.

(ఇ) అంశకాలిక గ్రామాధికారుల వ్యవస్థను రద్దు చేసిన సమయంలో 37,626 మంది గ్రామాధికారులు పనిచేస్తూ వుండినారు. వారందరిని పదవులలో సర్దుబాటు చేయడం సాధ్యంకాదు. వారిలో చాలామంది 58 సంవత్సరాల వయస్సును దాటిన వారున్నారు. వారు 7వ తరగతిలో ఉత్తీర్ణులు కాలేదు. ఆ విధంగా వారు నియామకానికి అర్హులు కారు.

(ఈ) మొత్తం 20 వేల పదవులు మంజూరయ్యాయి. పదవుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని, పరిపాలన సౌలభ్యం, జనాభా, ఉండవలసిన విస్తీర్ణం మున్నగు వాటిని పరిగణన లోకి తీసుకుంటూ కొన్ని గ్రామాలను కలిపి సముదాయంగా చేయడమయింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:- 28 వేల 296 గ్రామాలు మొత్తం ఉండేవి. అందులో 15 వేల 965 గ్రామాలను 8,364 గ్రామాలుగా కుదించారు. మిగతా గ్రామాలు 28,296 ఉండవలసింది 17 వేల వరకు మాత్రమే గ్రూప్ చేశారు. నేను రెవెన్యూ మినిష్టర్‌గా ఉండగా సుప్రీంకోర్టుకు ఒక ఎస్యూరెన్స్ ఇచ్చాము. విలేజ్ అసిస్టెంట్ పోస్టులకు రాబోయే వేకెన్సీలలో అర్హతగల మాజీ గ్రామోద్యోగులకు అందరికీ కూడా ఇస్తామని చెప్పాము. విలేజ్ అసిస్టెంట్‌వద్దని విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులని క్రియేట్ చేశారు. కానీ అర్హతగల మాజీ గ్రామోద్యోగులను వాటిలో ఎకామ్‌డేట్ చెయ్యలేదు. కొన్ని పోస్టులు అట్టేపెట్టుకుని డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నారు. విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్‌కు అలవికాని బాధ్యతలు ఇచ్చారు. శక్తికిమించి ఇచ్చారు. బాధ్యతలు ఎక్కువయినాయి. మరొక విషయం ఏమంటే నియామకాలు జరిపిన వాటిలో రెండవ తరగతి చదివిన వాడికి కూడా దొంగ సర్టిఫికేటు తెచ్చుకుంటే కొన్నిచోట్ల ఇచ్చారు. నిజంగా అర్హతగల వారికి కూడా ఇవ్వలేదు. నేను రుజువు చెయ్యడానికి సిద్ధంగా వున్నాను. గ్రామాలపేర్లు చెబుతాను. నెల్లూరు జిల్లాలో

ఇనమడుగు గ్రామంలో రెండవ తరగతి చదివిన వాడికి 7వ తరగతి పాసయినట్లు సర్టిఫికేటు ఇప్పించి, ఉద్యోగం ఇచ్చారు· ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో అల్లూరుపాడులో ఒకరికి దొంగ సర్టిఫికేటుతో ఉద్యోగం ఇచ్చారని కంప్లయింట్ ఇచ్చినాకూడా క్రిమినల్ యాక్షన్ తీసుకోలేదు· అర్హతగలవారిని త్రొక్కిపెట్టారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒకటి, రెండు సప్లిమెంటరీలు అడగాలి కానీ ఇన్ని ఒకేసారి అడిగితే కష్టం·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– మళ్ళీ అవకాశం ఇవ్వరేమోనని అడిగాను· ఇస్తానంటే కూర్చుంటాను·

డా·డి·ఎల్· రవీంద్రారెడ్డి:– 17,965 గ్రామాలను క్లబ్‌చేసి 8,364 యూనిట్స్‌గా చేశారు· మిగతా 9,564 గ్రామాలను 9,564 యూనిట్స్‌గా ఉంచాము·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– నా ప్రశ్నకు సమాధానం రాలేదు

డా·డి·ఎల్ రవీంద్రారెడ్డి:– నేను మెరిట్ ప్రకారంగానే నియామకాలు జరిగాయని అనుకుంటున్నాను· ఒకవేళ పొరపాటు ఉంటే ఫస్ట్ అప్పీలు లైస్ టు కలెక్టర్, సెకెండ్ అప్పీలు లైస్ టు సి·ఎల్·ఆర్· థర్డ్ గవర్నమెంట్·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అప్పీల్ చేసుకోవడం ఎందుకు? నేను ఎం·ఎల్·ఏ·గా ఉండి కంప్లయింట్ చేశాను· దొంగ సర్టిఫికేట్స్ ఇచ్చారని కంప్లయింట్ చేశాను· ఎరస్ట్‌వైల్ విలేజ్ ఆఫీసర్స్‌కు ఎలిజిబిలిటీ ఉండి, వారిమీద అవినీతి ఆరోపణలులేకపోతే ఉద్యోగాలు ఇస్తామని నేను ఆనాటి ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టుకు రెవెన్యూ మంత్రిగా హామీ ఇచ్చాను· వీళ్ళు ఆ హక్కులను కాజేశారు· దొంగ సర్టిఫికేట్స్ ఇచ్చినవారికి కొందరికి ఇచ్చి, అర్హతగలవారిని ఇగ్నోర్ చేశారు· అర్హతగలవారందరికీ ఇస్తారా లేదా? 28 వేలకు పైగా ఉన్న గ్రామాలను 15 వేల చిల్లరకు కుదించి అందులో మళ్ళీ మూడవ వంతుకు కుదిస్తామంటున్నారు· ఇది ఏం ప్రాతిపదిక? విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్‌కు ఇచ్చిన డ్యూటీస్ హెవీగా ఉన్నాయి· ఇచ్చే జీతం స్వల్పం·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యూనిట్స్ చిన్నవి చెయ్యమంటారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– మేము ఎస్యూరెన్స్ ఇచ్చింది ఫుల్‌టైం పోస్టులకు· వీళ్ళు పార్ట్‌టైం పోస్టులు ఇచ్చారు· డ్యూటీలు ఎక్కువ ఇచ్చారు· ఎరస్ట్‌వైల్ విలేజ్ ఆఫీసర్స్‌కు ఎలిజిబిలిటీ ఉన్నవారందరికీ ఇస్తారా లేదా?

డా· డి·ఎల్· రవీంద్రారెడ్డి:– 14,571 మందికి ఇచ్చాము, 4,704 మందికి ఇవ్వలేదు· అందులో కొందరికి క్వాలిఫికేషన్ లేదు· కొందరికి ఏజ్ బార్ అయింది· వీలయినంతవరకూ ఎలిజిబిలిటీ, వయస్సు ఉన్నవారందరికీ ఇచ్చాము·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– వీలయినంతవరకూ అనేమాట ఏమిటి? మేము సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చాము· ఆ ప్రభుత్వం పోయి ఈ ప్రభుత్వం వచ్చి ఉండచ్చు· ఏ ప్రభుత్వం వచ్చినా హామీ హామీలే· ఆ ప్రకారం అర్హులయిన వారందరికీ ఇస్తారా లేదా? మీరు కూడా 'లా' గ్రాడ్యుయేట్· వీలయినంతవరకూ అంటే అర్థమేమిటి?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— యూనిట్స్ ఎవ్వెలబుల్‌గా ఉన్నంతవరకూ ఇస్తామన్నారు· లేకపోతే···

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— ఇందులో కూడా రిజర్వేషన్స్ పాటించలేదు· పాటిస్తారా లేదా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— పూర్వంగలవారు రిజర్వేషన్ విధానంలో లేరు· వారికి ఇవ్వమని సుప్రీంకోర్టు డ్కైరెక్షన్ ఉంది కదా?

డా· డి·ఎల్· రవీంద్రారెడ్డి:— ఎరస్ట్‌వ్హైల్ ఆఫీసర్స్‌కు రిజర్వేషన్స్ పాటించలేదు· రాబోయే వాటిలో తప్పకుండా రిజర్వేషన్స్ పాటిస్తాము·

శ్రీమతి కె· ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):— రిజర్వేషన్స్ లేకుండా, మా హక్కులను కాలరాస్తున్నారు ఈ ప్రభుత్వంలో·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— పూర్వంగల వారందరికీ ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం ఉంది·

(ఇంటరప్షన్స్)

శ్రీ డి· రాజగోపాల్ (ఆచంట):— గ్రామాధికారులను ఎంపిక చేసేటప్పుడు నాలుగు, మూడు గ్రామాలు కలిపి ఒకటి చేశారు· దానివల్ల సక్రమంగా పని చెయ్యలేక పోతున్నారు· మూడు, నాలుగు రెవెన్యూ గ్రామాలను కలపడంవల్ల ఇబ్బందిగా ఉంది· కొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి· వాటిని ఎప్పుడు ఫిలప్ చేస్తారు? రిజర్వేషన్ విధానం పాటించారా? పాటించకపోతే ఇప్పుడయినా పాటిస్తారా? గ్రామాధికారుల విషయంలో మా రీజియన్‌లో కంప్లయింట్ చేశాము· ఎస్·సి·కు రావలసింది ఒ·సి·కు ఇచ్చారు· ఇటువంటి కంప్లయింట్స్ పైన చర్య తీసుకుంటారా?

డా·డి·ఎల్· రవీంద్రారెడ్డి:— ముందే చెప్పాను· పరిపాలనా సౌలభ్యంకోసం రెండు, మూడు గ్రామాలు క్లబ్‌చేసి ఒక యూనిట్ చేశాము· ఎరస్ట్‌వ్హైల్ విలేజ్ ఆఫీసర్స్‌ను సుప్రీంకోర్టు డ్కైరెక్షన్‌మీద తీసుకోవాలని ఉంది· వీలయినంతవరకూ తీసుకున్నాము· రాబోయే ఖాళీలలో ఖచ్చితంగా రిజర్వేషన్ విధానాన్ని పాటించి, ఫిలప్ చేస్తాము·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ (డోర్నకల్):— గ్రామాధికారుల నియామకాలలో రిజర్వేషన్ విధానం పాటించలేదు· రాష్ట్రంలో 20 వేల మంది గ్రామాధికారులను ఒకేసారి నియమించారు కనుక రాజ్యాంగపరంగా చూసినా, నియామకాల దృష్ట్యా చూసినా రిజర్వేషన్స్ అమలు చెయ్యవలసిన బాధ్యత ఉంది· మిగతా ఖాళీలను రేషియో ప్రకారం చేస్తారా, లేదా? 1000, 1500, 2000 జనాభాగల హ్యామ్లెట్స్ ఉన్నాయి· వాటిని రెవెన్యూ గ్రామాలుగా ప్రకటిస్తారా? రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌వారు రెవెన్యూ గ్రామాల ప్రాతిపదికన ఎలక్ట్రిఫికేషన్‌కు డబ్బు ఇస్తారు· కుదించడంవల్ల వాటిని రెవెన్యూ గ్రామాలుగా గుర్తించక పోవడంతో ఎలక్ట్రిఫికేషన్‌కు డబ్బు రాలేదు· రిపోర్టు ప్రకారం 98 శాతం గ్రామాలు ఎలక్ట్రిఫికేషన్ అయినట్లుంది· కానీ వేలాది హ్యామ్లెట్స్‌కు ఈ రోజుకూ ఎలక్ట్రిఫికేషన్ కాలేదు· రెవెన్యూ గ్రామాలుకాదని ఆర్·ఇ·సి·వారు వాటికి నిధులు ఇవ్వలేదు· కనుక వాటిని రెవెన్యూ గ్రామాలుగా ప్రకటిస్తారా?

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:– గ్రామ పరిపాలనాధికారుల పోస్టులు 20 వేలు కల్పించాము. ఎరస్ట్‌వైల్ విలేజ్ ఆఫీసర్‌ను నియామకం చెయ్యాలని ఉంది కనుక చేశాము. సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం చెయ్యాలి. మిగతా వేకెన్సీలు 4,698 ఉన్నాయి. వాటిని తప్పకుండా రిజర్వేషన్ విధానం పాటించి ఫిలప్ చేస్తాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస):– రాజ్యాంగం మీ వద్దనే రక్షించబడాలి. అక్కడ కూడా రక్షించబడకపోతే రిజర్వేషన్స్ ఎందుకు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– గతంలో వున్నవారు రిజర్వేషన్ ప్రకారంగా లేరు. వారికి ఇవ్వమని కోర్టు డైరెక్షన్ ఉంది. ఇవ్వాలి. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడండి. కూర్చోండి.

శ్రీ టి. సీతారాం:– పార్ట్‌టైం విలేజ్ ఆఫీసర్స్‌ను సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం చేశారు. మిగతా 4,600కు పైగా ఉన్న ఖాళీలలో ఇంతవరకూ భర్తీ చెయ్యకపోవడానికి ఆటంకాలు ఏమిటి? మూడు, నాలుగు గ్రామాలను క్లబ్‌చేసి, ఒకటిగా చేశారు. విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్‌కు చాలా ఎక్కువ బాధ్యతలు ఇచ్చారు. మిగతా పోస్టులను ఫిలప్ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చి, ఫిలప్ చేయడానికి వచ్చిన హార్డిల్స్ ఏమిటి?

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:– క్రొత్త పోస్టుల విషయం కోర్టులో స్టే ఉంది.

9.20 ఉ. శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సపూర్):– ఆ స్టేను తీసి వేసేందుకు ఏమయినా ప్రయత్నం చేస్తారా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– చేస్తారు.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ అన్ని స్థాయిలలో కూడా పాటించబడాలనే కమిట్‌మెంట్ వున్నది. స్థానిక సంస్థలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించకుండా కేవలం గుత్త పెట్టుబడిదారీ వర్గాలకు అద్దం పడుతున్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– పూర్వపు వారసత్వం ద్వారా వచ్చినది.

(అంతరాయం)

శ్రీ టి. సీతారాం:– నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. గుత్త పెట్టుబడిదారీ వర్గాలకు వత్తాసుపలుకుతూ 20 వేల పై చిలుకు అప్పాయింట్‌మెంట్స్ ఇచ్చారు. స్థానిక సంస్థలలో ఈ రిజర్వేషన్ విధానానికి నీరు కార్చి అన్ని స్థాయిలలో రిజర్వేషన్‌ను తుంగలో పెట్టాలని చూస్తున్నారు. ఈ 20 వేల అప్పాయింట్‌మెంట్స్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్‌ను పాటించకుండా జరిగాయో దానిని ఇప్పటికయినా సరే, సరి చేసుకునే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా? లేనప్పుడు ఇప్పుడు వారి దగ్గర 4,800 చిల్లర పోస్టులు వున్నాయంటున్నారు గదా, మరి ఈ 20 వేల అప్పాయింట్‌మెంట్స్ ప్రాతిపదికగా తీసుకుని

ఈ 4 వేల అపాయింటుమెంట్స్ ఇచ్చినప్పటికి కూడా పూర్తిగా న్యాయం చేసినవారుకారు. కాబట్టి ఈ ఇచ్చిన 20 వేల అపాయింట్‌మెంట్స్‌లో సవరణచేసి తిరిగి రాజ్యాంగబద్ధంగా ఈ వి.ఎ.ఓ.ల అపాయింట్‌మెంట్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించే ప్రతిపాదనము ప్రభుత్వం ఏమయినా ఆలోచిస్తుందా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, రిమైనింగ్ 4,698 పోస్టులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను తప్పకుండా అమలుపరుస్తాము. ఆల్‌రెడీ సుప్రీంకోర్టు డైరక్షన్ మేరకు నియమించాము.

శ్రీ పి. పెంచలయ్య (సూళ్ళూరుపేట):- అధ్యక్షా, విలేజ్ ఆఫీసర్స్ అపాయింట్ మెంట్స్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ వున్నవి. 1982వ సంవత్సరం ఆనాడు జనార్ధన రెడ్డిగారు రెవిన్యూమంత్రిగా వున్నప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. తద్వారా చాలామంది హరిజన, గిరిజనులకు విలేజ్ ఆఫీసర్స్‌గా అపాయింట్‌మెంట్ యివ్వడం జరిగింది. గతంలో జరిగిన అపాయింట్‌మెంట్స్‌లో కూడా నెల్లూరు జిల్లాకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించడం జరిగింది. చాలా మందికి ఉద్యోగాలు యివ్వడం కూడా జరిగింది. బహుశ మంత్రిగారు పొరపాటున అది వెరిఫై చేయకుండా జవాబు ఇచ్చి వుంటారు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- విలేజ్ ఆఫీసర్స్ సిస్టం అబాలిష్ చేసేనాటికి రిజర్వేషన్ దానిలో కొంతమంది వున్నారు. వారికి యివ్వడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పెంచలయ్యగారు పూర్వం వారసత్వం రీత్యా వచ్చిన వారిలో రిజర్వేషన్‌లేదు. దరిమిలా చేసినా అపాయింట్‌మెంట్స్‌లో వారసత్వం చెల్లదని ఇచ్చిన తరువాతనే రిజర్వేషన్స్ పాటించారు.

## జంటనగరాలలోని ప్రభుత్వ భూములలో నిర్మాణాలు

47–

*1677–శ్రీ టి. పురుషోత్తమరావు:– రెవిన్యూశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలెపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో ప్రభుత్వ భూములను, రోడ్లను కొందరు వ్యక్తులు పెద్ద ఎత్తున దురాక్రమణ చేసిన విషయం, వారు ఆక్రమించుకొన్న భూములలోని తాత్కాలిక, శాశ్వత నిర్మాణాలవల్ల సంస్థలకు నష్టం వాటిల్లిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు దురాక్రమణలను తొలగించుటకు, భవిష్యత్తులో అటు వంటివి జరగకుండా చూసేందుకు తీసుకున్న చర్యలెవ్వి?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– (అ) ప్రభుత్వ భూములు కొన్నింటిని అక్రమంగా ఆక్రమించుకొన్న మాట నిజమేనండి.

(ఆ) గుర్తించిన అన్ని అక్రమ ఆక్రమణల విషయంలో 1982, భూమికబ్జా (నిషేదం) చట్టం క్రింద సంబంధిత మండల రెవిన్యూ అధికారులు కేసులు ఫైలు చేస్తున్నారు. సంబంధిత మండల రెవిన్యూ అధికార్లు తాత్కాలిక అక్రమ ఆక్రమణలను స్వయంగా తొలగింపచేస్తున్నారు. రోడ్డు మార్జిన్ అక్రమ ఆక్రమణల విషయంలో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను, ట్రాఫిక్ పోలీసులు వాటిని తొలగిస్తున్నారు. నిరంతరం నిఘా వేసి అక్రమ ఆక్రమణలపై చర్య తీసుకోవడానికి భవిష్యత్తులో ఇటువంటి వాటిని నివారించడానికి, భూమికబ్జా నిషద పథకం క్రింద జిల్లాలలోని అన్ని నాలుగు మండలాలకు డెప్యూటీ తాసిల్దార్, స్పెషల్ రెవిన్యూ ఇనెస్పెక్టర్లు, సర్వేయర్ల వంటి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడమయింది. ప్రత్యేక న్యాయస్థానం, ప్రత్యేక ట్రిబ్యు నలు సమక్షంలో పెక్కు భూమి కబ్జా కేసులు ఫైలు చేయడం కూడా జరిగింది.

శ్రీ టి. పురుషోత్తమరావు.– (అ) ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రభుత్వ భూములు కొన్నిటిని అక్రమంగా ఆక్రమించుకున్న మాట వాస్తవమే అని చెప్పారు. ఎంత మంది ఆక్రమించుకున్నారు? ఎంత మందిపై కేసులు కోర్టులో పెట్టారు? దానిపైన ఇప్పటి వరకు ఎన్ని నిర్ణయాలు జరిగాయి? మొత్తం విస్తీర్ణం ఎంత? అంతేకాకుండా జంట నగరాలలో ఇది ఒక రాకెట్‌గా జరుగుతున్నది కాబట్టి వివరాలన్నీ సభా సమక్షంలో వుంచుతారా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, స్పెషల్ కోర్టులలో 182 కేసులు ఫైల్ చేశాము. అంటే ఏరియా కవర్డ్ 277.03 ఎకరాలు మరియు కుంటలు. స్పెషల్ ట్రిబ్యునల్‌లో 586 కేసులు ఫైల్ చేశాము. అందులో ఎక్స్‌టెంట్ వచ్చి 77.93 ఎకరాలు మరియు కుంటలు. టోటల్ కేసులు సంఖ్య 760. ఏరియా కవర్డ్ 356.96 కుంటలు. అందులో 17 కేసులు ప్రభుత్వానికి డిస్‌పోజ్ చేసారు. అందులో 13 స్పెషల్ కోర్టులో కవర్డ్ అయ్యాయి. వాటి ఎక్స్‌టెంట్ 6.9 ఎకరాలు. 4 కేసులు స్పెషల్ ట్రిబ్యునల్ కవర్డ్ అయ్యాయి. వాటి ఎక్స్‌టెంట్ 26 కుంటలు. టోటల్ 69.26 కుంటలు. ఇందులో 8 కేసులు పొసెషన్ తీసుకున్నాం. ఎక్స్‌టెంట్ 13.41 సెంట్స్ విలువ రూ. 43 లక్షలు.

---

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– హైదరాబాదు సిటీలో గవర్నమెంటుకు సంబంధించిన భూమి కానీ, లేకపోతే మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన భూమి కానీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్టు వచ్చిన తరువాత ఎంతో మంది పట్టేదారులు కొన్ని వందల ఎకరాల ఎక్సెస్ భూమిగా డిక్లేర్ చేసినా కూడా ఇంతవరకు హైదరాబాద్ సిటీలో అర్థ గజం భూమి కూడా ప్రభుత్వం తీసుకుని పేదలకు పంచినట్లు ఎక్కడ రికార్డులలో లేదు. ఉదాహరణకు హైదరాబాద్ నగరం 400 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇందిరా పార్కు ప్రక్కన వున్న సుమారు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని రిక్రియేషన్ జోన్ క్రింద చూపడం జరిగింది. దానిని ప్రజల ఉపయోగార్థం ఒక స్టేడియం కడతామని ముఖ్యమంత్రిగారు ఆ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు ఆ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని ఇళ్లు కట్టుకుని అన్ని సౌకర్యాలు ఏర్పరచుకున్నారు. అందుచేత మునిసిపల్ కార్పొరేషన్ అధికారులను రెవిన్యూ అధికారులను ఇద్దరిని సమన్వయపరచి ఆ భూమిని జాగ్రత్త

చేయడానికి ఏమయినా కంచె వేస్తారా? అలాగే హుసేన్‌సాగర్ కాలువ ఇరు ప్రక్కల రాత్రింబవళ్ళు కొన్ని వందల లారీలు మట్టిపోసి ఆ స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారు. ఈ విషయాన్ని నేను వ్రాత మూలకంగా కలెక్టర్‌గారికి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గారికి తెలిపాను. అయినా కూడా ఇప్పటికి నిరాటంకంగా మట్టి పోస్తున్నారు మట్టి స్ట్రోరేడ్ బిల్డింగ్స్ కడుతున్నారు. వీటి విషయంలో ఏమి శ్రద్ధ తీసుకుంటారు? ఈ భూములను కాపాడడానికి వెంటనే అటు పోలీసు, ఇటు మునిసిపల్ కార్పొరేషన్, రెవిన్యూ అధికారుల చేత ఒక కమిటి ఏర్పాటు చేసి ఆ భూములను భద్రపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- ఈ ప్రశ్న ప్రభుత్వ భూములకు సంబంధించినది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ సెక్షన్‌కు సంబంధించినది కాదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఇది రిక్రియేషన్ జోన్ క్రిందకు వచ్చిన భూమి. దానిని పబ్లిక్‌కు అవసరం వచ్చే విధంగా దివంగత నాయకుడు రాజీవ్‌గాంధీ పేరు మీద ఒక స్టేడియం కడతామని చెప్పారు. దాని విషయంలో ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకోవాలి? కంచె వేసి ఆ భూమిని కాపాడాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది గవర్నమెంట్ పోరంబోకు భూమికి సంబంధించినది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- ఇందిరా పార్కు భూమి అది ఇన్‌కం టాక్స్ ల్యాండ్.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు పురుషోత్తమరావుగారు స్పష్టంగా అడిగారు. మంత్రిగారు సమాధానం ఇచ్చారు కానీ సమాధానం సూటిగా రాలేదు. సికింద్రాబాద్, హైద్రాబాద్ గాకుండా హన్మకొండ, వరంగల్, అదే విధంగా విశాఖపట్టణం, విజయవాడ, గుంటూరులలో కూడా ఈ ప్రభుత్వ భూములకు సంబంధించిన ప్రశ్న గతంలో వచ్చింది. కానీ హైద్రాబాద్‌కు సంబంధించినంతవరకు కొంత మంది ఈ భూ బకాసురులలో మంత్రులు కూడా వున్నారు అని నిర్దిష్టంగా నేను ఆరోపణ చేయడం జరిగింది. కాని హైదరాబాదులో సంబంధించినంతవరకు కొంత మంది ఈ భూబకాసురులలో మంత్రులు కూడా ఉన్నారని నిర్దిష్టముగా ఆరోపణ నేను చేయడం 9.30 జరిగింది. ఈ సభలో పోయినసారి. చర్చ జరిగింది. ప్రత్యేక ట్రిబ్యునల్ వేశాము ఇప్పుడు ఉ. దానిని విచారిస్తామని అన్నారు కాని దానికి ఖాళీ అయిన జడ్జీల నియామకం జరుగలేదు. ఈ జడ్జీల్ని ఎప్పుడు నియామకం చేస్తారని అడిగితే, గత సంవత్సరం మాత్రం వెంటనే చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ ప్రత్యేక ట్రిబ్యునల్ జడ్జీల్ని నియమించరా? ఎన్ని కేసులు పరిష్కారం అయినవి? ఈ మొత్తం భూబకాసురుల లిస్టు, కనీసం సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలలో ఎవరెవరు ఈ భూబకాసురులు ఉన్నారో, ఆ భూబకాసురుల యొక్క పేర్లను, జాబితాను సభ ముందు ఉంచుతారా? దానితోబాటు గత సంవత్సరం జడ్జీలను నియమిస్తామని చెప్పారు, నియామకం జరిగిందా, లేదా, జరిగితే ఎన్ని కేసులు పరిష్కారం అయినవి? ఈ వివరాలు దయచేసి చెప్పాలని కోరుతున్నాను అధ్యక్షా.

డా. డి. యల్. రవీంద్రరెడ్డి:— జడ్జీలను నియమించిడం జరిగింది అధ్యక్షా, అది గౌరవ సభ్యులకు తెలుసు. ఈ భూ దురాక్రమణలో ఎంత పెద్ద వార్పైనా, ఏ పార్టీ వారు అయినా, ఎంత గొప్పవార్పైనా వారి మీద కేసులు ఫైల్ చేయడం జరుగుతుంది అధ్యక్షా. ల్యాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్ ముందర కేసులు ఫైలు చేయడం జరిగింది. వారు అడిగిన వివరాలు సభ ముందు కూడ ఉంచుతాను అధ్యక్షా.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికిందరాబాద్):— అధ్యక్షా, సికిందాబాద్ ఏరియాలో సర్వే నంబరు 844/1 అది ఒక గవర్నమెంట్ ల్యాండ్ అధ్యక్షా, అయితే ఆ గవర్నమెంట్ ల్యాండ్‌లో ఎంతో ఎన్‌క్రోచ్‌మెంట్ జరిగింది. ఆ విషయము పోయినసారి అసెంబ్లీలో కూడ నేను రెవిన్యూ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకొనివస్తే కూడ ఇప్పటి వరకు ఏమి చేయలేదు అధ్యక్షా. అక్కడ జరిగిన ఎన్‌క్రోచ్‌మెంట్ అసలు ఇంక సిటిలో ఎక్కడ కూడ జరుగదు. ఆ విధంగా ఎన్‌క్రోచ్‌మెంట్ క్రింద కొన్ని ఎకర్స్ ఆఫ్ ల్యాండ్ పోతుంటే గవర్నమెంట్ మరిచూసి చూడనట్లుగా ఎందుకు ఊరుకోంటున్నదో తెలియపరచవలసిందిగా కూడ కోరుతున్నాను అధ్యక్షా. అధ్యక్షా అక్కడ ప్రక్కనే సర్వే నంబరు 74/9 అది కూడ గవర్నమెంట ల్యాండ్ అని మన హైదరాబాద్ జిల్లా కలెక్టరు డిక్లేర్ చేశారు. అయితే ఆ సర్వేలో ఒక సేవా మండలి అనే మరొక ప్రయివేట్ సంస్థకు ఇచ్చివేశారు ఆ గవర్నమెంట్ ల్యాండ్. ఈ విధంగా అక్కడ గవర్నమెంట్ ల్యాండ్ వాళ్లకు ఇవ్వడం జరిగింది. కలెక్టరు ఇవ్వవద్దు అన్న తరువాత కూడ వాళ్లు తీసుకొన్నారు మరి. 1990లో ఇవ్వవద్దని కలెక్టరు క్లియర్ కట్‌గా చెప్పారు. ఆ తరువాత 1992లో మున్సిపల్ నుండి మన కమీషనరు లే అవుట్ శాంక్షన్ కూడ ఇచ్చారు. ఈ విధంగా గవర్నమెంట్ ల్యాండ్ మొత్తం కూడ ఎన్‌క్రోచ్‌మెంట్ జరుగుతున్నది. మరి కలెక్టరుకు మున్సిపల్ కమీషనర్‌కు ఏ విధంగా కోఆర్డినేషన్ లేకుండా ఈ ల్యాండ్స్ ఈ విధంగా పోతుంటే ఎట్లా అధ్యక్షా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మీరు చెప్పేది మున్సిపల్ ల్యాండ్స్? గవర్నమెంట్ ల్యాండ్?

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్:— గవర్నమెంట్ ల్యాండ్స్ అధ్యక్షా. ఇంకొకటి ఇదే విధంగా సర్వే నంబరు 29 ఉంది అధ్యక్షా. మా నియోజకవర్గంలో సర్వే నంబరు 29 అని జమిస్తాన్‌పూర్ ఉంది. అక్కడ అయితే అది ల్యాండ్ సీలింగ్‌లో వస్తుంది. ఆ సర్‌ప్లస్ ల్యాండ్ గవర్నమెంట్ టేక్ ఓవర్ చేయమని గవర్నమెంట్ ఇప్పటివరకు టేక్ ఓవర్ చేయలేదు. ఈ సర్వే నంబర్లు అన్ని రెవెన్యూ మినిష్టరుగారు ఏమి చేశారో చెప్పాలి అధ్యక్షా. పోయిన అసెంబ్లీ కూడ చెప్పితే, నాకు ఒక్క ఇన్‌ఫర్మేషన లేదు. అధ్యక్షా. ఆ విషయంలో ఏమి జరిగిందో చెబితే బాగుంటుంది అధ్యక్షా.

శ్రీ డి. యల్. రవీంద్రారెడ్డి:— అధ్యక్షా సర్వే నంబరు 844 ఈజ్ కన్సర్న్‌డ్ ల్యాండ్ గ్రాబ్ కోర్టులో కేసు ఫైల్ చేశాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— సార్ నాదొక సజెషన్. ఎన్‌క్రోచ్‌మెంట్స్....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— మినిష్టర్‌గారి సమాధానం ఇంకా పూర్తికాలేదు....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఎన్‌క్రోచ్‌మెంట్ గురించి అయితే నేను కూర్చొంటాను అధ్యక్షా.

శ్రీ డి.యల్. రవీంద్రారెడ్డి:– ఒక సర్వే నంబరు సిటీకి సంబంధించినది. మిగతా సర్వే నంబర్లు రంగారెడ్డి జిల్లాకు సంబంధించినవి అధ్యక్షా.

---

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సార్ నా సజేషన్ ఇప్పుడు ఏమిటంటే హైదరాబాదులో, జంటనగరాలలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆస్థులు అదేవిధంగా సర్‌ప్లస్ ల్యాండ్‌గా నిర్ధారణచేసిన తరువాత ఆ భూములను ప్రభుత్వం తీసుకొనేటటువంటి అంశాలు చాల సందర్భాలలో శాసనసభలో మేము తెచ్చాము అధ్యక్షా. దీనికి స్పందించి, గతములో ఈ ల్యాండ్ గ్రాబ్ ట్రిబ్యునల్ జడ్జి నియామకం కాకపోతే అతన్ని కూడ వెంటనే అపాయింట్ చేయమని చెప్పడం జరిగింది. కాని ఇంతవరకు ఒక్క విషయం కూడా, బాల్‌రెడ్డిగారు వివరంగా చెప్పినట్లు హైదరాబాదులో ఉన్నటువంటి నిజాం ఆస్థులగురించి ఒక్క కేసు కూడ దానికి రిఫర్ కాలేదు. అంతేకాకుండా ఈ బుద్ధపూర్ణిమకు, అప్పుడు రామారావుగారు ఎవర్నైతే అధ్యక్షా ప్రారంభించారో, అది వారు చేసిన కార్యక్రమం కాబట్టి మేము చేయడానికి వీలులేదని, దానిని వదిలిపెట్టారు. ఈ బుద్ధపూర్ణిమకు కేటాయించినటువంటి భూమి పూర్తిగా ఎన్‌క్రోచ్‌మెంట్ అవుతున్నది. అందులో మంత్రులు, శాసనసభ్యులు ఉన్నారని మేము చాల స్పష్టంగా చెప్పడం జరిగింది. కాబట్టి అధ్యక్షా ముఖ్యమంత్రిగారు వెంటనే ఈ జంటనగరాలను తీర్చిదిద్దడానికి బెంగుళూరు, మద్రాసు తదితర నగరాలకు ధీటుగా తీర్చిదిద్దాలంటే వెంటనే మీ లోపభూయిష్టమైన అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ గురించి ఆలోచించాలి. సెంట్రల్ యాక్ట్ ప్రకారం దానిని మన రాష్ట్రపరంగా ఒక చట్టాన్ని తీసుకోనిరావాలి. వెంటనే నిజాం మిగుల ఆస్థులగురించి ట్రిబ్యునల్‌కు రిఫర్ చేయాలి. బుద్ధపూర్ణిమను సుందరంగా తీర్చిదిద్దవలసిన అవసరం ఉంది. కాబట్టి వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని మీరు పెట్టి సలహాలను తీసుకొని, దీనికి ఒక ఉన్నతస్థాయి కమిటీ వేయిస్తేనే జంటనగరాలు రక్షించబడుతాము. రెండు, మూడు చెట్లు నాటబడుతాయి కాని లేకపోతే ఒక ఎడారిలాగా తయారయ్యే ప్రమాదం ఉంది. కనుక ముఖ్యమంత్రిగారు దయతో సెపరేట్‌గా ఒక హామీ ఇవ్వవలసిందిగా నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. కోదండరెడ్డిగారు చెప్పారు ట్యాంక్‌బండ్ అంతా పూడ్చి పారేస్తున్నారని, ఆక్యుపై చేస్తున్నారని. నో ఇది అందరి ఇష్యూ. మనమందరం కలిసి దీనిని అభివృద్ధి చేయాలి కాబట్టి ముఖ్యమంత్రిగారు దయచేసి ఏమైనా సలహా చెబుతారని మీ ద్వారా నేను అడుగుతున్నాను సార్.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ సలహాలు గవర్నమెంట్ నోట్ చేసుకొంటుంది.

---

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సార్ ఇప్పుడు బుద్ధపూర్ణిమను ఎంతో బ్యూటిఫికేషన్ చేయవలసి ఉంది. దానిని ఏమీ చేయడం లేదుసార్. దేర్ యీజ్ నో డెవలప్‌మెంట్ ఫర్ ది లాస్ట్ టు అండ్ హాఫ్ ఇయర్స్. బుద్ధుడు విగ్రహాన్ని అక్కడ తెచ్చిపెట్టారు తప్ప, అక్కడ ల్యాండ్ డెవలప్ చేయడంలేదు. మరి వందలాది ఎకరాలు, సార్, కోట్ల రూపాయిలు ఆస్థిగల సర్‌ప్లస్ ల్యాండ్ ఎన్‌క్రోచ్ అయితే దానిని గురించి ల్యాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్‌కు రిఫర్ చేయడంలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— మీరు జనరల్ సజేషన్ ఇచ్చారు· ది గవర్నమెంట్ విల్ టేక్ నోట్ ఆఫ్ ఇట్·

## బూటకపు డిస్టిలరీలకు మొలాసిస్ పంపిణీ

48— .

*5176— సర్వశ్రీ టి· సీతారామ్, టి· పెంచలయ్య (కోడూరు), యన్· చంద్రబాబునాయుడు (కుప్పం), కె· వివేకానంద (గోపాలపురం), కె· కళావెంకట్రావు (ఉణుకూరు), చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు), కె· విద్యాధరరావు:— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చక్కెర కర్మాగారముల ఉత్పత్త్యయిన మొలాసిస్‌ను బూటకపు డిస్టిలరీలకు, మధ్యదలారీలకు ఇస్తున్న విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని నివారించుటకు తీసికొన్న చర్యయేమి?

శ్రీ కె· రోశయ్య:— (అ) కాదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ టి· సీతారాం:— అధ్యక్షా ఇప్పుడు మన రాష్ట్రంలో మొలాసిస్ టోటల్‌గా షుగర్ ఫ్యాక్టరీలనుండి ఎంత ప్రొడ్యూస్ అవుతున్నది? అసలు ఎంత మనకు సరిపోతుంది లేదా; మనం ఎంత ఇంపోర్టు చేసుకొంటున్నాము, చాలని పక్షంలో ఒకవేళ మనం ఈ మొలాసిస్ డిస్టిలరీలకు ఇవ్వాలనుకొన్నప్పుడు వాట్ ఆర్ ది గ్విడ్‌లైన్స్, క్రైటేరియాస్ మనం ఏమీ ఫిక్స్ చేశాము ఈ మొలాసిస్ సప్లై చేసేదానికి మన రాష్ట్రంలో మొత్తం షుగర్ ఫ్యాక్టరీస్ నుండి ప్రొడ్యూస్ అవుతున్నటువంటి మొలాసిస్ ఎంత? మనం ఇంపోర్టు చేసుకొంటున్నామా? చేసుకొంటే ఎంత శాతం ఇంపోర్టు చేసుకొంటున్నాము, లేదూ మనం మొలాసిస్‌కు పర్మిట్ ఇచ్చేటప్పుడు మనం ఏ క్రైటేరిస్ అబ్జర్వు చేస్తున్నాము?

శ్రీ కె· రోశయ్య:— అధ్యక్షా, 1986—87లో, నేను ఊరికే 5 సంవత్సరాలు ఫిగర్స్ చెబుతున్నాను; 2,63,570 టన్నులు మొలాసిస్ ఉత్పత్తి అయింది· అలాగే 87—88లో 2,74,883 టన్నులు, 88—89లో 2,20,180 టన్నులు మాత్రమే, '89—90లో 3,30,824 టన్నులు, 91—92 అంటే కరెంట్ మొన్న సీజన్ అయిపోయిన దాంట్లో 3,74,043 టన్నులు· కానీ అధ్యక్షా, 1992—93లో కేన్ క్రషింగ్ చాలా తక్కువగా ఉత్పత్తి అవుతుంది· అది 2 లక్షల 20 వేల నుంచి 2 లక్షల 40 వేలు టన్నులు మాత్రమే ఉంటుందని అంచనాగా తెలుతోంది· మన రిక్వైయిర్‌మెంటుకాకుండా గవర్నమెంట్ ఉ· 9·40
ఆఫ్ ఇండియా ఎలాట్‌మెంట్ కొంత ఉంటుంది· ఆ ఎలాట్‌మెంట్ 1989లో 17 వేల 931 టన్నులు· 1989—90లో 65 వేల 954 టన్నులు· 1990—91లో మనకి ప్రొడక్షన్ బాగా వుంటుంది· కాబట్టి వారు చాలా తక్కువ యిచ్చారు· అది 3 వేల 419 టన్నులు· 1991—92 సంవత్సరంలో మనకు ఏమీ యివ్వలేదు· స్థూలంగా మనకు కేన్ బాగా క్రషింగ అయ్యి మొలాసిస్ కూడా బాగా తయారయినప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వదు· లేదా తగ్గిస్తుంది· మన రిక్వయిర్‌మెంటుకు సంబంధించి మనకు వస్తున్నది మనకు ప్రస్తుతం సరిపోతోంది· కొన్ని సందర్భాలలో తక్కువగావస్తే ఆ సందర్భాలలో గవర్నమెంట్

ఆఫ్ ఇండియానుండి తెప్పించుకున్నాం. డిస్ట్రిబ్యూషన్ క్రైటీరియా ఏమిటని అడిగారు.. దీనిలో స్వీట్ మిక్సింగ్ ప్లాంట్స్‌కి సుమారుగా 30, 35 లక్షల టన్నులు దీనినుంచి యివ్వడం జరిగింది. అంతేకాకుండా మిగిలిన దానిని రెక్టిఫయిడ్ స్పిరిట్ అంటే ఆర్.ఎస్. యూనిట్స్ రాష్ట్రంలో 19 ఉన్నాయి, ఆ 19కి వాటి దరఖాస్తులను బట్టి, వాటి కెపాసిటీలను బట్టి మనం ప్రొడ్యూస్‌చేసే దానినిబట్టి ఈ రెండింటినీ బేరేజు వేసుకుని వారికి ఎలాట్‌మెంట్ చేస్తున్నాం.

శ్రీ టి. పెంచలయ్య:— అధ్యక్షా,....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— పెంచలయ్యగారూ 9.30 తర్వాత ఒకే సప్లిమెంటరీ అని తెలిసి కూడా మీరు.. మీ ప్రాబ్లెం చెప్పండి. It should not be a precedent. As a Special case I am allowing you because your question happens to be the last one.

శ్రీ టి. పెంచలయ్య:— గత రెండు సంవత్సరాలనుంచి ఏపి డిస్టిలరీస్‌కి ఎంతెంత పరిమాణం మీరు సప్లై చేశారో సభముందు ఉంచగలరా? వాటి కేపాసిటీ ఎంత? ఎంత యిచ్చారు? ఎంత ఉత్పత్తి అయింది?

శ్రీ కె. రోశయ్య:— ఇది చాలా డిటెయిల్డ్ స్టేట్‌మెంట్. I have no objection to place it on the Table of the House.

శ్రీ టి. సీతారం:— గౌరవ సభ్యులు డిస్టిలరీస్ వైజ్‌గా ఏ సంవత్సరం ఎంత యిచ్చారూ అని అడిగారు. మాకున్నటువంటి సమాచారం.

శ్రీ కె. రోశయ్య:— వారడిగింది.. 19 ఆర్.ఎస్. ప్రొడ్యూసింగ్ డిస్టిలరీస్‌కి ఎంత యిచ్చారూ అని 1986–87 నుంచి వరసగా ఏ సంవత్సరం ఎంత ఎలాట్‌మెంట్ యిచ్చింది I will place it on the Table of the House.

శ్రీ టి. సీతారం:— నేనూ అదే అడుగుతున్నాను. ఇప్పుడు ఎలాట్‌మెంట్ చేసినదానిలో వాళ్ల అవసరానికిమించి తీసుకుపోయి దానిని బ్లాక్ చేస్తున్నారని మాకు సమాచారం అందింది. దయచేసి అట్లాంటివి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వంలో కోవూరు, హనుమాన్ జంక్షన్‌లలో రెండు డిస్టిల్లరీస్ శాంక్షన్ చేయడం జరిగింది. దీనికి సంబంధించి కాకపోయినా అడుగుతున్నాను... అవి యిప్పుడు ఏ దశలో వున్నాయి? అవి గత ప్రభుత్వంలో మంజూరు చేయడం జరిగింది.

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, మేము ఒక ఎలాట్‌మెంట్ యిచ్చిన తర్వాత మొలాసిస్ లిఫ్ట్‌చేసే సందర్భంలో రాండమ్ చెకింగ్ వుంటుంది. అంతేకాకుండా ఈ 19 ఆర్.ఎస్. యూనిట్స్‌లో ఎక్సైజ్ డిపార్టుమెంటు ఉండి 100 శాతం చెకింగ్ ఉంటుంది. లిఫ్ట్‌చేసినక్వాంటిటీ అక్కడకు సరిగా చేరిందీ లేందీ చెకింగ్ ఉంటుంది. అయినప్పటికీ, మీ దగ్గర స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ ఉంటే చెప్పండి మాల్‌ప్రాక్టీస్ గురించి.

శ్రీ టి. సీతారం:- న్యూ డిస్టిలరీస్‌గురించి అధ్యక్షా.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- హనుమాన్ జంక్షన్‌లో న్యూ డిస్టిల్లరీస్ ప్రపోజల్ ఉంది కదా వాటిని ఏర్పాటు చేయడంగురించి లోగడ నిర్ణయం జరిగింది. వాటి గురించి, అడుగుతున్నారు.

శ్రీ కె రోశయ్య - అది సెపరేటు క్వశ్చన్ సార్.

Mr. Deputy Speaker:- The next two questions, 49 and 50 are postponed at the request of the Members concerned.

## సభాకార్యక్రమము

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మీకు యిచ్చిన తెలంగాణా సేఫ్‌గార్డ్సమీద ఒక వ్హైట్ పేపర్ యివ్వాలంటూ అడ్జర్న్‌మెంటు మోషను యివ్వడం జరిగింది. దానిని డిస్అలౌ చేస్తూ మాకు పంపించారు. ఇది చాలా ముఖ్యమైన విషయం. మీ దృష్టికి తెస్తున్నాను. ఆంధ్ర, తెలంగాణా రెండూ కలిపి ఏకం అయ్యే రోజు ఎన్నో హామీలు... అంటే ఈ పెద్ద మనుషుల ఒప్పందం జంటిల్‌మెన్ అగ్రిమెంటు ఒప్పందాన్ని ఈ రోజు కాదని పక్కకు పెడితే ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తాము. ఒక అడ్జర్నమెంటు మోషను తమకు యివ్వడం జరిగింది కాని దానిని కనీసం మా మాటలైన వినకుండా దీనిలో మంచివి తెలుసుకోకుండా మీరు ఈ అడ్జర్న్‌మెంటు మోషను డిస్అలవ్ చేయడం చాలా అన్యాయం. ఈ ప్రాంత ప్రజలకు చాలా అన్యాయం జరుగుతోంది. మీరు అలవ్ చేయాలి, అప్పుడే మాకు అవకాశం వస్తుంది. దీనిని సభ దృష్టికి తేవలసిన అవసరం ఎంతైనా ఉంది అధ్యక్షా. మనం ఒకసారి ప్రజలకు యిచ్చిన వాగ్దానం... ప్రజలను నమ్మించి, ఒప్పించి, మెప్పించి ఆంధ్ర రాష్ట్రం అంతా ఒకటే అంటూ చేసిన.... దానిని ఈ రోజు కాదు అంటే ఎలా అధ్యక్షా. ఇది అన్యాయం. తమరు మళ్లీ పరిశీలించి మాకు అవకాశం కల్పించాలి. మీరు ఏదో చెప్పాలి అధ్యక్షా.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అడ్జర్నమెంటు మోషన్ అంటే నిన్న సభవాయిదావేసిన తర్వాత ఈ లోపల ఏదయినా ప్రధానమైనది, అయితే దానికి అడ్జర్‌మెంటు మోషను, ఎంతోకాలంబట్టి జరుగుతున్నది యిది. But, it is an important one.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మీరు చెప్పినదానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నిన్న సభ వాయిదా వేసినప్పటినుంచి యిప్పటివరకు ఈ అన్యాయం జరుగుతూ వుంది. ఇది మానుకోలేదు. ఇది కంటిన్యూ ప్రాసెస్ కాబట్టి దీనిని ఆపాలంటే... ఈ అన్యాయం జరగకుండా ఉండాలంటే అడ్జర్నమెంటు మోషను అలవ్ చేస్తే తప్ప సాధ్యం కాదు. దీనిని తమరు ఆలోచించాలి అధ్యక్షా. ఇది చాలా ముఖ్యమైనటువంటి విషయం

(అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్.- అడ్జర్నమెంటు మోషను క్రింది ఈ విషయం ఏ విధంగానూరాదు. మీరు యితర రూపంలో దీనిని చర్చకు తీసుకురావచ్చును చర్చకు

అనుమతిస్తాను. గవర్నమెంటు రిప్లయ్ యిస్తుంది. కాని అడ్జర్నమెంటు మోషను పద్ధతికాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- సభ్యుల ఆందోళనను గమనించాలి అధ్యక్షా. ఈ సభ్యులయొక్క అవసరాలను గమనించకపోతే మేము ఈ సభలో ఎందుకు అధ్యక్షా. మేము ఒకవేళ ఏ ప్రాంతానికైనా అన్యాయం జరుగుతూ వుంటే మేము చూస్తూ ఈ సభలో కూర్చునివుంటే ఎక్కడ న్యాయం అధ్యక్షా. మీరు దానిని కాదంటే ఎలా అధ్యక్షా. దయచేసి ఆలోచించండి. మీకు సర్వాధికారాలు వున్నాయి అధ్యక్షా.

Mr. Deputy Speaker:- We will think over. Please resume your seats. ఇది చాలా యింపార్టెంట్ అయిన విషయం వాస్తవమే. సభ్యులంతా ఆందోళన చెందుతున్న విషయము వాస్తవమే. ఇది చర్చించవలసిన అవసరం ఎంతైనా వుంది. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం వుంది. కాని అడ్జర్నమెంటు మోషనులో చర్చించేదికాదు. There are other provisions for that. You
9.50 can avail them. ఇప్పటికి 4 రోజులనుండి సభాసమయం వ్యర్థం అవుతోంది.
ఉ. దీనికన్నా చాలా ముఖ్యమయిన విషయాలు ఉన్నాయి. వాటికి కూడా సమయం కేటాయించుదాము. వాటిని గురించి కూడా చర్చించాలి గదా?

శ్రీ సి. నర్సిరెడ్డి:- నేను చెప్పింది మీరు వినాలి అధ్యక్షా. మీ మాటతో నేను ఏకీభవిస్తున్నాను. మీరు చెప్పిన విధంగానే మీరు ఎడ్జర్నమెంట్ మోషన్......

(అంతరాయం)

(సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

Mr. Speaker:- Please resume your seats. I do not allow anybody to speak. It is not a good practice. Only one.

(అనేకమంది గౌ. సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మనం అందరికీ చెబుతాము. మనం మాట్లాడినప్పుడు వాళ్ళెంత సౌమ్యంగా కూర్చున్నారు అనేదాని గురించి ఆలోచించండి. ఇది మంచి పద్ధతా? ఈ అలవాటు విడిచిపెట్టండి.

శ్రీ కె. జానారెడ్డి (చెలకుర్తి):- అధ్యక్షా, నిన్నటిరోజున 9 జిల్లాల సమస్యను గురించి 107 మంది సభ్యులు ఆవేదనగురించి తెలియపరచడానికి, సమస్యను జంటనగరాల ప్రజలకు తెలియపరచడానికి ఎడ్జర్నమెంట్ మోషన్ ఎలౌ చేయవలసిందిగా కోరుతూ మీకు నోటీసు యిచ్చాము. దానిని డిసెలౌ చేసినట్లు యిచ్చారు. కానీ దానికి అంతకుముందే మెమొరాండం సమర్పించి తగిన సమయం యివ్వడానికి ఏర్పాటు చేసినట్లు ఇంతవరకు చెప్పలేదు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చినా కూడా అది కూడా డిసెలౌ చేస్తాము అంటే ఇది సమయం దాటవేయడమా? సమస్యమీద స్పందన ఉన్నదా, లేదా గవర్నమెంట్‌కు సభ్యులకు చాలా ఆందోళనకరంగా ఉంది. తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు కూడా నోటీసు యిచ్చాము. మీరు కూడా మా పరిస్థితిని అర్థం చేసుకొని తగిన సమయం

కేటాయించడానికి ఏర్పాటు చేస్తారా? లేదా? అనే విషయాన్ని ఇప్పుడు చెబితేనే తప్ప ఏ విషయానికి వేలుకాదని మనవి చేస్తున్నాను· మీరు ప్రభుత్వంతోటి, ముఖ్యమంత్రిగారిని సంప్రదించి తగిన సమయం కేటాయించడంకానీ, లేకపోతే ఈ సమస్యకు దారి ఏదో మీరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను·

Mr. Speaker:- Take your seat. I said. Just a minute. నన్ను సమాధానం చెప్పనివ్వండి· మీ పేరుకూడా రాయమని చెబుతాను· You please resume your seat. నేను చెప్పినదానికి, ఎడ్జర్నమెంట్ మోషన్ డిసెలౌ చేసిన తరువాత రీజనింగ్ చెప్పాలని లేదు· మీకు సమయం కేటాయించడానికి ఈరోజు సాయంత్రం ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, ఏ విధంగా డిస్కషన్ పెడదాము, అర్థగంటా, రెండు గంటలా కనుక్కొని సమావేశంలో··· జస్ట్ ఎ మినిట్··· మీకు ఓపిక లేదు· చెబితే వినే అలవాటులేదు· ఇక రెండవది బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో మెంబర్స్ అప్పుడు మాట్లాడారు· నేను ఒకరోజు సమయం కేటాయించుతానని చెప్పాను· జానారెడ్డిగారికి కూడా చెప్పాను· జానారెడ్డిగారికి నిన్న చెబుతూ·····

(Interruptions)

It cannot be. You please take your seat. Or else, I will adjourn the House and I will go away. స్పీకర్ హామీ మాట్లాడిన తరువాత యిస్తారా? అన్ని హామీలు నేనే యిస్తే ఇక ముఖ్యమంత్రి ఎందుకు, మీరెందుకు, మంత్రులెందుకు?

(అంతరాయం)

Nothing will go to records if you talk like that. It is not good. అయ్యా, ఎవరెవరు మాట్లాడినా, మాట్లాడకున్నా వాళ్ళపేర్లు పత్రికలలో రాయమని నేను చెబుతాను· అందువలన నేను ఎలౌ చేయనివాళ్ళను మాట్లాడనివ్వను· Nothing will go to the records. It is not the way.

శ్రీ టి· విజయసింహారెడ్డి (మిర్యాలగూడ):- అధ్యక్షా, చర్చించడానికి కనీసం అవకాశం యివ్వండి· తెలంగాణాకు అన్యాయం జరుగుతోంది· ఇక్కడి ప్రజానీకం ఈ విషయాన్ని గురించే ఆందోళన పడుతున్నారని మీరు ఆలోచించాలి·

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి· ముందు నేను చెప్పేది వినండి·

శ్రీ టి· విజయసింహారెడ్డి:- అదికాదు అధ్యక్షా, తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు· తెలంగాణాకు చాలా అన్యాయం చేస్తున్నారు· తెలంగాణా ప్రజల సమస్యల గురించి చర్చించే అవకాశం మీరు తప్పకుండా కల్పించాలి·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మిస్టర్ కృష్ణయ్యా, నేను మిమ్ములను ఎలౌ చేయను· మీరు వేలు చూపండి నేను యిచ్చేవాళ్ళకే యిస్తాను· మీరు కూర్చోండి· మీరు కూర్చోండి· కూర్చోండి·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:– మీరు *** మాట్లాడుతున్నారు·

మిష్టర్ స్పీకర్:– నేను *** మాట్లాడుతున్నానా? మీరు యిష్టం వచ్చినట్లు చేస్తున్నారా? కూర్చోండి· నౌ···· నేను ఈ యిస్యూమీద మీకు సమయం కేటాయించడానికి ప్రయత్నం చేస్తూ, 2 గంటలా, 3 గంటలా, లేక ఒకరోజా అనేదానికి నాకు కొంచెం సమయం యివ్వండి· నేను భగవంతుణ్ణికాను, మీరు కాదు, ఎవరూ భగవంతుడు కాదు· వాళ్ల సమయం కూడా తీసుకుంటాను····I shall definitely takeup the issue to bed discussed.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– సార్, ఒక క్లారిఫికేషన్···· సర్ మీరు, మేము యిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్······

శ్రీ డి·ఎస్· రెడ్యనాయక్:– అధ్యక్షా,····

మిష్టర్ స్పీకర్:– నేను చెప్పాను మీరు కూర్చోవాలి· నా మాట మీరు వినకుంటే···

శ్రీ డి·ఎస్· రెడ్యనాయక్:– తెలంగాణా యిస్యూ గురించి మాట్లాడదామంటే *** అంటున్నారు అంటే మాకు చాలా *** కలుగుతోంది·

మిష్టర్ స్పీకర్:– చెప్పినప్పుడు కూర్చోవాలి· స్పీకర్‌గారి ఆదేశాన్ని గౌరవించి మీరు కూర్చోవడం భావ్యం· స్పీకర్ స్థానానికి గౌరవం, లేప్పుడు, రిగార్డ్ లేనప్పుడు ఎవరేం చెప్పగలరు· గౌరవం మనం యివ్వడం కూడా నేర్చుకోవాలి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– సార్, ఈ యిస్యూలో దీనికి చాలా ప్రాధాన్యత ఉందండీ· రెండవది ఎడ్జర్నమెంట్ మోషన్ రిజెక్ట్ చేయడం· స్పీకర్‌గారు కానీ, స్పీకర్‌గారి కార్యాలయంగానీ ఈ సమస్యను *** చూస్తే *** మేము అని మనవి చేస్తున్నాను· ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మీరు ఎప్పుడూ ఎలా చేయలేదు· ఈ సమస్య తీవ్రత ఏవిధంగా ఉందంటే, మనం ఇప్పుడు సమైక్య రాష్ట్రంలో ఉన్నాము· ఈ మూడు ప్రాంతాల ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా, ఈ మూడు ప్రాంతాల ప్రజల మనోభావాలకు భిన్నంగా ఏ విధమయిన మాటలుగానీ చర్యలు గానీ వస్తే బాగుండదు సార్· తెలంగాణాకు అన్యాయం జరిగిందనే విషయాన్ని మేము సభ దృష్టికి తీసుకువస్తూ, ఇందులో గమనించవలసిన విషయం తెలంగాణా ప్రజలకు రాయలసీమ ప్రజలుగానీ, ఆంధ్ర ప్రజలుగానీ, తెలంగాణా ప్రజలను అన్యాయం చేయలేదు· చేస్తే కేవలం ప్రభుత్వాలు మాత్రమే· అధ్యక్షా, ఈ అంశం వచ్చినప్పుడు ప్రభుత్వపరంగా చాలా స్పష్టంగా మన ముఖ్యమంత్రిగారు చెప్పారు· తెలంగాణా ప్రజలకు అన్యాయం జరిగిందనే మాట వారు చెప్పడం జరిగింది· పెద్దమనుషుల ఒప్పందం, ఆరు అంశాల సూత్రం కానీ అన్నీ ఫ్లోట్ అయిపోయినాయి· మొత్తం తెలంగాణా ప్రాంతానికి చీఫ్ ఇంజనీర్లు ఒకరిద్దరు కూడా లేరు మొత్తానికి ఈనాడు చీఫ్ ఇంజనీర్లు మొత్తంలో చీఫ్ ఇంజనీర్లలో ఒకరు ఇద్దరు కూడా లేరు· తెలంగాణా ప్రాంతంలో ఉన్నత
1.00 కార్యదర్శులలో ఒకరు ఇద్దరు కూడా లేనప్పుడు తెలంగాణా ప్రజలకు, తెలంగాణా ప్రాంతానికి న్యాయం ఏ విధంగా జరుగుతుందనేటటువంటి అనుమానం ఈనాడు ప్రజలకు వస్తుంది· కాబట్టి ఇది అత్యంత ప్రధానమైన అంశం మీరు మొన్న మెడికల్ కాలేజీలపై

***Expunged as ordered by the Chair.

ఎడజర్న్‌మెంటు మోషన్‌కు చెందిన అంశాన్ని వెంటనే చర్చకు తీసుకొన్నారు· దీనిని కూడా మీరు ఏదో 3 గంటలో లేక ఒక రోజో ఏదో శ్రాద్ధం పెట్టినట్టు సమయం యివ్వడం మంచి పద్ధతికాదు· ఇది ప్రధానమైన అంశం, ఎడజర్న్‌మెంటు మోషన్‌పై వెంటనే రెండు గంటల చర్చను ప్రారంభం చేయండి టోటల్ ఫిగర్సుతో ఉన్నాము· ఈనాడులో నేను ఒక ఎడిటోరియల్ చూశాను, చాలా స్పష్టంగా, తెలంగాణా ప్రజలు స్పందించే విధంగా రిపోర్టు వచ్చింది· తెలంగాణా ప్రాంతానికి చెందిన ఆదాయం ఎంత; ఖర్చు పెడతున్నది ఎంత; విద్యార్థులు కానీయండి; వృత్తి రీత్యా కానీయండి చాలా స్పష్టంగా వచ్చింది; ఎడ్మినిస్ట్రేషన్‌లో కానీయండి; ఎంత అన్యాయం జరుగుతున్నదో చాలా స్పష్టంగా వచ్చింది· The people of Telangana are very much perturbed and they are anxious, and at the same time – వాళ్ళ రైట్సుకోసం పోరాడడమే కాకుండా, మిగతా ప్రాంతాలవారి హక్కుల గురించి వారియొక్క మనోభావాలకు భంగంవాటిల్లకుండా మీరు తొందరగా సమయం యిస్తే ఇంకా బాగుంటుంది· నేను ఒకటి ఎప్రిషియేటు చేస్తున్నాను· తెలుగుదేశం ప్రభుత్వంరాకముందు, శ్రీ ఎన్·టి·రామారావుగారు దాదాపు మూడు ప్రాంతాలనుంచి ఎన్నికలలో నిలబడ్డారు· ఈ భావన అనేది ఎక్స్‌ప్లాయిటేషన్ కల్గింది· కాని యిప్పుడు, ఒక వైపు మళ్ళీ గత చరిత్ర అంతా చూస్తూ ఉంటే, ఖచ్చితంగా తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగింది అనే ఆలోచన వచ్చినప్పుడు, మరో కోటి రత్నాల వీణ అన్నారు శ్రీ దాశరథి· కోటి రత్నాల వీణ కోట్ల రత్నాల వీణ యొక్క తీగను మీరు తెంపుతూ వుంటే, ఈనాడు చూడడానికి తెలంగాణా ప్రజలుకానీ, నాయకులుకానీ, సిద్ధంగాలేరు· కాబట్టి, ఇది వెంటనే మిగతా అంశాలు అన్నీ ప్రక్కకుపెట్టి, మీరు చర్చకు తీసుకోవాలని అంటున్నాను· శ్రీ జానారెడ్డిగారు చాలా స్పష్టంగా మొత్తం రిపోర్టుతో సిద్ధంగా ఉన్నారు· వారికి వెంటనే సమయం యివ్వండి, రెండు గంటలపాటు చర్చ జరుగుతుందా అనేది తెలంగాణా ప్రజలకు అనుమానం·

శ్రీ జె· రత్నాకరరావు (బుగ్గారం):– అధ్యక్షా, మీరు చెప్పింది ఏదైనా మేము పాటించేవాళ్ళము· మీకు ఎన్నడూ వ్యతిరేకం చేసినా వాళ్ళం కాదు, తెలంగాణా ప్రాంతానికి చెందిన ఎవరైనా మీరు ఏదో ప్రచారంకొరకు, కేవలం పత్రికలకొరకు మాట చెబుతున్నారు అనేదికాదు· చిత్తశుద్ధితో మొట్టమొదటిసారిగా, తెలంగాణాకి సంబంధించినటువంటి అందరూ నాయకులు, ఏ పార్టీ అనుకోకుండా రిప్రజెంటేషన్ ముఖ్యమంత్రిగారికి యిచ్చినాము, ప్రధానమంత్రికి యిచ్చినాము· తమకు యిచ్చినాము, తమరు ఏమీ అన్నారు అంటే తమరు అరగంటవరకు ముఖ్యమంత్రితో మాట్లాడాలని అన్నారు· మాకు అక్కడనే సందేహం ఏమిటంటే, మీరు కూడా దయచేసి తెలంగాణావారు, మీరు కూడా, చిత్త శుద్ధితో మాకు కావలసిన కార్యక్రమం ఏది అయితే ఉందో, కనీసం చర్చించడానికి 3 గంటలు కేటాయించమని ప్రాధేయపడడం తప్ప వేరుగాలేదు· తమకి యిక్కడ·మనోభావాలను వ్యక్తం చేసుకోడానికి అవకాశం యివ్వవలసినదిగా కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఈ మూడు రోజులు సబ్జెక్టు మీదకు పోలేదు· ఎవరికైనా ఆవేశంగా ఉంటుంది· మీరు చెప్పినప్పుడు శ్రీ జానారెడ్డిగారు వచ్చినప్పుడు మీరు ఏమీ అనుకోకండి, సమయం కేటాయించే ప్రయత్నం చేస్తాను· మీకు యిష్యూస్ తెలుసు ఎందుకు మాకోసం కేటాయించలేదు అంటే దానికి సమాధానం రాదు· I shall definitely try.

శ్రీ జె· రత్నాకరరావు:– అధ్యక్షా! నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాను·

మిష్టర్ స్పీకర్:— థాంక్స్.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అధ్యక్షా! ఎడజర్న్మెంటుమోషన్ డిసెలౌచేసి తమరు మాకు పంపించినారు. దీనిని చూసిన తరువాత మాకు చాలా బాధ కల్గింది. నిజంగా చెప్పాలంటే ఈ ప్రాంతానికి జరిగేటటువంటి అన్యాయం ప్రభుత్వాలు అన్ని కూడా తరచుగా చేస్తూ వస్తున్నాయి. మేము ఎప్పుడు కూడా "ఇంటిగ్రేషన్ కాదు" అనడం లేదు. మేము ఎప్పుడూ ప్రాంతీయ భావాలను రెచ్చకొట్టి, ప్రాంతీయ దురభిమానం పాటించి, అంతా నష్టాన్ని తలపెట్టి చర్చిద్దామని మాకు ఎప్పుడూలేదు. మేము కోరేది ఏమిటి అని కాకుండా, అన్యాయాన్ని కనీసం యితర ప్రాంతాలవారు ఎవరైతే ఈ సభలో ఉన్నారో. అటు రాయలసీమలోకాని, లేకపోతే ఆంధ్రలో కాని, వారు అంతా కూడా కనీసం వాస్తవంగా ఈ ప్రాంతానికి అన్యాయం జరిగిందే వీళ్ళకు న్యాయం చేయాలనేటటువంటి భావన కల్గించాలి. వారిని ఏవిధంగా, వారిని సంతృప్తిపరిచే విధంగా, నిర్ణయం తీసుకొనేటటువంటి పరిస్థితి ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో మేము యివ్వడం జరిగింది. 1955 సంవత్సరంలో కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఉన్నప్పుడు అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఒక తీర్మానం పెట్టినారు. తెలంగాణా ప్రాంతానికి ఎలాంటి అన్యాయం జరగదు. యిక్కడ ఉన్నటువంటి వెనుకబడిన తనాన్ని దూరం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఒకవేళ తెలంగాణా కనుక ఆంధ్రలో కలిస్తే అన్యాయం జరగదనేటటువంటి తీర్మానం ఏకగ్రీవంగా ఆరోజు ఆమోదించడం జరిగింది. అంతేకాదు మళ్ళీ అంటే 1956 ఫిబ్రవరిలో శ్రీ సంజీవరెడ్డిగారు తరఫున మళ్ళీ ఒక ప్రతిపాదన యిదే విధంగా పెట్టినారు. దానిని కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. తరువాత పెద్దమనుష్యులు కూర్చొని ఒక ఒప్పందానికి వచ్చారు. ఒకమాట చెప్పాలి. ఈ ప్రాంతం గురించి మనం డిస్కషన్‌కు తీసుకొంటే ఇతర ప్రాంతాలవారు అటు రాయలసీమ ఇటు ఆంధ్ర ప్రాంతాలవారు తమ ప్రాంతాలను గురించి కూడా డిస్కషన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారనే వాతావరణం కనబడుతోంది. దాని అర్థం ఏమిటంటే ఈ సమస్యను నీరు కార్చేలా ఈ సమస్యకు ప్రమాదంలేకుండా చేయాలనేటటువంటి ఉద్దేశ్యం మాత్రం అవుతుంది. ఈ ప్రాంతానికి జరిగేటటువంటి అన్యాయాన్ని గమనించి సక్రమంగా నిర్ణయం తీసుకొనే అభిప్రాయం మాత్రం లేనట్లుగా కనబడుతున్నది. అది కాకుండా కేవలం తెలంగాణా ప్రాంతాన్ని గురించే చర్చించడానికి తమరు అవకాశం కల్పించాలని సవినయంగా కోరుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):— అధ్యక్షా! తెలంగాణా రాష్ట్రంలో నాటినుంచి నేటివరకు కూడా1956 సంవత్సరంనుంచి నేటివరకు కూడా ఇంబాలెన్సెస్ వస్తున్నమాట సత్యదూరంకాదు. 1970 ఆ రోజు భార్గవా కమీషన్‌వేసి అప్పటివరకు అంటే రాష్ట్ర బడ్జెట్టులో 100 కోట్ల రూపాయలు ఉన్నప్పుడు తెలంగాణాకు 64 కోట్ల రూపాయలు ఇంబాలెన్సెస్ జరిగింది, అన్యాయం జరిగింది అని కూడా కమీషన్ నిర్ధారణ చేయడం జరిగింది. 1970–92 దాదాపు 22 సంవత్సరాలలో రెండు వేల కోట్ల రూపాయలు ఇంబాలెన్సెస్ జరిగింది అనేది ఉన్నటువంటి లెక్కల ప్రకారం. కాబట్టి నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను ఈ సమస్యను పరిష్కారం చేయమని. 1970–92 మధ్యకాలంలో ఈ బడ్జెట్టు ఎలోకేషన్‌లో అన్యాయం జరిగింది అనేమాట వాస్తవం కూడా లెక్కల ద్వారా యివ్వాలనేది. రెండవది తెలంగాణాలో శ్రీశైలం ఎడమ కాలవకు మరి మేము 1983లో ప్రారంభించి 50 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కెనాల్సు త్రవ్వితే యింతవరకు......

నేను మీదృష్టికి తీసుకువస్తున్నాను నల్గొండజిల్లానుంచి రెండు వేలమంది కాలినడకన హైదరాబాదుకు 100 కిలో మీటర్లు నడిచివచ్చి వివిధ ఆఫీసర్లకు మెమోరాండం యిచ్చినటు వంటి సంఘటనను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. నల్గొండ జిల్లా ప్రజలకు ఈ అన్యాయం జరుగుతున్నది ఈ ప్రాజెక్టులకు బడ్జెటు ఎలొకేషన్సులోకూడా సవతి తల్లిప్రేమ చూపిస్తున్నారు కాగా శ్రీశైలం ఎడమ కాలువకాని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకాని హైదరాబాదు పట్టణంలో కాని, మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ సీట్లలోకాని ఇండస్ట్రిలైజేషన్‌లో అన్ని స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయి అన్నిటిని సక్రమంగా ఒక రిపోర్టును ముందుగా తయారుచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను డిస్కషన్‌కు యిచ్చేముందు ప్రిలిమినరీగా ఒక రిపోర్టు తయారుచేసి ఇది జరిగింది అనేటటువంటి సమాధానం చెప్పి పరిస్థితులలో ప్రభుత్వం ఉంటే న్యాయం జరుగుతుంది తెలంగాణాలో చాలామంది పెద్దలు ఉన్నారు తెలంగాణా మంత్రులు ఉన్నారు తెలంగాణాకొరకు వీరోచితంగా పోరాడిన నాయకులు ఉండి పెద్ద పెద్ద స్టేటుమెంటులు యిచ్చారు కాబట్టి దయచేసి మీరు అధ్యక్షా! అధ్యక్షా, దయచేసి మీరు ముఖ్యంగా గవర్నమెంటుకు డైరక్షను ఇచ్చి రిపోర్టుతో వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను 10 10

ఉ

شری محمد امان اللہ خان :۔ جناب اسپیکر صاحب۔ یہ بڑی بدبختی کی بات ہے کہ تلنگانہ کے لوگ بہت ہی کمزور ہیں۔ مطالبات کو منوانے کیلئے کوئی مظاہرہ نہیں کر رہے ہیں۔ ۱۹۵۲ء میں طلباء نے احتجاج کئے تھے کیونکہ اسوقت بھی تلنگانہ کے ساتھ ناانصافیاں ہورہی تھیں۔ اسوقت طلباء نے آندھرا واپس جاؤ کا نعرہ دیئے تھے۔ ۱۹۵۶ء میں زبان کی بنیاد پر ایک اسٹیٹ بنانے کیلئے آندھرا پردیش بنایا گیا۔ آندھرا کے ساتھ تلنگانہ کو ملایا گیا۔ اس وقت ہم کو شک تھا کہ آندھرا والے اور رائلسیما والے تلنگانہ کے ساتھ ناانصافی کرینگے۔ اسوقت چھ نکاتی فارمولہ بنایا گیا تھا۔ اسوقت ڈاکٹر ایم چنا ریڈی صاحب بھی کمیٹی کے ایک رکن تھے۔ ۱۹۵۶ء سے آج کی تاریخ تک تلنگانہ سے کتنی ناانصافیاں ہورہی ہیں۔ ۱۹۵۶ء سے آج کی تاریخ تک تلنگانہ کے تعلق سے ایک وھائیٹ پیپر شائع کرنا چاہیئے۔ ۱۹۵۶ء سے تلنگانہ کے کتنے پراجکٹ گورنمنٹ کے پاس پنڈنگ ہیں۔ کتنے کالجس آندھرا میں اور کتنے کالجس تلنگانہ میں ہیں۔ حیدرآباد سٹی کو فری زون بنا دیا گیا ہے۔ یہاں پر ہر جگہ کا آدمی آکر رہتا ہے۔ سٹی میں کتنی جائیدادوں پر آندھرا کے لوگ ہیں اور کتنے لوگ تلنگانہ کے ہیں۔ یہ مسئلہ بہت ہی اہم ہے اس پر بات کرنیکا موقع دیں۔

مسٹر اسپیکر :۔ مسائل تو بہت ہیں لیکن وقت آنے پر آپ بات کیجئے۔

شری محمد امان اللہ خان :۔ شہر حیدرآباد میں پہلے لوگ تقریباً ۵ یا ۱۰ لاکھ تھے لیکن آج ۴۰ لاکھ کی آبادی ہوگئی ہے۔ سارے کے سارے شہر حیدرآباد میں آندھرا کے لوگ آکر بس گئے ہیں۔ یہ ایک برننگ مسئلہ بنا ہوا ہے۔

مسٹر اسپیکر :۔ بحث کیلئے وقت ضرور دونگا۔

شری محمد امان اللہ خان :۔ پینے کے پانی کا مسئلہ ہے۔ پانی شہر حیدرآباد کو کرشنا سے لانا یا گوداوری سے لانا چاہیئے۔ ایسے کئی مسائل ہیں۔

مسٹر اسپیکر :۔ آپ ایک منٹ تشریف رکھیئے۔

شری محمد امان اللہ خان :۔ پینے کے پانی کے تعلق سے گورنمنٹ بالکل خاموش ہے۔

مسٹر اسپیکر :۔ اگر آپ ایسا کرینگے تو میں ایوان کی کارروائی کیسا چلا سکتا ہوں ۔

شری محمد امان اللہ خان :۔ ہماری تحریک التواء کو آپ نا منظور کردیا ہے ۔ میں آپ سے گذارش کرتا ہوں کہ تلنگانہ کے ساتھ جو ناانصافیاں ہورہی ہیں اس پر بات کرنے کیلئے آج ہی دو گھنٹہ کا وقت تعین کریں ۔

مسٹر اسپیکر :۔ میں آپ سے گذارش کرتا ہوں کہ آپ اپنی سیٹ پر تشریف رکھیئے ۔

شری محمد امان اللہ خان :۔ تلنگانہ کے تعلق سے ایک وھائیٹ پیپر جاری کریں ۔

శ్రీ ఎమ్. ఓంకార్:- అధ్యక్షా, ప్రాంతీయ విభేదాలు రాకూడదు. మన రాష్ట్ర సమైక్యత పరిరక్షించబడాలి. ఆ ఉద్దేశంతోనే ఉన్నాము. దానికోసం అభిలషిస్తూ, దానికోసం పోరాడుతూ ఉన్నాము. ఇంతవరకు సమైక్య ఆంధ్రప్రదేశ్‌కోసం తప్ప మరేమీకాదు. కాని అన్యాయాలు జరుగుతున్నాయనేది స్పష్టం. అడగనిదే అమ్మ కూడా పెట్టదు అనేది ఒక సామెత. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 300 కోట్ల రూపాయలు పెట్టుబడి కేటాయించి 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసారు. తెలుగుగంగ ప్రాజెక్టుకు 115 కోట్లు కేటాయించి 275 కోట్లు ఖర్చు చేసారు. గోదావరి బ్యారేజ్‌కు 15 కోట్లు కేటాయించి 64 కోట్లు ఖర్చు చేసారు. శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు 300 కోట్లు పెట్టుబడిగా కేటాయించి 200 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఇది ఏరకంగా చూసేవారికి సమర్థనీయం అవుతుంది. అట్లాగే శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు బడ్జెటు ఎస్టిమేట్సులో 65 కోట్లుపెట్టి 47 కోట్లు రివైజు ఎస్టిమేట్సు చేసారు. 65 కోట్ల నుంచి 47 కోట్లకు తగ్గించారు. తెలుగుగంగకు 55 కోట్లు పెట్టి 55 కోట్లుపెట్టి 68 కోట్లకు పెంచారు. సోమశిలకు 8 కోట్ల 13 లక్షల రూపాయలు పెట్టి దానిని 13 కోట్ల 10 లక్షల రూపాయలు చేసారు. ఇంత గ్వేరింగుగా ఉంది కనుక మీరు అన్నట్లు ఈవేళ బి.ఎ.సి. ఉంది కనుక దానిలో సఫిషియంటు టైం నిర్ణయించి వెంటనే ప్రభుత్వం వైట్ పేపరుతో ముందుకు రావాలి.

శ్రీ ఎమ్. నరసింహులు (ఆలేరు):- అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఏవిధంగా అన్యాయం జరిగిందనే విషయాన్ని ఇటు సభ దృష్టికి అటు ప్రజల దృష్టికి తీసుకొని రావాలని ఉద్దేశంతో అన్ని పార్టీల శాసనసభ్యులు ఒక వేదికమీదకు రావడమనేది చరిత్రాత్మకమైన విషయం. జరిగిన అన్యాయం గురించి ముఖ్యమంత్రిగారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. దానిని గురించి చర్చించడానికి సమయాన్ని కేటాయించమని తమ దృష్టికి సభలో తీసుకొని రావడం జరిగింది. ఇంకా దానిమీద మేము ఆలోచిస్తాము అనే దానికంటే ఏ రోజున సమయం కేటాయిస్తున్నారు అనే విషయం తమరు క్లియర్‌గా చెప్పగలిగితే ఆ రోజున చర్చ చేసుకొనడానికి అవకాశం ఉంటుంది. దీని విషయంలో చర్చిస్తే తెలంగాణాకు ఎంత అన్యాయం జరిగిందనే విషయం తెలుస్తుంది. సమయం కేటాయించాలని ఈ సందర్భంలో మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- అధ్యక్షా, తమతమ ప్రాంతాలలోని అభివృద్ధిగురించి మాట్లాడటం తప్పుకాదు. జరిగిన అన్యాయాల గురించి కూడా మీ దృష్టికి తీసుకొని రావడం

జరిగింది· ఈ సందర్భంగా తెలంగాణా జిల్లాలతోబాటు హైదరాబాద్, సికింద్రాబాద్ – జంట నగరాలకు గత 25 సంవత్సరాలుగా అన్యాయాన్ని మీ దృష్టికి తీసుకొని రాకతప్పదు· మీకు తెలుసు· హైదరాబాద్, సికింద్రాబాదు – జంటనగరాల జనాభా 5 లక్షలనుంచి సుమారుగా 40 లక్షలకు పెరిగింది· రోడ్లు వెడల్పు చేసుకొనడానికి కాని డ్రయినేజి వ్యవస్థ బాగు చేసుకొనడానికి కాని త్రాగే నీరు వనకూర్చుకొనడానికి కాని ఇక్కడ ఎన్నిసార్లు మాట్లాడినా ప్రయోజనంలేకుండా ఉన్నది· స్పీకరుగారు కూడా ఎక్కువకాలం హైదరాబాద్‌లో ఉంటారు· ఇక్కడున్నటువంటి శాసనసభ్యులందరూ హైదరాబాద్‌లో ఉంటారు· వారి కుటుంబాలన్నీ ఇక్కడ ఉన్నాయి· అన్ని ప్రాంతాలకు చెందినవారు ఇక్కడ ఉన్నారు· ఇది జంటనగరాల సమస్య· ప్రధానంగా త్రాగే నీటి సమస్య· గత బడ్జెటులో ఈ ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు ముష్టిగా ఇచ్చింది· ఆ 10 కోట్ల రూపాయలలో 10 పైసలు కూడా కృష్ణా జలాలు తీసుకొని రావడానికి ఖర్చుపెట్టలేదు· జంటనగరాలకు గత 25 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతున్నది· మంచినీళ్లు లేక బోర్లు వేసుకొని కుళ్లు నీళ్లు త్రాగుతున్నాము· ఈ సమస్య తీవ్రతను గుర్తించాలి· తెలంగాణాలో ఉన్నటువంటి 10·20 జిల్లాలతోపాటుగా హైదరాబాదు నగరానికి ప్రత్యేకంగా ప్రతిసంవత్సరము బడ్జెట్ ఉ· కేటాయించి రోడ్లు వెడల్పువేసే విషయాంలోను, మంచినీటి సమస్య తీవ్రతను తగ్గించడానికి ఆ నిధులు ఖర్చు చేయాలని, దీనిమీద చర్చగురించి ఒక రోజు శాసనసభ్యులకు అవకాశం యివ్వాలని కోరుతున్నాను·

శ్రీ యన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):– అధ్యక్షా, తెలంగాణాకు అన్నిరంగాలలో అన్యాయం జరుగుతున్నదనే విషయంలో ఏ రకమైన సందేహంలేదు· తెలంగాణాగురించి మాట్లాడేటప్పుడు శాంతిభద్రతల తీవ్రతను అందరూ గమనించాలి· ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో ఎంతో వెనుకబడి ఉంది· తెలంగాణాతోపాటుగా రాయలసీమ, ఉత్తరాంధ్రకూడా వెనుకబడి ఉన్నదనే మాట వాస్తవము· తెలంగాణా విషయంలో ప్రత్యేక పరిస్థితులలో వెనువెంటనే ప్రభుత్వం బాధ్యతతో శ్వేత పత్రాన్ని అందించి మొత్తం ఈ సమస్యను అంతా చర్చించి వెంటనే పరిష్కారం చేయాలి· ఈనాడు తెలంగాణాలో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి· ఆదరాబాదరాగా – ఈ రోజున కాకపోయినా రేపు అయినా తెలంగాణా గురించి చర్చకు అనుమతి యిచ్చి చర్చించాలి అని కోరుతున్నాను·

శ్రీ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, వేరే ప్రాంతమునుంచి వచ్చి యిక్కడనుంచి యం·యల్·ఏ·లు అయినవారు తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతూ ఉంటే బాధపడుతున్నారు· స్పీకరుగా మీరుకాక ముందు అధ్యక్షా, మీరు కూడా ఎలుగెత్తి చాటి చెప్పేవారు· అందుకు తమకు ధన్యవాదాలు· అధ్యక్షా, మీకు అక్కడ ఎంబ్రేసింగు పొజిషనుఉంటే ఎవరినైనా అక్కడ తాత్కాలిక స్పీకరుగా పెట్టి ఈ చర్చకు అవకాశం కల్పించాలి· తెలంగాణా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం అయిన తరువాత కాలనేలాగ, సత్రములాగ మారిందనే విషయం తమరందరికి తెలుసు· విద్యారంగము, వైద్య రంగము, వ్యవసాయక రంగము, అన్ని రంగాలలో కూడా ఈ విధముగానే అన్యాయానికి గురి అయినాయి· ప్రతి ముఖ్యమంత్రికూడా వాగ్దానాలు యిచ్చి, ఎగ్రిమెంట్లుచేసి, తెలంగాణాకు చట్టాలు చేసి, న్యాయం చేస్తామని చెబుతూ ఫ్లోట్‌చేసి తెలంగాణాకు అన్యాయం చేసేందుకు మిగతా వారికి అవకాశం కల్పించారు· ముల్కీ రూల్సు పేర కొన్ని రోజులు ఉద్యమాలు జరిగినవి· అన్య ప్రాంతాలువారికి అవకాశం యిచ్చారు· మిగతా ప్రాంతాలవారికి అన్యాయం జరిగింది·

హైలెవల్ శక్రటరీనుంచి యం.ఆర్.ఒ.దాకా యిదే అన్యాయం జరుగుతున్నది. సూపర్ వైజర్సును కూడా వేరే ప్రాంతాలనుంచి తీసుకుని వచ్చారు. ఆఖరికి కృష్ణా పుష్కరాల విషయంలోకూడా తెలంగాణావారికి అన్యాయం జరుగుతున్నది. వేరే వారిని తీసుకుని వస్తున్నారు. ఎంసెట్ విసయంలోకూడా తెలంగాణా విషయంలో అన్యాయం జరుగుతున్నది. ప్రతి విషయంలో కూడా తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నది. జానారెడ్డిగారు తెలంగాణా ఫోరము విషయంలో - వారు ఒక సబ్జెక్టు తయారు చేశారు. అంకెలతోసహా వారిదగ్గర అన్ని వివరాలు ఉన్నవి. యివన్నీ కూడా ముఖ్యమైన విషయాలే. ఈ సభను ఎడ్జర్న్‌చేసి సత్వరంగా యీనాడే యిప్పుడే యిక్కడే చర్చకు తీసుకోవాలి. లేకపోతే యింకొక అభిప్రాయం ఏర్పడుతుంది. తెలంగాణా జిల్లాలకు ఏ విధంగా అన్యాయం జరిగింది వివరించడానికి అవకాశం వెంటనే కల్పించాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

డా. ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):- రెండు గంటలు కాదు, మూడు గంటలు చర్చ అనేది సమస్యకాదు. ఒక రోజు చర్చ దీనిమీద అసెంబ్లీలో చేయాలి. డెవలప్‌మెంట్ ఏమీ జరిగిందీ చేయాలి. చర్చ చేసేటప్పుడు హైదరాబాదు, సికిందరాబాదు నగరాలు మినహాయించి, వీటిని కాస్మోపొలిటిన్ సిటీస్‌గా ట్రీట్‌చేసి, వీటిని మినహాయించి తెలంగాణాలోని మిగతా జిల్లాలగురించి చర్చించేందుకు అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఉదయం జరిగిన దానికి క్షమించాలి. ముద్దు కృష్ణమ నాయుడుగారితోను, రఘుమారెడ్డిగారితోను అసెంబ్లీ స్పార్టుకాకుండా మాట్లాడడం జరిగింది. డిసిప్లీన్‌తో నడవాలనే ఉద్దేశ్యంతో ఆ విధముగా చేశాను. ఏదైనా పదజాలము తప్పుగా వాడితే - నా రిగ్రెట్స్ తెలుపుకుంటున్నాను.

మిష్టర్ స్పీకర్:- థాంక్యూ.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి.రామారావు (హిందూపూరు):- పవిత్రమైన విధానసభలో అన్ని ప్రాంతాలవారు ఉన్నారు. అందరికి న్యాయం కలగచేయడం అందరి ధర్మం. రాష్ట్రంయొక్క సమైక్యత, సమగ్రత కాపాడబడాలి. అందరూ సహృద్భావంతో సోదర భావంతో వ్యవహరించవలసిన అవసరం ఉందని వేరుగా చెప్పనక్కరలేదు. గతము నెమరు వేసుకుంటే ప్రాంతీయ విద్వేషాలవల్ల రాష్ట్రము ఎంత దెబ్బతిన్నదో ఒకసారి గమనించ వలసిందిగా సభ్యులకు మనవి చేస్తున్నాను. అన్ని ఆప్రాంతాలలోను సమగ్రమైన అభివృద్ధి సరియైన పద్ధతిలో న్యాయంగా జరగాలనేది మన అందరికి ఉంది. వాటరు డిస్‌ప్యూట్ విషయంలో తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు కావేరి జలాల విషయంలో డిస్‌ప్యూట్ వచ్చింది. ప్రధానమంత్రి వాకచక్యంగా వ్యవహరించి తమిళనాడుకు నీరు అందించారు న్యాయంగా. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక - ఎన్ని అడ్డంకులు వచ్చినా- సమగ్రమైన విధానం అవలంబించి రాయలసీమకు తెలుగుగంగ, శ్రీశైలం ఎడమకాలువ, జూరాల ప్రాజెక్టు, భీమా ప్రాజెక్టు, హంద్రి, నగరి, పులిచింతల మొదలైనని నిర్ణయించి ప్రారంభించడం జరిగింది. బచావత్ ఎవార్డు ప్రకారం చేశాము. గట్టిగా చేయాలి. రెండు

దశలలో జంటనగరాలకు త్రాగేనీరు సరఫరా చేయాలని నిర్ణయము చేశాము· అసలు బేస్ ఏమిటి? అందరు సర్వజ్ఞులు ఆలోచించాలి· కృష్ణా వాటరు మీద డిస్ప్యూట్‌మీద ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం స్వీకరించింది· ఆనాడు ఆ ప్రభుత్వం ఆ కార్యక్రమాలు ఆ విధంగా సాగించింది· ప్రధానమంత్రిగారు కలగచేసుకోవాలి· ప్రధానమంత్రి కావేరి జలాల విషయంలో కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు డిస్ప్యూట్ వస్తే కలగచేసుకుని సరియైన విజ్ఞతతో వ్యవహరించారు· అదే విధంగా కృష్ణా వాటరు డిస్ప్యూట్ వచ్చినప్పుడు కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల మధ్యన డిస్ప్యూట్ వచ్చింది· 320 టి·యం·సి· వాటరు సముద్రములోనికి వృధాగా పోకుండా వాడుకోవలసిన రైట్స్ ఆంధ్రప్రదేశ్‌కు ఉన్నాయి· ఆ రైట్స్ ప్రకారం తెలుగుదేశం ప్రభుత్వం వ్యవహరించడం జరిగింది· నిర్ణయించడం జరిగింది· రాష్ట్రానికి న్యాయం జరగాలి· 2000 సంవత్సరములోపల అమలు చేసుకొనకపోతే రాష్ట్రం భ్రష్టుపడుతుందని మనవి చేస్తున్నాను· దీని విషయంలో అందరూ కేంద్రప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చి మనకు న్యాయం జరిగేలాగ చూడాలని సర్వజ్ఞులకు విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు, ఎన్·టి· రామా 1c రావుగారు ఆంధ్రరాష్ట్ర సమైక్యతగురించి, కేంద్ర ప్రభుత్వముగురించి చెప్పారు· ఈ ఉ ప్రయత్నంగా, మా పార్టీపరంగాను, మిగతావారు అందరు సభ్యులు మొదటినాడే అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు· ఆ అడ్జర్నమెంట్ మోషన్, మిగతా సబ్జెక్టు అన్నీ అడ్జర్న్‌చేసి, చర్చిద్దామని అన్నాము· ఈ కృష్ణా జలాలగురించి చర్చకు వచ్చింది· కృష్ణా జలాలు, బచావత్ ఇవన్నీ విడిచిపెట్టండి· దుర్భిక్ష ప్రాంతమైన మహబూబ్‌నగర్‌గానీ, హైదరాబాదు, రంగారెడ్డి ప్రాంతాలను విడిచి, మోస్ట్‌లీ కృష్ణా క్యాచ్‌మెంట్ ఏరియా తెలంగాణాలోవుంది· క్యాచ్‌మెంట్ ఏరియాకు కరెస్పాండెంటుగా ఇక్కడ నీరు ఉపయోగించాలనేది జాతీయంగా, అంతర్జాతీయంగా తెలంగాణా ప్రజలకు సంక్రమించిన హక్కు· ఆ హక్కును కాలరాచి, దాన్ని వాడుతున్నారంటే బచావత్ అవార్డునో, లేకపోతే మరేదో ఈ సందర్భంగా మాట్లాడడం సమంజసంకాదు· కృష్ణా జలాలు మహబూబ్‌నగర్ జిల్లాలో భీమా కానీ, జూరాల కానీ 17·5 టి·ఎం·సి· నీరు ఎక్కడుంది? ఎక్కడకు పోయింది· ఆ నీరంతా ఇన్ని సంవత్సరాల నుండి?

(ఇంటరప్షన్స్)

జూరాల కానీ, భీమాకానీ, మిగతా మహబూబ్‌నగర్‌లో కృష్ణా జలాలను హార్షనుండి తీసుకొని వచ్చి, కొల్లాపురం మండలంలో మహబూబ్‌నగర్ జిల్లాలో కేవలం కృష్ణా బ్యాక్ వాటరును తీసుకొని వచ్చి, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొల్లాపురం తీసుకొని వచ్చి, అక్కడ నుండ త్రాగునీరు కానీ, సింగోటం ట్యాంకులో పెట్టి, 20 గ్రామాలకు నీరు అందించే కార్యక్రమాన్ని మూలబెట్టి, ఇన్వెస్టిగేషన్ కూడా జరపలేదు· ఈ దౌర్భాగ్యమైన వ్యవస్థ, మన అధికారులు కేర్ చేయడమేలేదు· ఇది సీరియస్ మ్యాటర్ కాదా? బి·జె·పి· పక్ష నాయకుడిగా నేను మాట్లాడుతున్నాను······

(ఇంటరప్షన్స్)

నేను మాట్లాడిన తరువాత వారిని మాట్లాడమనండి. ఏమైనా పాయింటాఫ్ ఆర్డర్ వుంటే చెప్పమనండి. నేను కాంట్రడిక్టరీగా ఏమీ మాట్లాడడంలేదు ఈనాడు దయచేసి, మిగతా కార్యక్రమాలను ప్రక్కకుపెట్టి. తెలంగాణా సమస్యమీద చర్చకు తీసుకోండి. జానారెడ్డిగారు చర్చను ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. నల్గొండ జిల్లానుండి శ్రీశైలం ప్రాజెక్టు కోసము కాలినడకన వందలాది మంది స్త్రీలు, పురుషులు, ముసల ముతకవస్తే, నగరంలోకి రానియ్యకుండా అడ్డుకొన్నారు. నల్గొండ జిల్లా ప్రజలకు అన్యాయం జరుగు మన్నదని శ్రీశైలం ఎడమకాలువ కావడంలేదని వాళ్ళందరూ ఆందోళనతో వచ్చారు. వాళ్ళు వచ్చే ముందు కుక్కలను, పశువులను తీసుకొని వచ్చారు, మా బాధలను చూడమని వచ్చారు. జంటనగిరాలలోకి రాకుండా చేయడం ఎంత దారుణమో మీరే ఆలోచన చేయండి. వాళ్ళు అన్నిరోజులు నడిచివస్తే వాళ్ళను అవమానసరచే విధంగా చేశారు. ఇది మంచిదేనా? శాసనసభ ఎన్నోసారులు చర్చ చేసింది. బడ్జెటు కేటాయింపు చేశారు. ఖర్చు చేయలేదు. కనుక, దీనిపై వెంటనే చర్చకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్:- మీ పాయింటాఫ్ ఆర్డరు ఏమిటో చెప్పండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు.- వెనుకబడిన ప్రాంతాలు ఎక్కడున్నా బాగు చేయవలసినదే. తెలంగాణా గురించి మాట్లాడాలని అన్నా, మేము మాట్లాడుతాము. మీరు సమయం కేటాయించకుండా జీరో అవర్‌లో తతిమ్మా సభ్యులయొక్క హక్కును *** మంచిది కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి - పాయింటాఫ్ ఆర్డర్. మేము వారి హక్కులను హరించే ప్రయత్నం చేయలేదు మీరు డిసలౌ చేసినా, ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏదయితే వుందో దానిపైన ఈ సభలో ఎప్పుడు చర్చ జరుగుతుందనే ఎదురుచూస్తున్నాము. యింకొక విషయం పాయింటాఫ్ ఆర్డరుగురించి చెప్పాలి....

(ఇంటరప్షన్స్)

మాకు బోడేపూడి గారంటే చాలా గౌరవము. పెద్ద మనిషి అన్ని విధాలావారు పెద్దవారు. వారికి నాకు అరమరికలు లేవు. వెనుకబడిన ఆంధ్రప్రాంతములోవున్న అన్నిప్రాంతాల గురించి మాట్లాడాలని అంటున్నారు. దానిలో నాకేమీ అభ్యంతరంలేదు. ఈ సభను కోరుతున్నది ఏమిటంటే, మాకిచ్చిన హామీలు, ఒప్పందాలు, అవకతవకల గురించి మాట్లాడాలని అంటున్నాము. దానిపైన చర్చ కావలెను. మేము ఏ ప్రాంతమైన చర్చవద్దని అనడం లేదు. సమగ్రమైన చర్చ కావలెనని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరినీ ఎలా చేయడంలేదు.

*** Expunged by the Chair.

శ్రీ బి. వెంకటేశ్వరరావు – నా అభిప్రాయాన్ని అపార్థం చేసుకొన్నారు. నేను కోరిందల్లా మీరు ప్రత్యేకమైన టైం దీనికి కేటాయించమని అడిగాము. తెలంగాణా వెనుకబడిన ప్రాంతము. నేను కాదని అనటంలేదు. నామాటకు అపార్థం కల్పించవద్దు.

شری محمد امان اللہ خان :۔ تلنگانہ کے ساتھ ۱۹۵۶ء سے آج کی تاریخ تک کئی ناانصافیاں ہوئی ہیں۔ اس تعلق سے ایک وہائیٹ پیپر جاری کرنا چاہیئے ۔ ہماری تحریک التواء کو آپ نے نامنظور کردیا ہے۔ آندھرا پردیش بناتے وقت ایک شریفانہ معاہدہ ہوا تھا اور چھ نکاتی فارمولہ بنایا گیا تھا اس پر کوئی عمل نہیں ہو رہا ہے۔ تلنگانہ سے تعلق رکھنے والے کئی ایگزیکٹیو انجینئرس ہیں سروس میں سینیئرس ہونے کے باوجود انہیں پروموشن نہیں دیا جارہا ہے اور ان سے کئی جونیئرس کو پروموشن دیا جارہا ہے ۔ ابھی کئی ناانصافیاں ہورہی ہیں ۔

مسٹر اسپیکر :۔ میں آپ کو وقت دونگا پہلے آپ بیٹھ جائیے ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ آپ بحث کیلئے تحریک التواء کو منظور کریں ۔

مسٹر اسپیکر :۔ تلنگانہ کے ساتھ انصاف کرنے والے ہیں ۔

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, ఈ రాష్ట్రములో ఏ 10. ప్రభుత్వం అధికారంలో ఉన్న సరే తప్పకుండా వెనుకబడినటువంటి ప్రాంతాలు అభివృద్ధి ఉ. చేయవలసినటువంటి నైతిక బాధ్యత ఉంది. నేను కమిటీలకు ఛైర్మన్‌గా చాల ప్రాంతాలు తెలంగాణాలో తిరిగాను. సభ్యుల ఆందోళనతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. అందులో ఏమీ సందేహంలేదు. అయితే ఒక తెలంగాణాకి మీరు చర్చలో ఒక రోజు అవకాశం ఇవ్వండి దానికి మాకు ఎట్టి అభ్యంతరంలేదు కాని అదే విధంగా ఈ రాష్ట్రంలో అనేకమైనటువంటి ప్రాంతాలు తీవ్రమైనటువంటి వెనుకబడిన తనంతో ఉన్నాయి. ఉదాహరణకి మా ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలు తెలంగాణాకి ఏ విధంగానూ తీసిపోవు వెనుకబడిన తనంలో. కాబట్టి మీరు మాకు కూడ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. మాకు కూడ చర్చలలో ఒక రెండు గంటలు అవకాశం ఇవ్వవలసిందిగా నేను మీకు మనవి చేస్తున్నాను.

కార్మిక, ఉపాధికల్పన శాఖమంత్రి (శ్రీ పి. జనార్ధనరెడ్డి):– అధ్యక్షా, నిన్న రాయలసీమగురించి మాట్లాడినారు, ఈ రోజు తెలంగాణగురించి మాట్లాడుతూ ఉన్నారు. మరి ప్రతిపక్ష నాయకులు ముఖ్యంగా జంటనగరాల మంచినీళ్ళు గురించి చెప్పడం జరిగింది. అధ్యక్షా, వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 7 సంవత్సరాలు ఆందోళన చేయడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఏమిటి సర్ ఇది. అందరికి అవకాశం ఇవ్వండి. మాకు ఎందుకు ఇవ్వరు.

మిష్టర్ స్పీకర్:– మీరు అట్లా డిమాండు చేయడానికి వీలులేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి – అధ్యక్షా, వారు ముఖ్యమంత్రిగా ఉండిరి. మేము ఏడు సంవత్సరాలు మంచినీళ్ళగురించి ఆందోళన చేయడం జరిగింది. కృష్ణ కావలెనా, గోదావరి కావలెనా అని ఆ విషయాన్ని ప్రొలాంగు చేయడం జరిగింది. మరి వారు అక్కంపల్లి దగ్గర ఒక రిజర్వాయరు కట్టాలని శంఖుస్థాపన చేయడం జరిగింది. గత ప్రభుత్వం ఐదైదు లక్షల రూపాయలే కృష్ణానది జలాలకు కేటాయించడం జరిగింది. ఈ ప్రభుత్వం కృష్ణా నదీ జలాలు గురించి జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత పదికోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని మీ ముందు మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం ఏమీ చేయలేదు కృష్ణా నదీజలాల గురించి. ఈ ప్రభుత్వం చేసింది. పది కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. 850 ఎకరాల స్థల సేకరణ చేయడం జరుగుతూ వుంది. మాకు నమ్మకం, విశ్వాసం ఉంది. ఈ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో కృష్ణానది జలాలు జంటనగరాల ప్రజలకు తీసుకు వస్తుంది అని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):– అధ్యక్షా, మన రాష్ట్రంలో మూడు ప్రాంతాలు ఉన్నమాట వాస్తవమే. ఏ ప్రాంతంగురించి అయినా ఆ ప్రాంతం సభ్యులు ఉన్న విషయాలు సభదృష్టికి తీసుకువచ్చి, గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి కృషిచేసి వాటిని తీర్చడానికి ప్రయత్నం చేయడం చాల ముదావహం. గౌరవసభ్యులు నర్సిరెడ్డిగారు తెలంగాణా సమస్యలను గవర్నమెంటు దృష్టికి తేవడానికి, మేము ప్రయత్నిస్తున్నాము. అదే విధంగా ఇతర ప్రాంతంనుంచి, ఆంధ్ర ప్రాంతంనుంచి రాయలసీమ నుంచి సభ్యుల ప్రయత్నాలు చేస్తున్నారుగానీ ఆ ప్రాంత సభ్యులు తెలంగాణా ప్రాంత సమస్యలను *** ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. Sir, it reflects on the character of the Members from Andhra and the Rayalaseema. కాబట్టి వారు తెలుసుకుని విత్‌డ్రా అయినా చేయమనండి లేదా తమరు అయినా ఎక్స్‌పంజి చేయండి. ఒక సబ్‌మిషన్ అధ్యక్షా, ఏ ప్రాంత సమస్యలు అయినా చెప్పేప్పుడు ఆ ప్రాంతం రాయలసీమ అని గానీ, తెలంగాణా అనిగాని చెప్పకుండా ఇప్పటినుంచి మీరు ఒక ఆదేశం ఇవ్వండి సభ్యులకు ఆ జిల్లాలపేర్లు చెప్పుకుంటూ ఈ జిల్లాలు వెనుకబడి ఉన్నాయి ఈ సమస్యలు తీర్చాలి అని చెప్పాలి అని ఒక ఆదేశం ఇవ్వండి. ఇన్ని సంవత్సరాలు గడిచిన తరువాత కూడా ఇంకా తెలంగాణా, రాయలసీమ అని చెప్పకోవడం అంత సముచితంగా ఉండదు. ప్రాంతీయ అభిమానం రెచ్చగొట్టడం అవుతుంది. జిల్లాల పేర్లు చెప్పుకుని ఫలానా జిల్లాలు అభివృద్ధి చెందడం లేదు అని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే బాగుంటుంది మీరు ఆ విధంగా సభ్యులకు ఆదేశాలు ఇస్తే పాటిస్తే బాగుంటుందని నేను సబ్‌మిట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– చంద్రబాబునాయుడుగారూ తెలంగాణా సమస్యను గురించి డిస్కషన్‌కి పెట్టడమా లేదా అన్న దానిమీద చెప్పండి ఏమైనా చెబితే.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము అనేది ఏమిటంటే, ఇప్పుడు జానార్ధన రెడ్డిగారు మంత్రిగారు మాట్లాడారు. ఎందుకంటే తెలుగుదేశం ప్రభుత్వం ఆరున్నర సంవత్సరాలలో – ఎన్.టి.రామారావుగారు మూడు ప్రాంతాలనుంచి కంటెస్టు చేశారు. దూరదృష్టితో కంటెస్టు చేశారు. కంటెస్టు చేయడమే కాదు ఆరున్నర సంవత్సరాలలో ఎప్పుడూ ఏ మెంబరూ కూడ తెలంగాణా వారు ఈ సమస్య ఉంది అని చెప్పి ఎప్పుడూ చెప్పలేదు. ఆ విధంగా బాలెన్సు చేశారు.***

---

*** Expunged as ordered by the Chair.

మిష్టర్ స్పీకర్ – అది అవసరం లేదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– కామెంటు చేయడంలేదు, వినండి సర్·

మిష్టర్ స్పీకర్.– అది రికార్డుకి పోకూడదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఇందాక మంత్రిగారు మాట్లాడుతూ, ఎప్పుడు సర్ హైదరాబాదుకి వాటర శాన్‌క్షన్ అయింది? అక్కంపల్లి రిజర్వాయరు వాటర్ తేవాలి అంటే తెలంగాణా ముఖ్యమంత్రి వచ్చినప్పుడే మళ్లీ గోదావరి నుంచి తేవాలా ఎక్కడనుంచి తేవాలి అని ఆలోచించి పోట్సుపోన్ చేసిన తరువాత మళ్ళ జనార్ధనరెడ్డిగారు వచ్చిన తరువాత మొదటికి వచ్చింది· మళ్ళా అక్కంపల్లి ఫైనల్మైజు చేశారు· ఈ విధంగా డిలే మీరు చేశారు·

(ఇంటరప్షన్సు)

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– హైదరాబాదులో మంచి నీళ్ళు లేవు· మద్రాసుకి తెలుగుగంగ పేరుతో మంచి నీళ్ళు మద్రాసులో సినిమా ఏక్టరుగా ఉంటూ వారి ఉప్పు తిన్నాను· కాబట్టి వాళ్లకు మంచి నీళ్ళు ఇవ్వాలి అని స్టేటుమెంటు ఇచ్చారు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మీకు ఇంటరెస్టు లేదు —

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– మాకు ఇంటరెస్టు ఉండబట్టే పది కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది· మీరు ఉట్టి మాటలు చెప్పడం తప్ప పని ఏమీ జరగలేదు· రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉండె· ఇప్పుడు 12 కోట్ల రూపాయలు కేటాయించారు·

(ఇంటరప్షన్సు)

మిష్టర్ స్పీకర్:– డిస్కషన్ చేయాలా వద్దా అనే దాని మీద చెప్పండి చంద్రబాబు నాయుడుగారు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు·– తెలంగానా ప్రాంతంలో చాల వెనుక బడిన ప్రాంతాలు ఉన్నాయి· తప్పకుండా డిస్కస్ చేయాలి, న్యాయం జరిపించాలి· అదే మాదిరిగా సర్ —

(ఇంటరప్షన్సు)

శ్రీ కె· జానారెడ్డి:– అధ్యక్షా, అతి ప్రధానమైనటువంటి విషయం· చాల అత్యవసరమైన విషయం· అందరియొక్క క్షేమం కూడ ఆలోచించవలసిన విషయం· ఇలాంటి పరిస్థితులలో ——

మిష్టర్ స్పీకర్:– జానారెడ్డిగారు మీరు మాట్లాడే ముందు నాది ఒకటి వినండి, నేను దీనిమీద సి·ఎం·తో మాట్లాడి ఇస్తాను·

శ్రీ కె. జానారెడ్డి – అధ్యక్షా, ఆ విషయాన్నే నేను చెబుతున్నాను. అధ్యక్షా,
10 50 ఉ. ఉన్న అసమానతలను తొలగించి సమైక్యతను కాపాడడానికి మేము ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం, మెమొరెండం ఇచ్చాం కాని పలు ప్రాంతాల సమస్యలను ప్రస్తావించి పలురకాల భావనలు వెలిబుచ్చడంవల్ల సభ ప్రక్కదారి పట్టే ప్రమాదం వున్నదని నేను విచారపడుతున్నాను అందువల్ల అందరికీ నేను మనవిచేసేది ఏమిటంటే అన్నిచోట్ల కూడా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి ఈ సమస్య అయిపోయిన తరువాత ఇంకో వెనుకబడిన ప్రాంతపు సమస్యను లేవదీసి చర్చించుకొంటే, అది అయిపోయాక మరో వెనుకబడిన ప్రాంతపు సమస్యను లేవదీసి చర్చిస్తే మాకు అభ్యంతరంలేదు. కాని తెలంగాణా వెనుకబడిన ప్రాంతమని ఒప్పుకొంటూనే ఇతర ప్రాంతాలలోని వెనుకబడిన ప్రాంతాలగురించి మాట్లాడ మంటే దానికి వేరే విధంగా అర్థంచేసుకోవలసి వస్తుంది. అందువల్ల నేను గౌరవ సభ్యులందరికీ మనవిచేసేది ఏమిటంటే దీనిని సమైక్య రాష్ట్రంలో ఉన్న మనందరి సమస్యగా భావించి ఇక్కడి సమస్యను పరిష్కారంచేసి రాష్ట్ర సమైక్యతను కాపాడవలసిన బాధ్యత ఈ సభపైనా, ఈ ప్రభుత్వం పైన ఉంది. అందువల్ల గ్లేరింగ్ సమస్యలుగా వున్న వైద్య, విద్య, అలాగే ఇతర రంగాలలో వెనుకబడిపోయి ఇంతకుముందు అనేక పర్యాయాలు ఈ సమస్య తలెత్తినప్పుడు జరిగిన పెద్దమనుషుల ఒప్పందాలు ఏవిధంగా విఫలమయ్యాయో తెలుసుకోవాలి. విద్యార్థులలో, ఉద్యోగులలో, కార్మికులలోనే కాకుండా అన్ని వర్గాల ప్రజలలో ఫ్రస్ట్రేషన్ ఉంది అందువల్ల రేపు ప్రమాదం సంభవిస్తున్నట్టుగా ఉంది కాబట్టి దీనిని సీరియస్‌గా భావించి సమైక్యతను కాపాడిన ఘనత ఈ సభకు ఉండాలన్న సదుద్దేశంతో మేము మెమొరాండంను సమర్పించాం.

(చప్పట్లు)

అందువల్ల వాస్తవ పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయన్న అంశంమీద ప్రభుత్వం ఒక వైట్ పేపర్‌ను ప్రకటించినట్లయితే, సమానతలు ఉన్నాయా, ఎంతవరకు దగ్గరగా ఉన్నాయి, సమానతలు లేకుంటే ఎందుకు లేవు అన్న విషయాల మీద వైట పేపర్‌ను ప్రకటించి తద్వారా ప్రజలకు తెలియజేసినట్లయితే సభ్యులుగా మేమంతా ఈ విషయాలను చర్చించి ప్రజలకు ఆందోళన కలిగించకుండా ఉండడానికి వీలువుతుంది. అంతేకాదు, అక్కడక్కడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి, వెనుకబాటుతనం ఉంది, అక్కడ అభివృద్ధి అత్యవసరం. అక్కడ కార్యక్రమాలు చేస్తామన్న హామీని ప్రభుత్వం ఇస్తే, ఆ నమ్మకాన్ని ఈ సభకు, ప్రజలకు కల్పిస్తే అది సమైకతకు భంగకరంగా వుండకుండా చేసే వీలువుంది. ఈ సమస్యను కూలం కశంగా, ఓపికతో చర్చించి న్యాయంచేయడానికి తగిన సూచనలు ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఈ సమస్యను శాశ్వితంగా పరిష్కరించి ప్రజలలో మనోబేధాలు లేకుండా చేయాలి, ప్రజలందరినీ ఐక్యపరచాలన్న సుదుద్దేశంతో ప్రభుత్వం తీవ్రాతితీవ్రంగా కృషిచేయవలసిన అవసరం ఉంది ఈ సమస్యపై చర్చించడానికి మీరేదో రెండు గంటల సమయం ఇస్తే దానిగురించి మాట్లాడి, మళ్ళీ ఏదో సమయం దొరికితే మాట్లాడుకుందామనే విధంగా ఇక్కడి ధోరణి ఉందే కాని సీరియస్‌గా ఉన్నట్టు నేను భావించడం లేదు. ప్రభుత్వాన్ని మీరు సీరియస్‌చేశారా, మేము సీరియస్ చేశామా లేక ప్రభుత్వమే సీరియస్ అయిందా అన్నది అర్థంకాని పరిస్థితి ఉంది ఇంతమంది మంత్రులు ఇక్కడ వున్నప్పుడు సీరియస్‌గా ఈ విషయంగురించి ఆలోచనచేసి దీనిగురించి సమయాన్ని కేటాయిస్తున్నాం, ఈ సమస్య పరిష్కారానికి నిర్ణయం తీసుకోబోతున్నాం అని చెప్పే రెస్పాన్సిబిలిటీ వారికి లేదా? డెంటల్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వడం వంటి చిన్న విషయం మీద

మూడు మూడు గంటలు, నాలుగు నాలుగు గంటలు సభ స్టాల్ అవుతే తొమ్మిది జిల్లాలకు సంబంధించిన అతి ముఖ్యమైన సమస్యను చర్చించి సమైక్యతను సాధించే ప్రధాన కృషిలో భాగం పంచుకొనేందుకు ముఖ్యమంత్రిగారు కూడా తప్పకుండా వుండవలసిన అవసరం ఉంది. మూడు రోజులు ఒక అంశంపై ఈ సభను స్టాల్ చేశారు. అతి ముఖ్యమైన సమస్య ఇది కాబట్టి మీకు నేను మనవిచేసేది ఏమిటంటే ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే స్పందించి దీనిపై చర్చించేందుకు తగిన సమయాన్ని కేటాయించి ఆందోళనలేని పరిస్థితిని కల్పిస్తామని ఈ సభద్వారా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వంచే ఈ విషయమై మాకు హామీని ఇప్పించండి. లేనట్లయితే ఈ రోజు వంద మంది సభ్యులు సభను జరక్కుండా చేసే అవకాశం ఉంది.

మిస్టర్ స్పీకర్:- జానారెడ్డిగారూ, మీకు ఇంత అనుభవం ఉండి ఇంకా మాట్లాడితే ఎట్లా? నేను ముఖ్యమంత్రిగారితో చర్చిస్తాను. మీరింకా మాట్లాడుతూనే ఉన్నారు చెప్పినా లాభంలేదు.

శ్రీ కె. జానారెడ్డి:- వేరే సమస్యలను ఇక్కడ చర్చిస్తున్నారు. కేవలం గందరగోళంచేసే వారి సమస్యలనే ఇక్కడ చర్చిస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈనాడు వంద మంది సభ్యులు ఏకధాటిగా లేచి మీకు మెమొరెండం ఇచ్చారు, సభలో ఈ అంశాన్ని లేవనెత్తుతున్నారు. ఇంతమంది సభ్యులు అడుగుతుంటే ప్రభుత్వం దీనిపై స్పందించి చెప్పవలసిన అవసరంలేదా?

మిస్టర్ స్పీకర్:- ఐ విల్ డిస్కస్.

శ్రీ కె. జానారెడ్డి:- మనం ఇద్దరమే ఇక్కడ మాట్లాడుకొంటే సమస్యను ఎవరు పరిష్కారంచేయాలి?

మిస్టర్ స్పీకర్:- చాలామంది డిస్ప్లేల్ చేశారు.

(ఈ సందర్భంలో శ్రీ వి. జగపతిరావుగారు లేచి నిలుచున్నారు)

మిస్టర్ స్పీకర్:- జగపతిరావుగారూ, మీరు లేచినప్పుడల్లా అవకాశం ఇవ్వాలా? సి.ఎం. గారితో మాట్లాడతానన్నాను. ఇలా అయితే I have to adjourn till tomorrow.

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని పిలిపించాలి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- సి.ఎం. గారు రావాలి.

Mr. Speaker:- You cannot claim like that. I don't allow.

(అనేకమంది గౌ. సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నం చేశారు)

మిస్టర్ స్పీకర్:- జగపతిరావుగారూ, ఇదివరదాకా మీరు లేరు, జానారెడ్డిగారు లాస్ట్ స్పీకర్ అంటే వారికి అవకాశం ఇచ్చాను, నేను అందరకీ అవకాశం ఇచ్చాను, అప్పుడు

మీరు లేరు, ఇప్పుడు మీరు వచ్చి మాట్లాడతానంటే "రెడ్డొచ్చి మొదలాడె" అన్నట్టుగా చేయాలా నేను? ఒకసారి అవకాశం పోయాకే మళ్లీ మీరు క్లెయిమ్ చేయకూడదు.

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని పిలిపించి సమయాన్ని కేటాయించి చర్చించాక ఈ సమస్య పరిష్కారానికి నిర్ధిష్టమైన చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా వున్నట్టు ప్రకటించవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో ముఖ్య మంత్రిగారుగానీ, ఆయన తరఫున ఎవరైనా మంత్రిగానీ లేదా మీరుగానీ హామీ ఇచ్చి మమ్ములను శాంతపరచవలసిందని మీకు విజ్ఞప్తిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- జగపతిరావుగారూ, ఎందుకు నిలుచున్నారు? జానారెడ్డిగారు అడిగినదానికి నేను జవాబు చెప్పాలి కదా? అమానుల్లాఖాన్‌గారూ, జానారెడ్డితో మాట్లాడ నివ్వండి.

శ్రీ మహమ్మద్ అమనుల్లాఖాన్:- జగపతిరావుగారికి ఐదు నిమిషాలు ఇవ్వండి.

Mr. Speaker:- I am not going to tell him. When he wanted to speak, why should I tell?

మిస్టర్ స్పీకర్:- జగపతిరావుగారు, మీలో మీకే ఐక్యతలేక సబ్జెక్టు డైవ్యూట్ చేస్తున్నారు. జానారెడ్డిగారికి ఇంకా సమాధానం ఇవ్వనేలేదు. సరే, మాట్లాడతారా, మాట్లాడండి. నేను వద్దు అన్నప్పుడు మాట్లాడతారా, మాట్లాడండి అంటే మాట్లాడరేమిటి? ఇదే మీ హక్కేనా? వాటీజ్ దిస్? అందుకే మీమీద విడిచిపెడితే బాధ్యత వుంటుంది. హక్కుతో పాటు బాధ్యత అవసరమని మీకు తెలుస్తుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మీరు కూడా ఇక్కడ వుంటే అట్లానే మాట్లాడ తారు.

మిస్టర్ స్పీకర్:- నేను మిమల్ని కంట్రోల్ చేయాలి. మిమ్మల్ని కంట్రోల్ చేయాలంటే నాలాంటి వాడే కావలసివస్తుంది. ఏం చేయాలి?

(ఇంటరప్షన్)

11.00 ఉ. సజెషన్ యివ్వాలి....

శ్రీ కె. జానారెడ్డి.- ముఖ్యమంత్రిగారు లేరు కాబట్టి, మీరు తప్పకుండా యీ సమస్యను ఒక రోజు ఎర్పించడానికి ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, సమయం యిస్తే, రేపు ప్రకటిస్తూ మాకు హామీ యివ్వండి లేకపోతే, ఎడర్జన్‌మెంటు మోషన్‌ను ఎలా చేస్తామని హామీ యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పింది అదే. సమయం ఎంతో కేటాయించి చెప్పుతాను. మొదలు మీరు విన లేదు. ఇప్పుడు సమస్య తేలిపోయింది. నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడతానండి. మాట్లాడి చెప్పు అన్నారు.....

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా, ....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- నేను మరొకసారి చెప్పుతున్నాను. శ్రీ జానారెడ్డిగారు మీ స్పోక్స్‌మెన్‌గా మాట్లాడారు. మాట్లాడి డిక్లేర్ చేస్తామన్నారు.

(ఇంటరప్షన్)

రేపు మాకు చెప్పండి అన్నారు. సబ్జెక్టు యీజ్ ఓవర్..... దీని తరువాత సమయం తీసుకుంటే, నేను ఎడ్జర్న్ చేయవలసి వుంటుంది.

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- మీరు యిప్పుడు వచ్చారు - ఇట్ వుడ్ బీకం ప్రిసిడెంటు....

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):- అధ్యక్షా, అయాం రిక్వెస్టింగు యు...

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చుంటె వుంచెది.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- అయాం ఎడ్జర్నింగ్ ది హౌస్ ఫర్ 10 మినిట్స్.

(సభ ఉ. 11.05 ని. లకు వాయిదా పడింది.)

(సభ తిరిగి మధ్యాహ్నం 12-10 గం.లకు సమావేశమైంది. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

## ప్రకటన

**Mr. speaker:-** Notices under rule 304 are postponed. All the papers to be laid on the Table of the House are deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షములో వుంచిన పత్రములు

1. G.O.Rt.No. 945, T.R. & B. (Tr.II) Dept., Dt. 4-8-1990
2. G.O.Rt.No. 946, T.R. & B. (Tr.II) Dept., dt. 4-8-1990
3. G.O.Rt.No. 1027, T.R. & B. (Tr.II) Dept., dt. 28-8-1990
4. G.O.Rt.No. 1132, T.R. & B. (Tr.II) Dept., dt. 6-10-1990
5. G.O.Rt.No. 1148, T.R. &B. (Tr.II) Dept., dt. 9-10-1990
6. G.O.Rt.No. 1172, T.R. & B. (Tr.II) Dept., dt. 15-10-1990
7. G.O.Rt.No. 1191, T.R. & B. (Tr.II) Dept., dt. 22-10-1990
8. G.O.Rt.No. 62, T.R. & B. (Tr.II) Dept., dt. 25-01-1991
9. G.O.Rt.No. 597, T.R. & B. (Tr.II) Dept., dt. 26-06-1991

| | | | | | |
|---|---|---|---|---|---|
| 10. | G.O.Rt.No. 892, | T.R. & B. (Tr.II) | Dept., | dt. | 10-10-1991 |
| 11. | G.O.Rt.No. 920, | T.R. & B. (Tr.II) | Dept., | dt. | 21-10-1991 |
| 12. | G.O.Rt.No. 937, | T.R. & B. (Tr.II) | Dept., | dt. | 25-10-1991 |
| 13. | G.O.Rt.No. 1049, | T.R. & B. (Tr.II) | Dept., | dt. | 04-12-1991 |
| 14. | G.O.Rt.No. 1078, | T.R. & B. (Tr.II) | Dept., | dt. | 16-12-1991 |
| 15. | G.O.Ms.No. 57, | T.R. & B (Tr.II) | Dept., | dt. | 13-03-1992 |

## సభాకార్యక్రమము

Mr. Speaker:- Short discussions, law and order, drought declaration, problems of minorities, Telangana problems, Rayalaseema problems, Andhra Problems all would be discussed later..

(ఇంటరప్షన్స్)

నేను చెప్పడం పూర్తి కాకుండానే రెయిజ్ చేస్తే ఎలా? ఓపికపట్టవలసిందిగా కోరుతున్నాను. జగపతిరావుగారూ, కొంచెం ఆగండి. On 8th I am taking Telangana region issue. నలుగు రోజుల తరువాత రాయలసీమ యిష్యూ, నాలుగు రోజుల తరువాత ఆంధ్ర యిష్యూ తీసుకుంటామని డేట్ ఫిక్స్ చేస్తున్నాను. సోమవారం నుండి గురువారం దాకా ప్రతి రోజూ ఈవినింగ్ సెషన్‌లో బిజినెస్ నడుస్తుంది. టైము కూడా ఫాలో అవుతామని కమిట్‌మెంట్ ఏదయితే అయినారో, ఆ ప్రకారం నడుచుకోవలసిందిగా అందరినీ కోరుతున్నాను. క్వశ్చన్ అవర్, 304 అవన్నీ అయిన తరువాత మిగతావి పూర్తి చేసకుంటూ పోతే, అప్రాప్రియేషన్ బిల్ అయ్యేవరకు అన్నీ పూర్తి అవుతాయి.

శ్రీ యన్.టి. రామారావు:- అధ్యక్షా, వారు సక్రమంగా ఆన్సర్స్ యిచ్చి కోఆపరేట్ చేస్తే మేమూ కోఆపరేట్ చేసాము.

మిస్టర్ స్పీకర్:- బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో అందరూ కోఆపరేట్ చేస్తామని అన్నారు. మీరు లేకపోవడం వల్ల నాకు యిబ్బంది ఏర్పడింది. వాళ్ళందరూ ఒప్పుకున్నారు. Before going to the Budegt speech..... I have given a special permission to mention regarding.... They want to give a petition in the chamber...

(Interruption)

శ్రీ యన్.టి. రామారావు:- అధ్యక్షా, మేమూ చెప్పాలి.

శ్రీ టి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, డేట్ అనౌన్స్ చేస్తే బాగుంటుంది.

Mr. Speaker:- I am going to announce.. After 8th...

జగపతిరావుగారూ, 8 నాడు వద్దంటారా? మరలా ఎందుకు నిలబడ్డారు?

శ్రీ వి. జగపతిరావు:- ఆ విషయం కాదు సార్.

మిస్టర్ స్పీకర్:- రెగ్యులర్ బిజినెస్‌కు రానివ్వండి.

శ్రీ వి. జగపతిరావు - అధ్యక్షా, చొరవ తీసుకొని, వాగ్దానం ప్రకారం 8వ తేదీ నాడు తెలంగాణాకు సంబంధించిన అభివృద్ధి అంశాలపైన చర్చకు అనుమతి యిచ్చినందుకు ధన్యవాదాలు. అధ్యక్షా, చర్చకాదు రెండు నిముషాలు మనవి చేస్తాను ఇది కేవలం అభివృద్ధికి సంబంధించిన అంశం మాత్రమే కాదు. తెలంగాణాకు రావలసిన హక్కుల విషయంలో, హక్కుల పరిరక్షణ జరగాలని, న్యాయబద్ధంగా సమ భాగస్వామ్యం రావలసింది రాలేదని, ఇక్కడికని కేటాయించిన వేలాది కోట్ల రూపాయలు యితర ప్రాంతాలకు తరలించబడ్డాయని తెలియజేస్తున్నాను. అభివృద్ధి ప్రణాళికల విషయంలో రాయలసీమ వారి ఆంకాంక్షలు నాకు తెలుసు. వారు సత్యాగ్రహాలు, సంఘర్షణలు చేసినప్పుడు వారితో కూర్చున్నాము వెనుకబడిన ప్రాంతాల వారి సదస్సు జరిగినప్పుడు వారి పక్షంలో ప్రయత్నం చేశాము. తెలంగాణాకు సంబంధించి, వారి హక్కుల పరిరక్షణ జరగాలని, కేంద్రప్రభుత్వం ద్వారా కానివ్వండి. ఋణాల ద్వారా కానివ్వండి, రాష్ట్రప్రభుత్వం ద్వారా కానివ్వండి, రాష్ట్రప్రభుత్వ ఋణాల ద్వారా కానివ్వండి ఈ ప్రాంతానికి రావలసిన సహాయం దుర్వినియోగం జరిగి యితర ప్రాంతాలకు ఖర్చు చేయబడ్డాయనే విషయం గణాంక వివరాలతో సహా చెప్పడం, మెమోరాండం సమర్పించడం కూడా జరిగింది. ముఖ్యమంత్రిగారు వారం రోజుల్లో చర్చ పెడతామని చెప్పారు. మీరు 8వ తారీకునాటికి పోస్ట్‌పోన్ చేశారు. ఆలశ్యం జరిగినప్పటికీ, దీనికి సంబంధించిన శ్వేతపత్రం, గణాంకవివరాలతో కూడా చెప్పాము కనుక సమర్పించవలసిందిగా ప్రభుత్వాన్ని తమద్వారా కోరుతున్నాను. విదేశీ ఋణాలు, ఉత్పత్తి వనరులు, బడ్జెట్ కేటాయింపులు, వీటన్నింటిలో సమభాగస్వామ్యం కోరుతున్నాము కావలసిన పెట్టుబడి యిప్పటికీ లేదనేది చెబుతున్నాను.

మిస్టర స్పీకర్:- మీరు టైమ్ సక్రమంగా యుటిలైజ్ చేసుకోవడం లేదు. మీరు సౌమ్యంగా వుంటే నాకూ బాగుంటుంది. రేపే కావాలంటే సమాచారం రాదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ———

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ———

మిస్టర్ స్పీకర్:- మీరు క్రియేట్ చేసిందంతా బాగుందా, మీరే చెప్పండి. I will give the date......

శ్రీ వి. జగపతిరావు:- ప్రభుత్వం శ్వేతపత్రం సమర్పించాలి.

మిస్టర్ స్పీకర్:- మీటింగ్‌లో ఒప్పుకున్న దానికి వ్యతిరేకంగా చేయడం ..... ఐ డోంట్ లైక్ యిట్. నేను శ్రీ పి. నాగేశ్వరరావుగారికి పర్మిషన్ యిచ్చాను. నేను పర్మిషన్ యిచ్చిన వారే మాట్లాడాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, రాయలసీమ యిస్యూ గురించి పర్మిషన్ యివ్వవచ్చు కదా.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ———

మిస్టర్ స్పీకర్:- మరలా మీరు అదే యిస్యూ లేవనెత్తుతున్నారు. నాగేశ్వరరావు గారూ మీరు కూర్చోండి. బల్‌రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, నిన్న హోం మినిష్టర్‌గారితో సభలో పోలీస్ హెరాస్‌మెంట్ విషయం మాట్లాడాను. గణేశ్ ఉత్సవాల సందర్భంగా పోలీసులు ఎక్కడ పడితే అక్కడ అరెస్టులు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- మరలా మాట్లాడుతున్నారు. ఒకసారి మాట్లాడారు కదా.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, దీన్ని ఎంతవరకు సహించి వూరుకోవాలి?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, గౌరవముఖ్యమంత్రిగారు లేరు. వారు హామీ యివ్వాలి. ఉదయం ముఖ్యమంత్రిగారు వున్నారు. కొంతసమయం కేటాయిస్తే బాగుంటుందని అడిగితే రోజూ గొడవ చేస్తున్నారనే వ్యాఖ్య వ్యక్తం చేయడం శోచనీయం. మంత్రిగారు కూడా ఎఫెక్టు కావడం జరిగింది. రాయలసీమ విషయంలో గతంలో అసెంబ్లీ సమావేశాల్లో చర్చలు ఏ విధంగా జరిగిందీ అందరికీ తెలుసు. మెంబర్స్‌గా మాట్లాడారు, మైకులు విరిచారు. ప్రభుత్వాన్ని నిందించారు. అధ్యక్షా, మీకూ తెలుసు. ఈనాడు రాయలసీమ విషయంలో ఒక్కపని జరగడంలేదు. తెలుగుగంగ కానివ్వండి, గాలేరు నగరి కానివ్వండి, ఏవీ పట్టించుకోవడం లేదు. 1983 కి ముందు బడ్జెట్ ఎలకేషన్ ఎంత? 1984 నుండి బడ్జెట్ ఎలోకేషన్ ఎంత? పర్సెంటేజ్ ఎప్పుడు ఎంత తగ్గింది? ఎగ్రికల్చర్ విషయంలో, యిరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో, ఎడ్యుకేషన్ విషయంలో, పవర్ విషయంలో, తదితర విషయాల్లో ప్రభుత్వం శ్వేతపత్రం సమర్పించి, చర్చకుగాను రెండు గంటల సమయం కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీరు యిచ్చిన స్పెషల్ పర్మిషన్ సద్వినియోగం చేసే ప్రయత్నం చేస్తాను. ఈనాడు మనరాష్ట్రం నలుమూలల నుండి సుమారు 20 వేల మంది వ్యవసాయ కార్మికులు, రైతులు, పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో మా పార్టీ నాయకత్వంలో ప్రదర్శన చేయడానికి వచ్చారు సర్. మిమ్మల్ని కలిసి మెమోరాండం యివ్వాలని, చీఫ్ మినిస్టర్‌కు మెమొరాండం యివ్వాలని వచ్చారు. ఇందాక చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన 36 సంవత్సరాల తరువాత కూడా రాయలసీమలో, తెలంగాణాలో ప్రాజెక్టులు నిర్లక్ష్యం కాబడడం వల్ల, జీవనప్రమాణాల పెంపుదల విషయంలో విఫలం కావడం వల్ల, దారిద్ర్య రేఖ క్రింద వున్న ప్రజల విషయం ప్రత్యేకంగా కనబడుతూ వుంది. అందులోను వర్షాభావం ఎక్కువగా వున్న అనంతపురం జిల్లా, మహబూబ్‌నగర జిల్లా, నల్గొండ జిల్లాలో కొంత ప్రాంతం, యిక్కడంతా చాలా యిబ్బందికరమైనటువంటి పరిస్థితులు వున్నాయి. కృష్ణా, గోదావారి, పెన్న వంటి జీవనదులు వున్న మన రాష్ట్రంలో, గత 36 సంవత్సరాలుగా పరిపాలకులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టుల పని త్వరితగతిన పూర్తి చేయడంలో విఫలం కావడం వల్ల ఈనాడు ఖర్చులు విపరీతంగా పెరిగి, చివలకు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా ప్రాజెక్టులపని పరిపూర్తి కాని పరిస్థితి ఏర్పడింది. ఈ శాసనసభ ద్వారా అనేక విషయాలు చర్చకు వస్తున్నాయి ఎవరికి అన్యాయం జరిగినా చర్చకు వస్తాయి. ఈ బ్యాక్‌గ్రౌండ్‌లో ముఖ్యమంత్రిగారు సభలో లేరు. ఎవరు నోట్ చేసుకుంటున్నారో తెలీదు — ఆల్ ఇండియా నాయకులు, రాష్ట్రం లోని మా పార్టీ నాయకులు మిమ్మల్ని కలవడానికి వస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులను 1995 లోపల పూర్తి చేయడం అనేది ఒక అంశం. 8వ ప్రణాళికలో పూర్తి చేయవలసిన అంశాలతోబాటు వీటిని కూడా తమ దృష్టికి తీసుకువస్తూ మనవిచేసున్నాను. అనంతపురం జిల్లా ఎడారిగా మారకుండా 1100 కోట్ల రూపాయల పథకం ఒక దానికి కేంద్ర

ప్రభుత్వానికి పంపించారు. నా డిమాండ్ ఏమిటంటే ఏటా రు 100 కోట్లు అనంతపురం జిల్లా యొక్క అభివృద్ధి కొరకు ఖర్చు చేయడానికి ప్రయత్నం చేయండి అనేది, రెండవ డిమాండ్, తెలుగుగంగ, శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్, పెన్నా అహోబిలం ప్రాజెక్టులను 1995 లోపల పూర్తిచేయాలి. అందుకు కావలసిన బడ్జెట్‌ను కేటాయించవలసిందిగా కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలోని జూరాల, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ శ్రీరాం సాగర్ మొదటి దశ, 1995 లోపల పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను ఆంధ్ర ప్రాంతంలోని వంశధార మొదటి దశ, జంఝావతి వెంగళరాయ సాగర్, ఆంధ్ర రిజర్వాయర్స్ పని 1995 లోపల పూర్తి చేయవలసిందిగా మనవి చేస్తున్నాను శ్రీ యన్ టి. రామారావుగారి కాలంలో చెపట్టిన గాలేరు – నగరి, హంద్రీ – నీవా, తుంగభద్ర సమానాంతర కాల్వ, తెలుగుగంగ, భీమా, శ్రీరాంసాగర్, ఎత్తిపోతల, శ్రీమతి ఇందిరా గాంధీ ప్రామిస్ చేసినటువంటి హెడ్ ఫ్లోఛానల్, వంశధార రెండవదశ 8వ ప్రణాళికాంతానికి పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. వంశధార రెండవ స్టేజ్ కూడా 8వ ప్రణాళికా నాటికి పూర్తి చేయాలనే అంశంతో ఉన్నాము. ఇది 1991–92 బడ్జెటు. 93–94, 94–95 ఈ రెండు బడ్జెటులే ఉన్నాయి మనకు. అందుకని నేను స్పెషల్‌గా కోరేది రాష్ట్ర నలుమూలల నుంచి 20 వేల మంది రైతాంగం, పేద ప్రజలు ముఖ్యంగా తెలంగాణా రాయలసీమ ప్రాంతాల నుంచి వచ్చి బ్యాక్‌గ్రౌండ్ మీకు ముఖ్యమంత్రిగారికి మెమోరాండం ఇవ్వడానికి వచ్చారు. ప్రభుత్వం ఇప్పటికయినా సరే నిర్లక్ష్యం చేయకుండా పెండింగు ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ఈ బడ్జెటులో కూడా ఇచ్చింది సరిపోయేటట్లు లేదు కనుక ప్రజల ఆర్తనాదాలు చూసయినా సరే అదనంగా కేటాయింపులు ఇచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ యన్.టి. రామారావు:– అధ్యక్షా, నిన్నమొన్న సభను ఆకస్మికంగా అడ్జర్న్ చేసారు. మొన్న కూడా అలాగే చేసారు. మేము అడిగిన దానికి న్యాయం జరగలేదు సరికదా సభా కార్యక్రమాన్ని కూడా కోర్టు వారు అడిగే విధానానికి తీసుకు వచ్చిన ఈ సందర్భంలో మనవి చేయదలచుకున్నాను. ఎందుకంటే ఇక్కడున్నటువంటి మెడికల్ ప్రైవేటైజేషన్ అండ్ క్యాపిటేషన్ విషయంలో కోర్టువారు నిర్దుష్టంగా అడిగారు. Whether it was sent to Select Committee? Whether it has undergone 3 readings?అసలు ఏ విధంగా కూడా మనం సక్రమంగా నిర్వహించడం లేదు మన కార్యక్రమాలన్నటువంటి ఆందోళన ప్రజలలో ఉంది. మేము నిర్మొహమాటంగా ఆ యొక్క ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు పెట్టమన్నాము. అదే విధంగా కోర్టు వారు ఈనాడు కూడా ఆ డిటెయిల్స్ అన్నీ కూడా పెట్టమన్నారు. It is an unfortunate observation of a Judge. With regard to supply of any material, statistics or documents, in this case, from the Government side, it is 'zero'. This is the observartion of the Judge. This is what exactly, they have told. ప్రభుత్వం వారిని అడిగినే వారి దగ్గర నుంచి మాకేమీ సమాధానం రాలేదు. సాక్ష్యం పెద్ద సున్నా, సున్నా. మరి ఈ విధంగా మధ్యపెట్టి ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తే మమ్ములను సహించమంటారా? కూర్చోమంటారా? ఈ బడ్జెటు కంటే కూడా ఎక్కువగా మా మనసులో ఉన్న అనుమానాలను తీర్చండి. మిమ్ములను తప్ప ఇంకొకళ్లను ఎవరినీ అడగము? మీరు సభాధ్యక్షులు. ఇదే సందర్భంగా రేపు అడ్మిషన్స్ దగ్గర విద్యార్థుల గతి ఏమిటి? ఈ రోజు హెల్త్ యూనివర్సిటీ అఫిలియేషన లేనిదే ఏ కాలేజి కూడా పర్మిట్ చేయడానికి వీలులేదు. అదే విధంగా మీరు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అనుమతి

లేనిదే కూడా పర్మిషన్ ఇవ్వడానికి వీలు లేదు. అలాగే పరీక్షలకు కూర్చోవడానికి, రాయడానికి వీలుండదు. మీ అందరికీ తెలుసు. కేవలం డబ్బు కోసం మన భవిష్యత్ పౌరుల జీవితాలను మనం అమ్ముకుంటున్నాము. ప్రజల ముందుకు మమ్ములను ఏవిధంగా వెళ్ళమంటారు? హౌ కెన్ వుయ్ గోటు పీపుల్? మేము ఏమి చేసేట్లు ఈ హౌసులో? మమ్ములను మా బాధ్యతలు నిర్వహించేటట్లుగా తమరు చూడాలి. ఈ విషయంలో సమాధానం చెప్పించాలి. We demand that the Expert Committee Report should be placed on the Table.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరికీ ఇవ్వడం లేదు. మళ్ళీ సమాధానం అవసరం లేదు.

శ్రీ ఏ. మాధవరెడ్డి (భోన్గిర్):- రోశయ్యగారిని సమాధానం చెప్పమనండి.

(అంతరాయం)

మిస్టర స్పీకర్:- సమాధానం దేనికీ లేదు. మీరేమయినా చేసుకుంటాను అంటే బడ్జెటు పోతుంది. బడ్జెటు అంతకన్నా కూడా ఎక్కువ, సమాధానం ఇచ్చిన తరువాత కూడా ఇంకా ఏమిటి?

శ్రీ యన్.టి. రామారావు:- ఎక్స్‌పర్ట్ రిపోర్టు ఎం.ఎల్.ఏ. లకు తెలియదు. క్యాబినెట్‌కు తెలియదు. హైకోర్టుకు తెలియదు. మసిపూసి మారేడు కాయ చేస్తారేమోనని అనుమానంగా ఉంది. ఇంత ఆలస్యం ఎందుకు చేయవలసి వచ్చింది. వారికి చిత్తశుద్ధి ఉంటే ఎందుకు చేస్తారు? కోర్టుని కూడా ధిక్కరించే గతి పట్టిందా?

మిస్టర్ స్పీకర్:- అవన్నీ మీరు చెప్పారు. చెప్పిన తరువాత కూడా వారు ఇవ్వమని అన్నారు.

శ్రీ యన్.టి. రామారవు:- మారుస్తారేమోనని అందరికీ అనుమానంగా ఉంది.

మిస్టర స్పీకర్:- ఏం ఫర్వాలేదు.

శ్రీ యన్.టి. రామారావు:- మీరు మా రెస్క్యూకి రావాలి సర్.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పిందానికి వారు అప్పుడే ఆన్సర్ చెప్పారు.

(అంతరాయం)

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- మీరేదో స్టేట్‌మెంట్ అన్నారు. ఆ స్టేట్‌మెంట్ ఒక్క నిముషంలో పూర్తి చేయండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రిజర్వ్‌డ్ కాన్‌స్టిట్యుయెన్సీస్‌లో అన్ని పార్టీలకు సంబంధించిన హరిజన గిరిజన శాసన సభ్యులు ఉన్నారు. అన్ని పార్టీల శాసన సభ్యులు...

(అంతరాయం)

Mr. Speaker:- No interruptions, please. Let her complete.

శ్రీమతి కె· ప్రతిభా భారతి:- ప్రభుత్వం రిజర్వేషన్స్ సక్రమంగా ఇంప్లిమెంట్ చేయవలసిన బాధ్యత ఉంది· మా హక్కులు పరిరక్షించే బాధ్యత ప్రభుత్వానికి ఉంది

మిస్టర్ స్పీకర్.- నిన్న చెప్పారు·

శ్రీమతి కె ప్రతిభా భారతి.- ఒకవేళ ప్రభుత్వం మాకున్న హక్కులను సక్రమంగా పరిరక్షించలేకపోతే పరిరక్షించే విధంగా చేయవలసిన బాధ్యత అందరి శాసన సభ్యులపైన ఉంది· ఈ రోజు మీరే చూస్తున్నారు· ప్రైవేటు మెడికల్ కాలేజెస్‌కు సంబంధించి ఖచ్చితంగా మంత్రిగారు చెప్పారు· లా మినిస్టరుగారు చెప్పారు· మేనేజ్‌మెంటు క్రింద ఉన్న సీట్లలో రిజర్వేషన్స్‌లేవని ఖచ్చితంగా చెప్పారు· మీరు రికార్డులు చూడండి· రిజర్వేషన్స్ గవర్నమెంటు కాలేజీలలో ఇస్తాము ప్రైవేటు మేనేజ్‌మెంటుకు సంబంధించి 50 శాతం ఉన్న సీట్లకు రిజర్వేషన్స్ లేవు, ఇవ్వవలసిన అవసరం లేదన్నారు· వారు రీజన్స్‌కూడా చెప్పారు· ఈ ఇన్‌స్టిట్యూషన్స్‌లో లెక్చరర్స్ జీతాలు, బిల్డింగ్సు ఇవన్నీ నిర్మించేదానికి కావాలి కనుక రిజర్వేషన్స్ ఇవ్వవలసిన అవసరం లేదు· డబ్బు ఎక్కడినుంచి తీసుకువస్తారని అన్నారు· వాళ్ళు డబ్బు ఎక్కడినుంచి తీసుకువస్తారో మనకు అనవసరం· అసలు ఈ కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేసారు? ఎవరి గొంతులు కోసేదానికి? 100 సీట్లు ఉంటే 24 సీట్లు పోతున్నాయి· ఆ రకంగా హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన జాతులకు అన్యాయం చేస్తారా సర్? నేను ఒక్కటే తెలియజేస్తున్నాను నిన్న కూడా లా ఆఫీసర్స్ విషయంలో మంత్రిగారు కోత కోసారు· మెరిట్ ప్రకారం తీసుకుంటామన్నారు· ఇవన్నీ కూడా నాన్‌పర్షనబుల్ జాబ్స్ అని చెప్పారు· అలాగే ప్రైవేటైజేషన్ చేస్తున్నారు వాటిలో కూడా రిజర్వేషన్స్‌లేకుండా చేస్తున్నారు· ఉదయం రెవిన్యూ మంత్రిగారు జవాబు చెబుతూ వాటిలోకూడా రిజర్వేషన్స్ ఇంప్లిమెంట్ చేయడంలేదని చెప్పారు· ఈ విధంగా హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి అన్యాయం చేయడానికి కంకణం కట్టుకున్నారు· లేకపోతే అందరినీ ఊచకోత కోస్తారా? ఏమిటి సర్ అన్యాయం? నాకు అర్థం కావడంలేదు· ప్రైవేటు మెడికల్ కాలేజెస్ అన్నవి తీసివేయమనండి· గవర్నమెంటు కాలేజెస్ ఉన్నాయి కదా·

మిష్టర్ స్పీకర్:- కన్‌క్లూజన్‌కు రండి·

(అంతరాయం)

శ్రీమతి కె· ప్రతిభాభారతి:- గవర్నమెంటు కాలేజెస్ ఏవయితే ఉన్నాయో 100, 150 సీట్లచొప్పున పెంచినట్లయితే 1200 సీట్లు వస్తాయి· రిజర్వేషన్స్‌కూడా కరక్టుగా ఇంప్లిమెంటు అవుతాయి· ఈ ప్రైవేటు కాలేజెస్ ఎందుకు ఏర్పాటు చేసారు? ధనికవర్గాల వారికి, డబ్బు ఉన్నవాళ్ళ పిల్లలు బాగా చదువుకుని బాగా కట్నాలు తీసుకోవాలనా? డౌరీ సిస్టం బాగా ఇంక్రీజ్ చేసేదానికి చేస్తున్నారా? మరి దేనికి సర్? చెప్పండి· మాకు జవాబు కావాలి· రిజర్వేషన్స్‌లేకుండా చేయడం ఏమిటి? లేకుండా చేయడం అన్యాయం· నేను ఈ విషయంలో ఊరుకోను· హరిజనులకు, వెనుకబడిన జాతులవారికి అన్యాయం జరుగుతుంది· ప్రైవేటు కాలేజీలలో లక్షలకు లక్షలు ఖర్చు పెడుతున్నారు·

మిష్టర్ స్పీకర్ – నేను చాలా టైం ఇచ్చాను. మళ్ళీ మళ్ళీ ఇవన్నీ ఎందుకు? ఒప్పందం ప్రకారం కూర్చోవాలి. నేను విన్నాను. నౌ ఐ యామ్ గోయింగ్ టు ది బడ్జెట్. ఇవన్నీ విన్న తరువాత వారు చెప్పారు. దేనికయినా టైం లిమిట్ ఉండాలి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– సర్ నేను బడ్జెటుమీద మూడు రోజులనుంచి మాట్లాడ్డానికి ప్రయత్నం చేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్:– మెయిన్ అపోజిషన్‌వారు బడ్జెటుమీద మాట్లాడదామని అడుగుతున్నారు. ఆ తరువాత నేను మీకు ఇస్తాను.

(అంతరాయం)

ఏదయినా ఒప్పుకోనిదే లాభంలేదు. I am not allowing anything.

(Interruptions)

We must maintain the dignity and decorum.

(ఇంటరప్షన్స్)

12.40 శ్రీమతి కె. ప్రతిభాభారతి:– ఇదేం అన్యాయం అధ్యక్షా?
మ.

మిష్టర్ స్పీకర్ – డిగ్నిటీ, డెకోరం మెయిన్‌టెయిన్ చెయ్యాలి మీరు. ఇంతకుముందే చెప్పారు. కూర్చోండి. విద్యాధరరావుగారూ, మీరు చెప్పండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– నో. నేను ఎవరకీ అవకాశం ఇవ్వబోవడం లేదు. ఎన్ని సార్లు చెప్పాలి. బడ్జెట్‌పై ఎర్రన్నాయుడుగారు మాట్లాడతారు. ఇంత చెప్పినా కూడా వినకపోతే ఎట్లా?

శ్రీ టి. సీతారాం – నాకు ఛాన్స్ ఇవ్వండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– సక్రమంగా వారు రిజర్వేషన్స్ పాటించపోతే చేసే పూచీ మాకుంది.

శ్రీ టి. సీతారాం:– నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– మీరు మా లీడర్‌ను ఫాలో కావాలి. మీకు ఇస్తే అందరికీ ఇవ్వాలి.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, .....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మీరు చెప్పేదేది రికార్డులోకి పోదు. నథింగ్ విల్ గో టు రికార్డ్. కూర్చోండి.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, బడ్జెట్ మొదలు పెట్టడం లేదా? మూడు రోజులు అయిపోయింది.

మిస్టర్ స్పీకర్:- కొంత ఓపిక పట్టండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు:- మేము మా మనసులో ఉన్నదేమిటో చెప్పాలి. మా బాధను వ్యక్తం చేశాము. శాసన సభ గౌరవాన్ని కాపాడమని మనవి చేస్తున్నాను. బిజినెస్‌కు అడ్డు చెప్పాలనే బుద్ధితో రాలేదు. మా బాధ ఏమిటో గుర్తించలేని మూర్ఖత్వంతో ఉన్నారు. ఇందుకు మా నిరసన వ్యక్తం చేస్తూ, బయలకు వెళ్లము, వాకవుట్ చెయ్యడం లేదు కానీ మా నిరసన మాత్రం వ్యక్తం చేసున్నాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, నాకు తమరు అవకాశం ఇచ్చారు కానీ నేను ఎక్కువ సమయం తీసుకోను........

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు కొంత సేపు ఆగండి. ఎర్రన్నాయుడుగారూ మీరు నేను చెప్పేది వింటారని ఆశిస్తున్నాను. కొంత సేపు ఆగండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- మెయిన్ అపోజిషన్ పార్టీని మాట్లాడమన్నప్పుడు ఫైనాన్స్ మినిస్టర్‌గారు సభలో లేదు. వారు మీ పర్మిషన్ తీసుకున్నారా?

మిస్టర్ స్పీకర్:- అవును. తీసుకున్నారు.

## ముఖ్యమంత్రి తరఫున వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి ప్రకటన: కృష్ణానదీ రిజర్వాయర్లలోని నీటిస్థాయి గురించి

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఒక విషయం మొన్న సభలో గౌరవ సభ్యులు నాగార్జున సాగర్ నీరు ఫేజ్-IIకు అందకుండా ఉంది. జీరో అవర్‌లో ప్రస్తావిస్తూ రఘుమారెడ్డిగారు, రాఘవరెడ్డిగారు అన్నారు. నేను తెలియచేస్తానని అన్నాను. తమరి అనుమతితో ఆ వివరాలు ఇస్తాను.

| | Srisaliam | Nagarjunasagar |
|---|---|---|
| Reservoir Level | + 884.10 ft. | + 558.30 ft. |
| Live capacity | 287.05 TMC | 149.86 TMC |
| Inflows | 2,09,305 Cusecs | 1,55,234 Cusecs |
| Outflows | 1,78, 858 | 47,644 |

The outflows from Nagarjunasagar consists of the following releases:

| | | |
|---|---|---|
| Krishna Delta supplementation by Power releases | 30,319 | C/s |
| N.S.R.C. | 7,300 | C/s |
| N.S.L.C. | 9,785 | C/s |

Water was released into Nagarjunasagar Right Canal and Nagarjunasagar Left Canal on 15-7-92 for Khariff season in Zone-I. On account of the adverse seasonal conditions with poor inflows at Srisailam and Nagarjunasagar Projects, the reservoir level at Nagarjunasagar Project stood at a very low level of + 499.00ft. even by 30-7-92 as against the M.D.D.L. of + 510 ft. and F.R.L. + 590 ft. The releases into Nagarjunasagar Left Canal were therefore restricted to 2,200 cusecs only and to about 300 cusecs into Nagarjunasagar Right Canal upto Buggavagu Balancing Reservoir by 30-7-92, while meeting the full requirements of Krishna Delta by Power releases from Nagarjunasagar Project.

After review on 30-7-92, it was decided to supply water to Zone-II in both canals when Srisailam reservoir attained a level of + 860 ft. and Nagarjunasagar Reservoir, attained a level of + 515 ft. With improved inflows into Srisailam reservoir from 31-7-92 onwards, the supplementation to N.S.P. from Srisailam reservoir was increased and the releases to N.S.L.C. and NSRC were gardually stepped upto to meet the irrigation requirements of Zone-I and requirements of drinking water and seed-beds in Zone-II of N.S.R.C. The crest gates of Srisailam Dam were also opened on 18-8-92 with a discharge of 1,47,526 cusecs.

The Srisailam Reservoir level has gardually increased to + 883.30 and Nagarjunasagar Reservoir to + 554.60 ft. as on 26-8-92, with a combined life storage of 422 TMC at Srisailam and Nagarjunasagar.

In view of the improved position, Govt. has issued orders on 26-8-92 to release water in Zone-I and Zone-II of both N.S.R.C. and N.S.L.C. to meet the full requirements of irrigation and drinking water in Zone-I and Zone-II of both NSRC and NSLC. Further action will to taken by the Chief Engineers concerned to regulate the releases in the canals as per the actual requirements of irrigation and the storage available at Srisailam and Nagarjunasagar.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- లెంగ్తీ స్టేట్‌మెంట్ ఉంటే, టేబుల్ మీద ప్లేస్ చెయ్యడం జనరల్ ప్రాక్టీస్.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో వచ్చిన విషయంపై వివరణ ఇస్తామంటే అవకాశం ఇచ్చాను.

(ఇంటరప్షన్స్)

1992-93 సం॥నకు బడ్జెటుపై సాధారణ చర్చ

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, నాకు కనీసం సెకెండ్ స్పీకర్‌గా అయినా మీరు అవకాశం ఇవ్వండి. మూడు రోజుల నుంచీ నా పేరు మీరు పిలుస్తున్నారు. నాకు మాట్లాడే రైట్ లేకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- అవకాసం ఇస్తాను. జె.కె. రెడ్డిగారూ మీ కోఆపరేషన్ కావాలి.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- న్యాయం చెయ్యవలసింది మీరు.

మిస్టర్ స్పీకర్:- తప్పకుండా వారికి మధ్యలో ఛాన్స్ ఇస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మాట్లాడే ముందు ఒక విషయం. ఎవరు నోట్ చేసుకుంటారు?

మిస్టర్ స్పీకర్:- సి. రామచంద్రారెడ్డిగారు నోట్ చేసుకుంటారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అయన ఎస్యూరెన్స్‌నే ఫుల్‌ఫిల్ చేయ్యలేదు. అయన నోట్ చేసుకోవడం అంటే........

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- చేశామో, లేదో సమాధానంలో చెబుతాను.

(ఇంటరప్షన్స్)

Sri K. Rosaiah:- Sir, as you are aware the Hon'ble Members have raised the issue and I responded and submitted the information. If they want a copy of the same, I have no objection and it will be placed to-morrow on the Table of this House.

(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

Sri K. Vidyadhara Rao:- Mr. Speaker Sir, the Finance Minister has submitted a hallow up budget to this House and he wants us to comment on his Budget and he himself has absented from the day of discussion when I am initiating.

Sir, with a strong protest on his attitude when the main opposition is initiating the Budget, I commence my initiation on the Budget Mr. Speaker Sir.

(Interruptions)

Sir, this Budget for 1992-93 - I call it a bureaucratic Budget. Because this Budget lacks not only direction - but it has no priority of programmes. I say, it lacks priority of programmes, because it is the Council of Ministers, have openly expressed their non-participation in formulation of this Budget. Not only their non-participation is clearly absolved but also - if you go through the contents of the Budget and also the framing of the 8th Plan to the needs in front of us and the urgency of the matter infornt of us, it clearly shows that this Budget lacks not only direction but also priority of programmes.

You are very clearly aware that this Government, after coming to power in November 1989 has repeatedly been accusing the previous Government that "their welfare programmes had eroded into the financial position of the Government. The very development of the State of Andhra Pradesh had come to a stand-still". But i would like to know Mr. Speaker Sir, as to what have they presented to-day! Shri K. Rosaiah, presented the First Annual Budget after he took charge as the Finance Minister. He accused the previous Government "that this Government had no priorities. It squandered all its resources in spending towards non-resourceful - nondevelopment expenditure."

But, Sir, if you go through the Budget, presented by the Hon'ble Finance Minister to this House, you can clearly observe that the amount allocated to the developmental expenditure has come down from 74.24% in 1987-88; and it was 74.15% in 1988-89. It was 71.57% in 1989-90. But to-day it is only 69.95% Mr. Speaker Sir. So, the development has come down from an average of 74% to 69.95% Similarly, the non-development expenditure has gone up from 25.76% in 1987 25.85% in 1988-89 to 30.05%. I do not know what Mr. Rosaiah has to answer to this allegation.

Sir, if this Government is really interested in the welfare of the public - welfare of the State and not in the welfare of the Council of Ministers and in particular the Chief Minister himself, they would have taken note of this non-development expenditure.

Sir, in the Budget, the Hon'ble Finance Minister has clearly said that he would like to fill in the deficit, by reducing the non-development expenditure but what has he done on the other hand. The non-development expenditure has gone up to 30.05%.

Sir, not only the development expenditure has come down but this Government totally depends upon the external assistance. It has no idea of raising internal mobilisation of resources. it has no plan or programme. it is only totally depending with a beggars bowl. If you see the external debt Mr. Speaker Sir, after this Government has come to power, it has gone up. The debt service has gone up from 8.78% in 1988-89 to 11.82% in 1992-93. Not only that, if you see in fiscal terms, it has gone up from Rs. 4,630 crores in 1988-89 to Rs. 8,181.25 crores in 1992-93.

The Finance Minister has not hidden any facts Sir. Because, he has clearly said that the only way to augment of resources, by way of additional transfers from the Center is, by taking up a number of externally aided project in priority sectors. As an incentive to the States, to take up externally aided projects, the Central Government provides additional central assistance to the States for those schemes which are funded by external agencies.

Now, why does this catastrophe develop. That means, అంటే వీరి ఉద్దేశ్యమేమిటంటే కేవలం బయట నుండి, ఇతర దేశాల నుండి, కేంద్రప్రభుత్వం మీద

ఆధారపడి మీరు రాష్ట్ర అభివృద్ధి చేపడదామనా? మీ స్వంతంగా ఇంటర్నల్‌గా మీరు మొబెల్నైజెషన్ ఆఫ్ రిసోర్సెస్‌చేసి, మీరు రెవెన్యూ కలెక్ట్‌చేసి, రిసోర్సెస్ పోగుచేసుకొని, కలెక్టు చేసుకొనే అవకాశము మీ ప్రభుత్వానికి చేతకాదు అనేది స్పష్టంగా కనబడుతున్నది. అది కాదు అధ్యక్షా ఈనాడు ఇంటర్నల్ మొబలైజేషన్ ఆఫ్ రిసోర్సెస్ చేసుకోలేక కేవలం ఈవేళ డెఫిసిట్ 204 కోట్లు గతంలో 3,240 కోట్లు దాదాపుగా తీసుకొంటే మీరు ఈనాడు ఇచ్చిన కన్‌సెషన్స్ ఎంత అయ్యా అంటే 600 కోట్లు దాదాపు మీరు కన్‌సెషన్స్ ఇచ్చారు. వివిధ పారిశ్రామికవేత్తలకు అయితేనే లేకపోతే మీ నాయకుడు మాగుంట సుబ్బరామిరెడ్డి లాంటి మహానుభావులకు అయితేనే 600 కోట్లు రూపాయిలు మీరు రాయితీలు ఇచ్చారు. అయ్యా ఈ రాయితీలయొక్క ప్రతిఫలం ఏమిటో మీరు ఇన్‌వెంటరీ తీసుకొన్నరా, అంటే, ఇంతవరకులేదు. మీరు సిమెంట్ ఇండస్ట్రీస్‌కు కన్‌సెషన్స్ ఇచ్చారు. ఐ.టి.సి. ఆగ్రోటెక్‌కు ఇచ్చారు. ఇతర సంస్థలకు ఇచ్చుకొంటూ వెళ్ళారు. మీరు లిక్కర్ బారెన్స్‌కు కన్‌సెషన్స్ ఇచ్చారు. కాని ఈ కన్‌సెషన్స్‌వల్ల మీ ఆదాయము పెరిగిందా అని చెప్పి మీరు ఏనాడు అయినా ఒకసారి ఇన్‌వెంటరీ తీసుకొని చూశారా అయ్యా లేనే లేదు. ఎక్కడా మీ బడ్జెట్ ప్రసంగంలోకాని ఈ ప్రభుత్వం ఒక్కమాట కూడ చెప్పలేదు. మీ రెవెన్యూ రిసీట్స్ చూడండి. It has miserably gone down from the day you stepped into the Government. Till to-day the revenue receipts have come down. I will come to those details later on Mr. Speaker Sir. మీరు 240 కోట్లు ప్రజెంట్ చేశారు. గత సంవత్సరము మీ బడ్జెట్ అలోకేషన్స్ ప్రకారం మీరు ఎక్స్‌పెండీచర్ ఇంకర్ అయ్యారంటే మీరు ఎక్కడ ఎక్స్‌పెండీచర్ ఇంకర్ అవ్వలేదు. పూర్‌మేన్ హౌజింగ్ ప్రకారం పేదవాడికి శాశ్వత గృహ నిర్మాణ పథకానికి మీరు 63 కోట్లు కేటాయించారు. మరి మీరు ఖర్చు పెట్టింది ఎంతండీ? ఎక్స్‌పెండేచర్ ఎస్టిమేటేడ్ ఈజ్ 56 కోట్లు. అదీకూడా ఖర్చు పెట్టలేదు. అదే విధంగా ఇరిగేషన్ సెక్టార్‌లో ఖర్చుపెట్టలేదు. అదే విధంగా పవర్ సెక్టార్‌లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చే రుణాలను కూడా మీరు పొందలేదు. అంటే మీరు మొత్తం కేటాయించిన దానికంటే ఎక్కువ ఖర్చు పెట్టినట్లయితే ఈనాడు 240 కోట్లేకాదు, It would have gone up to Rs.400 crores-the deficit would have gone upto Rs.400 crores. ఈనాడు మీరు కేటాయించిన మొత్తం ఖర్చుపెడితే 400 కోట్లేకాదు తారాస్థాయికి పెరిగే ప్రమాదం ఉంది అని చెప్పి మీకు మనవి చేస్తున్నాను. అయ్యా మీరు ఒకసారి చూడండి ఈ మంత్రిగారి ధైర్యం, ఈ ముఖ్యమంత్రిగారి ధైర్యము. ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా తీసుకొని వెళ్ళుతున్నారో. వారు చెప్పారు లోటు బడ్జెట్ ఏ విధంగా పూడుస్తారంటే నాన్-డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండేచర్ తగ్గిస్తామన్నారు. ఏ విధంగా తగ్గిస్తారో ఒకసారి ఆలోచించండి. గత ప్రభుత్వంమీద, గత ముఖ్యమంత్రిగారి మీద పెద్దపెద్ద సరాగాలు తీసారు వారి ఆఫీసు ఖర్చుమీద. ఈ మహానుభావుడి ఖర్చు ఏమిటండీ ఈ రోజున. 18 మంది ఐ.ఏ.ఎస్. అధికారులు ఉన్నారు. అంతమంది ఆయనకు సలహాదారులు ఉన్నారు. ఆఖరికి ఏ స్థాయికి వచ్చిదంటే వారు ఏమీ భోజనం చేయాలో కూడ చెప్పడానికి వారికి ఒక సలహాదారుడు కావలసి రావడం చూస్తే ఈ ముఖ్యమంత్రి ఏ స్థాయికి దిగజారాడో చూడమని మీకు మనవి చేస్తున్నాను. ఇవేళ ముఖ్యమంత్రిగారి ఆఫీసులో ఉన్న అధికారుల టెలిఫోను బిల్లు ఎంత అని అడుగుతున్నాను. ఒక పక్క చెబుతూ మరోపక్క యింత దిగజారిపోతే మీరు ఏ విధంగా

రాష్ట్రానికి ఐడియాలజీ చెప్పగలుతారు? మరొకవిధంగా చెప్పారు. మీకు మనసులో వుండేది చెప్పే ధైర్యంలేదు. టాక్సెస్ ఈనాడు విధించకుండా దొడ్డి దోవన టాక్సెస్ వేయాలని స్పష్టంగా చెప్పారు. ఫైనాన్స్ మినిష్టర్ బడ్జెట్‌లో.. The budget deficit is a matter of serious concern to all of us. Those sections of the population who have benefited more during the decades of development should contribute to the State exchequer to enable the Government to assist whose gains over the years has been limited. అంటే మీ ఉద్దేశం ఏమిటి సార్? అంటే సంపన్నవర్గాలకు టాక్సెస్ వేస్తామనే కదా? అది ధైర్యంగా బడ్జెట్‌లో ఎందుకు ఇన్‌క్లూడ్ చెయ్యలేక పోయారు? అందులో ఏద్నైనా అవకతవకలున్నా లోటుపాట్లున్నా ఈనాడు బాధ్యతగల ప్రతిపక్షంగా వేలెత్తి చూపి అయ్యా యిది పొరపాటు దీనిమీద టాక్సెస్ వేయకూడదు అని సలహా చెప్పేవాళ్లంకదా. కాని మీకు ధైర్యంలేదు ప్రజల ముందుకు రావడానికి. కారణం ఏమంటే ప్రజలు అన్నట్లు మీ ప్రభుత్వంమీద ఒక ముద్ర పడిపోయింది. ఇది లంచగొండి ప్రభుత్వం అని. మీ మంత్రులమీద, శాసనసభ్యులమీద ఆరోపణలు చేస్తున్నారు. రోజుకు ఒక కోటి రూపాయలు జీర్ణించగల ముఖ్యమంత్రి అంటున్నారు. అటువంటి దశలో ఇది ఎవరు కంట్రిబ్యూట్ చెయ్యాలి? ఈనాడు ఈ సంపన్న వర్గాలు ఎవరు? అయ్యా మీ కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్ కంట్రిబ్యూట్ చెయ్యాలి దీనికి. మరొకటిలేదని చెబుతున్నాను. అధ్యక్షా, ఒక్కసారి తమరు చూడాల్సింది రెవెన్యూ రిసీట్స్. రెవెన్యూ రిసీట్స్ ఎంతక్రిందకు పడిపోయాయో మీకు అర్థం అవుతుంది. అధ్యక్షా, Growth over the years upto 1988-89 was of the order of 20 per cent every year. 1990-91 మీద 1991-92కి దీని గ్రోత్ 14.56 శాతం. ఈనాడు అంచనా ప్రకారం చూస్తే It is only 12.83 per cent over the previous year. అంతే కాకుండా ఫిగర్స్‌లో చూపిస్తాను. అధ్యక్షా, 1990-91లో వచ్చిన రెవెన్యూ రెసీట్స్ 5 వేల 347 కోట్ల 18 లక్షల రూపాయలు. This is 19.43 per cent increase over 1989-90 అదే విధంగా 1991-92కు వస్తే యిది 6వేల 72 కోట్ల 95 లక్షలు అధ్యక్షా. That is 13.57 per cent growth over 1990-91. మరి ఈ సంవత్సరం అంచనా ఎంత? 6 వేల 791 కోట్ల 54 లక్షలు. It is only 11.8 per cent increase over the previous year. ఈ విధంగా రెవెన్యూ రిసీట్స్ పడిపో తుంటే ఏ ప్రోగ్రాం అయినా ఎలా టేకప్ చేయగలుగుతారు? నాన్ డెవెలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ తారాస్థాయికి పెరిగిపోతోంది. దీనికిగల కారణాలు ఏమిటి? అని అడుగు తున్నాను. మీ యింట్లోనే మీకు విమర్శలు వస్తున్నాయి. మీరే ఆలోచించుకోండి. ప్రతి దానికి ధనార్జన ఎక్కువ అయిపోతున్నది. దీనిని సరిదిద్దుకోకపోతే ప్రభుత్వం దివాళా తీస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం సర్వనాశనం అయిపోయి ఆర్థికంగా ఆంధ్రరాష్ట్రం దెబ్బ తింటుందని చెబుతున్నాకూడ మీరు పట్టించుకోకపోగా ఈనాడు మీ అంకెలకూడ ఈ శాసనసభకు సమర్పించడానికి మీకు సిగ్గు లేకపోవడం.. ఈ విధంగా రాష్ట్రం అభివృద్ధి చెందలేదు అధ్యక్షా. దున్నపోతుమీద వర్షం కురిసినట్లు.... ఎన్ని విమర్శలు చేస్తే ప్రయోజనం ఏమిటి? మీ అంకెలే మీకు స్పష్టంగా చెబుతున్నాయి, అధ్యక్షా. పేజి 40లో మీరు యిచ్చిన బడ్జెట్ చూస్తే అర్థం అవుతుంది. ఇకపోతే స్టేట్ ఎక్సైజ్‌గురించి కూడ

ఆలోచించండి అధ్యక్షా. ఆనాడు మీ విధానం మార్చినపుడు విలేజ్‌వైజ్ షాప్స్‌నుంచి గ్రూప్‌వైజ్ ఆక్షన్స్ పెట్టినపుడు మీకు స్పష్టంగా చెప్పాము. మీకు ఎక్సైజ్ రెవెన్యూ పడిపోతుందని. ప్రభుత్వానికి నష్టం కలుగుతుందని. అంతేకాకుండా అన్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తున్నారు. అది మంచి విదానం కాదు. మీకు, కేవలం కొద్దిమంది సారా కాంట్రాక్టర్లని ప్రోత్సహిద్దాం, వాళ్ళవల్ల రాజకీయ లబ్ధి పొందుదామని; వాళ్ళవల్ల మీ జేబులు నింపుకుందామని ఆలోచిస్తే మేము హెచ్చరించాము. అయినా పట్టించుకోలేదు. అధ్యక్షా, 1989-90లో 660 కోట్ల ఎక్సైజ్ రెవెన్యూ ఉండగా 16.91 శాతం పెరుగుదల ఉంది. 1990-91 వచ్చేసరికి అది 727.98 లక్షలు. పెరుగుదల కేవలం 10.27 శాతం. మరి, అందులో 1991-92కి వస్తే 784.80 లక్షలకు పడిపోయింది. అది కేవలం 7.69 శాతం పెరుగుదల అధ్యక్షా. ఎందుకు ఇది పడిపోయింది? ప్రతిపక్షాలు వేలెత్తి చూపాము. మీ పార్టీ సభ్యులు రాజకీయాలు ప్రవేశపెట్టి, మీ ఇంటర్‌ఫియరెన్స్‌వల్ల ఆక్షన్ సక్రమంగా జరగకపోవడంవల్ల ఈ ఆదాయం పడిపోతోందంటే మీరు పట్టించుకున్నారా? మంత్రులు మంత్రుల జిల్లాలవారీగా *** ఆక్రమించుకుని....

(అంతరాయం)

సారీ సార్, ఐ విత్‌డ్రా దట్ వర్డ్ స్పీకర్ సార్. ఊళ్ళు పంచుకున్నట్టు మీరు మంత్రులు జిల్లాలు పంచుకుంటే ఈనాడు ప్రభుత్వ రెవెన్యూ పడిపోయింది. కాకపోతే ఈ రిజల్ట్స్ ఏమిటి? ఈ విధంగా రెవెన్యూ పడిపోతే ఏ రకంగా డెవలప్‌మెంట్ చేయాలనుకుంటున్నారు? ఇప్పటికైనా నూతన ఎక్సైజ్ పాలసీ యింకా ప్రకటించలేదు. ఇప్పటికైనా మార్చుకోండి. ఈనాడు జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది. ఈనాడు కోట్లాది రూపాయలు ఎక్స్‌ట్రీమిస్టుల యాక్టివిటీకి సారా కాంట్రాక్టర్లు అందజేస్తున్నారు. దానిని ప్రివెంట్ చేయడానికి ఎక్సైజ్ పాలసీని మార్చుకోవాలని మనవి చేస్తున్నాను. వరంగల్లులో ప్రవేశపెట్టారు, దాని పర్యవసానం ఏమిటి? రిజల్ట్స్ ఏమిటి? ప్రికాషన్స్ తీసుకోకపోతే ఒక పక్క ఆదాయం పడిపోతుంది. రెండోపక్క అన్ వాంటెడ్ సోషల్ ఎలిమెంట్స్‌ని ప్రోత్సహించినవారవుతున్నారు. కాబట్టి దయచేసి కొత్త ఎక్సైజ్ విధానం యివ్వాలని, అది దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా యాన్యువల్ ప్లాన్‌లో మీ కేటాయింపులు చూడాల్సిన అవసరం వుంది. అగ్రికల్చరల్ అండ్ అలైడ్ సర్వీసెస్‌కి 1991-92కి 3.33 ఉంటే ఈ 1992-93లో కేవలం 3 శాతం మాత్రమే ఎలోకేట్ చేశారు. అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవెలప్‌మెంట్‌కి 3.33 నుంచి 3 పర్సంట్‌కి తెచ్చారు. ఫుడ్ ప్రొడక్షన్ 129 లక్షల టన్నుల నుంచి మీ లెక్క ప్రకారం 129 అన్నారు; మా రిలైబుల్ ఇన్‌ఫర్‌మేషను ఈ సంవత్సరం 110 లోల టన్నులకంటే ఎక్కువ లేదు. ఇంకా పడిపోయే ప్రమాదం ఉంది. 3.33 నుంచి 3 శాతం అంటే మీ ఆలోచన ఏమిటండి? ఈనాడు ఎలొకేషన్ తక్కువ. ఇది డ్రాట్ ఇయర్ అన్ వెరీ బేడ్ యియర్ అని మన స్టాటిస్టిక్స్ డిపార్టుమెంటు చెప్పారు. మెటీరియోలాజికల్ వారు చెప్పారు. మీ సూపర్ కంప్యూటర్సు చెప్పాయి. హెచ్చరించాయి. అయినా ఈ ఎలకేషను యిచ్చారంటే.... It is lacking any direction and priority. ఇదీ కేవలం నాలుగు గదులమధ్య. పాపం ఆ సి.ఎస్.రావుగారు తయారుచేసుకున్నాడే తప్ప మీ మంత్రులెవరైనా కంట్రిబ్యూట్ చేశారా అని అడుగుతున్నాను. లేనేలేదు. స్పెషల్ కమిటీ వేసుకుని కనీసం దేనికి ప్రియారిటీ యివ్వాలి అని సలహా యిచ్చారా? కేవలం ఆయన

***Expunged as ordered by the Chair.

-

అసిస్టెంటు సెక్రటరీలను పెట్టుకుని నాలుగుగోడల మధ్య తయారుచేసుకున్నాడు· ఈనాడు
1·10 ఇరిగేషన్‌కు 24·06 నుండి 22·71కి తీసుకువచ్చారు· 22 పర్సంట్ మీరు తగ్గించారు·
మ· What does that indicate? You have reduced the budget for irrigation. అదేవిధంగా అధ్యక్షా· చూడండి మరి ఘనత చెప్పుకుంటున్నారు ఎనర్జీ 25·26 నుండి 26·33 పెంచామని చెబుతూ, 404 నుండి 520 కోట్ల రూపాయలకు కేటాయించామనా· మీరు చేసిన మంచి మేము కాదనము· చాలా సంతోషం· అయ్యా, ఒకటి చెప్పండి అధ్యక్షా, వీళ్ల ఐడియా ఎట్లా వుందంటే, 500 కోట్ల రూపాయలు దేనికి కేటాయించారు· జనరేషన్‌ను మీరు నెగ్లెక్టు చేశారు· I still remember the House is reverberated with the resounding of Mr. Rosaiah's remark. 1992–93 నాటికి పవర్ కట్ ఎత్తివేస్తామని రీసౌండ్‌తో చెవులు గింగుర్లెత్తేటట్లుగా అరిచారు· ఇదేమిటి? ఈవేళ 92–93న మీరు సాధించిన ఘనకార్యం మీరు చెప్పే 90–91కి 234 ఎం·వి· జనరేషన్ అదనంగా చేశాము, 91–92కి కేవలం 34 ఎం·వి· అదనంగా చేశామని చెప్పారు· అంటే మీరు ఎన్ని కోట్ల రూపాయలు దీనికి కేటాయించారు? గత సంవత్సరం 400 కోట్ల రూపాయలు, ఈ సంవత్సరం 520 కోట్ల రూపాయలు అన్నారు· దేనికి కేటాయించారు అంటే మీరు ట్రాన్స్‌ఫార్మర్ లైన్ వేసేటప్పుడు, చనిపోయి ఎక్కడ వున్నాడో, మహానుభావుడు బి·వి·రెడ్డిగారు, మీరు భాను కనస్ట్రక్షన్‌కు యిస్తామంటే మీ జేబులు నింపుకోవాలని చూస్తే అందుకు మీరు భాను-కంపెనీకే యివ్వనవసరంలేదు అది బ్లాక్‌లిస్టెడ్ కంపెనీ, కావాలంటే లాయిస్ అండ్ టూబ్రో కంపెనీకి యిస్తే ఆ డబ్బు ఆ కంపెనీనుండి ఇప్పించుతానని చెప్పిన సందర్భాలు వున్నాయి· ఆ విధంగా వేళ్ళ డైరెక్షన్ ఆఫ్ ప్రోగ్రాం లేకుండా, ప్రయారిటీలేకుండా సర్వనాశనం చేసుకుంటూ పోయారు· ఈనాడు అధ్యక్షా, ఇప్పుడు ఇండస్ట్రీస్ అండ్ మినరల్స్‌కు పాపం, రామచంద్రారెడ్డిగారి గోడు ఎవరూ విన్నట్లులేదు· 4·31 పర్సంట్ నుండి 2·71 పర్సంట్‌కు తగ్గించారు· అంటే పారిశ్రామికంగా అనెంప్లాయ్‌మెంట్ పరిష్కారం చేస్తామని చెప్పారు· రోశయ్యగారు, చెన్నారెడ్డిగారు కలిసి 25 కోట్ల రూపాయలు ఏమిటి? 100 కోట్ల రూపాయలు కేటాయిస్తాము సంవత్సరానికి అని చెప్పారు· 25 వేలమందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు· ప్రధానమంత్రిగారు సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు· ఆయన ఆంధ్రుడయినందుకు చాలా గర్వించాము· సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు అంటే మన రాష్ట్రానికి రావలసిన కోటా కలుపుకొని సంవత్సరానికి 30 వేల ఉద్యోగాలు యివ్వాలి· 4·73 పర్సంట్ నుండి 2·71 పర్సంట్‌కు ఇండస్ట్రియల్ కేటాయింపును తగ్గించి, ఇండస్ట్రియల్ గ్రోత్‌ను ఆటంకపరిచి, గత ప్రభుత్వంను విమర్శించారు· మా అనుభవంతోనైనా మీరేమి నేర్చుకున్నారు? 100 సంవత్సరాల చరిత్రగల పార్టీ అని అంటున్నారు· అదేవిధంగా సోషల్ సర్వీసెస్ 23·23 ఉంటే 21·00 పర్సంట్‌కు తగ్గించారు· తగ్గించి మీరు చెప్పేది ఏమిటంటే, కేవలం కిలో రెండు రూపాయలకు బియ్యం పథకంవలన ఈనాడు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించడం జరిగింది తప్ప దీంట్లో ఏమీ లేదన్నారు· సంతోషం· సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు తగ్గించారు గదా· నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించారుగానీ దానిని ఎక్కడ ఇన్వెస్టు చేశారు? You have not compensated it. ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను· అదే విధంగా ఎయిత్ ప్లాన్‌గురించి మెన్షన్ చేయడం జరిగింది; మహానుభావులు ఫైనాన్స్

మినిస్టరుగారు.. ఎయిత్ ప్లాన్ గురించి చెప్పవలసిన అవసరం ఉంది. ఇందాకే హెచ్చరించాను. This is not a political budget or a budget which has been formulated after discussion. మీకు చెప్పాను. లేకపోతే, అధ్యక్షా, ఈనాడు చూడండి ఎయిత్ ప్లాన్‌కు 10,500 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు చెప్పారు. అయ్యా, ప్రొజెక్షన్ ఎంతండీ? ఎయిత్ ప్లాన్‌కు మీ రాష్ట్రప్రభుత్వం 13,186 ప్లాన్ ప్రొజెక్టు చేశారు. దానికి వర్కింగ్ గ్రూప్ కమిటీ 12,500 కోట్ల రూపాయలకు ఒప్పుకున్నారు. కానీ ప్లానింగ్ కమీషన్ ఫైనల్‌గా 10,500 కోట్ల రూపాయలకు అంగీకరించారు. కారణం ఏమిటంటే You could not convince the Planning Commission that you could raise internal resources. మీరు ఇంటర్నల్ రిసోర్సెస్ ఏవిధంగా మొబిలైజ్ చేయగలుగుతారో కన్విన్స్ చేయలేక, ఈనాడు 12,500 కోట్ల రూపాయలకు వర్కింగ్ ఒప్పుకున్నా 10,500 లకు తగ్గిపోయింది. Here is a Congress Government. It has gone down to Rs. 10,500 crores. అదే 10.500లకు టీహార్ గవర్నమెంట్ ప్రొజెక్టు చేస్తే వాళ్ల ముఖ్యమంత్రి ప్లానింగ్ కమీషన్‌కు మేము 2,500 కోట్ల రూపాయలు ఇంటర్నల్ మొబిలైజ్ మేము చేస్తాము. మేము ట్యాక్సెస్ ద్వారా కలక్టు చేస్తామని చెప్పి కన్విన్స్ చేయడం మూలాన 13 వేల కోట్ల రూపాయలకు పెరిగింది. తమిళనాడులో 9.500 రాష్ట్ర ప్రభుత్వం ప్రొజెక్టు చేస్తే ప్లానింగ్ కమీషన్‌ను కన్విన్స్ చేసుకొని 700 కోట్ల రూపాయలు అదనంగా రిసోర్స్ చేస్తామని వాళ్లు కన్విన్స్ చేసుకుంటే 10,200 లకు అది కూడా పెరిగింది. అదేవిధంగా రాజస్థాన్‌కు కూడా పెరిగింది. కానీ మన ప్రభుత్వం and our Chief Minister is wedded more to people like Magunta Subbarama Reddy and contractor Raghava Reddy and another Reddy. That is the reason. ఈవేళ మనం ఈ స్థితిలో పడ్డాము. స్టేట్ డెవలప్‌మెంట్‌లో కూడా మీరు జేబులు నింపుకుంటూ, కంట్రాక్టర్ల జేబులునింపడం ధ్యేయంగా పెట్టుకొని ఉన్నారు కాబట్టి, మీ ప్లాన్ అంతా వారి మీద ఆధారపడి ఉంది. మీరు యిచ్చిన ప్రొజెక్షన్ ఎయిత్ ప్లాన్‌కు 4000 కోట్లు. Out of Rs. 10,500 crores the internal resources are Rs. 6,500 crores. Rs. 4,000 crores is either external assistance or otherwise. Only Rs. 6,500 crores is internal resources. మరి ఇంటర్నల్ రిసోర్సెస్ కేటాయించుకునే ఈ స్థితిలో ఈనాడు మీరు, అధ్యక్షా, ఈ స్థితిలో ఈనాడు రాష్ట్రాన్ని ఏరకంగా ముందుకు తీసుకువెళ్లగలుగుతారు? ఇప్పుడు ఎలోకేషన్ చూస్తే మరింత ఆశ్చర్యకరంగా ఉంటుంది. 7వ పంచవర్ష ప్రణాళిక అగ్రికల్చర రూరల్ సర్వీసులు, రూరల్ డెవలప్‌మెంట్ కూ 12,90 కోట్లు కేటాయించి 8వ పంచవర్ష ప్రణాళికలో 9 పర్సంట్ కేటాయించారు. Ours is an aggrarian State. The food production is coming down. From 13% it has come down to 9.10%. Later on, I will come to it. This Government is not aware that 2,000 AD is round the corner. We have just another 7½ years. ఇప్పుడు అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్‌కు అంటే ఇందులో రూరల్ డెవలప్‌మెంట్, మంచినీరు వస్తుంది. మంచినీటికి తగ్గించివేశారు. ఇరిగేషన్‌కు 24 పర్సంట్ నుండి 23.8 పర్సంట్‌కు తగ్గించారు. This Government is not aware that 2,000 AD is round the corner. అటువంటప్పుడు, ఈనాడు

కృష్ణ వాటర్ మాగ్జిమమ్ యుటిలైజేషన్‌కు, ఆ ప్రాజెక్టులు కంప్లీట్ కావాలంటే We have to increase our allocation to Irrigation. మరి ఇటువంటి ఇరిగేషన్‌కు తగ్గించి ఏవిధంగా న్యాయం చేస్తారు. ఇందాక ఎంత గగ్గోలు వచ్చింది? వెనుకబడిన ప్రాంతాల గురించి ఈనాడు మీ కేటాయింపులు సరిపోవడం లేదనీ, తమకు నిర్లక్ష్యం చేశారని, ప్రయారిటీ లేకుండా చేశారనీ, సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు చెప్పినా కూడా మీరు పట్టించుకోకుండా ఉంటే. With regard to Power you have increased from 17.47% to 28.9% అయ్యా, మీరు పవర్‌లో మీ సిద్ధాంతం మార్చుకున్నారు. టోటల్ ప్రైవేటైజేషన్ అన్నారు. ఈనాడు కేంద్రప్రభుత్వం అనుమతి యిచ్చిన 4 ప్రాజెక్టులు కూడా ప్రైవేటైజేషన్‌తో ఫారిన్ కొలాబరేషన్‌కు టోటల్‌గా హ్యాండెడ్ ఓవర్ చేశారు. Where is the necessity for such a massive allocation for Power sector while ignoring the Irrigation sector? రాష్ట్రంలో రిసోర్సెస్ లేవనే ఉద్దేశ్యంతో ప్రైవేటైజేషన్ అని అనుకుంటూ పోతున్నారు. You neglected the Irrigation sector. Keeping in view the Power shortage in Andhra Pradesh you have to allot. You have taken a different view. You have neglected Irrigation sector and you set a dangerous trend. You are doing great injustice to Andhra Pradesh అని మనవి చేస్తున్నాను. ఇకపోతే, సోషల్ కమ్యూనిటీ సర్వీసెస్‌కు 28.74 నుండి 19.68 పర్సెంట్‌కు తగ్గించారు. పెంచింది ఏమిటో చెప్పండి. గొప్పలు చెప్పుకుంటారుగానీ రూరల్ రోడ్స్, ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీ పెంచామని అంటున్నారు. దానికి డిటెయిల్స్ వేశారు. 10.13 నుండి 11.00 ట్రాన్స్‌పోర్టుకు పెంచారు. కానీ ఏవిధమయిన ప్లాన్ ప్రయారిటీ తీసుకుంటే రాష్ట్రానికి ఎంతవరకు సద్వినియోగం జౌతుంది. రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ఎంతవరకు ప్రయోజనకరంగా ఆలోచించలేదని మనవి చేస్తున్నాను. పరిశ్రమలను 8వ పంచవర్షప్రణాళికలో కూడా మీరు చిన్నచూపే చూశారు. 5 పర్సెంట్ నుండి కేవలం. You have not given priority to Irrigation sector. 2.59 పర్సెంట్‌కు తగ్గించివేశారు 8వ పంచవర్ష ప్రణాళికలో ఈ విధంగా ఈ కేటాయింపులు ఎంతవరకు సరిపోతాయి. ఏదో అవసరం అని ఒకసారి పునరాలోచన చేసి మన అవసరాన్ని బట్టి ఇరిగేషన్‌కు ఎంతయినా పెంచవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. 2,900 కోట్ల రూపాయల వరకు కేటాయించుతాము 8వ పంచవర్ష ప్రణాళికలో అన్నారు. దానిని 2,500 కోట్ల రూపాయలకు కుదించి చివరకు ముసాయిదా ప్లాన్ నుండి అప్రూవ్డ్ ప్లాన్ 2,500 కోట్ల రూపాయలకు కుదించారు. ఎలైడ్ సర్వీసెస్ 4,000 కోట్ల రూపాయల నుండి 2,600 కు తగ్గించారు. ముసాయిదా ప్లాన్ తీసుకుంటే సోషల్ సర్వీసెస్ తగ్గించారు. There is a theory of Prof. Amruth Kumar Sen, an economist, who said that when the State Government cannot provide food indirectly by employment, they got to provide food by direct subsidication. మీరు ఉపాధికల్పించలేనప్పుడు వాళ్ళకు ఆహారపదార్థాల కొనుగోలు శక్తి కలుగచేయడం, డైరెక్టు సబ్సిడీ మెథడు ద్వారా మీరు వాళ్ళకు కలుగచేయవలసిన అవసరం ఉన్నది, ఎవరూ స్పష్టంగా చెప్పరు, లేకపోతే రివల్యూషన్ జరిగే ప్రమాద పరిస్థితి వస్తుందని చెప్పారు. సోషల్ సర్వీస్ చూస్తే కుదించివేశారు. ఇక ఎగ్రికల్చర్ సెక్టారు మేము ఏమి చెప్పాలి. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వానికి బాధలేదు. కేంద్ర ప్రభుత్వ ఆర్థికవ్యవస్థ మాట్లాడే

ఆర్థిక వ్యవస్థ అంటారు, మనకు ఈ రీపేమెంటు తగ్గుతుంది బ్యాలెన్సు ఆఫ్ పేమెంట్సు తగ్గిపోయాయి అంటున్నారు. నేను ఒకటి అడుగుతున్నాను. భారతదేశం ఆర్థిక వ్యవస్థ ఏవిధంగా ఉంది? ఎవరు కారకులు 37 సంవత్సరాలు పరిపాలించిన మీరా కారకులు లేకపోతే మధ్యలో వచ్చిన 4 సంవత్సరాల ఈ ప్రభుత్వాలా కారకులు? నేను అడుగుతున్నాను. మొదటి నుంచి ప్లాన్ చేసిన మీరు కాదా? It is your direction whether it is left-oriented, left or right, or Nehru's socialism. Whose policies are these? They are all your policies. How can you throw the blame on others. How can you neglect the State like Andhra Pradesh. ఈనాడు ఆంధ్రలో టోటల్ ఎగ్రేరియన్ స్టేటు, కేవలం వ్యవసాయం మీద ఆధారపడి ఉంది, అటువంటి రాష్ట్రానికి ఈనాడు పెను భారం పడింది. ప్రతిపక్షనాయకులు లేచి ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రాష్ట్రం వ్యవసాయం మీద ఆధారపడి ఉంది, రైతు సౌకర్యం మీద ఆధారపడి ఉంది దయ చేసి అధికార రిజల్యూషన్ పెట్టండి యునానిమస్‌గా మేము బలపరుస్తాము, రైతును ఆదుకోనడం కోసం ఈ పెంచిన ఎరువుల ధరలు న్యాయంగా తగ్గించాలి. సబ్సిడీ కోత మంచిది కాదు, దీని వల్ల ఇన్‌డైరక్టు బెనిఫిట్సు మన దేశానికి ఎంతైనా ఉంది, ఫుడ్‌ప్రొడక్షన్ పెరిగింది. ట్యాక్సస్‌వల్ల ఇన్‌డైరక్టు మన రైతు కూలీల అవర్సు కూలీ పెరగడంవల్ల లాభంఉంది. మీరు తగ్గించండి అంటే మౌనం, ప్రభుత్వం మీద ఏమీ రియాక్షన్ లేదు, మొదటి నుంచి శ్రీమతి ఇందిరాగాంధీ, మీ కాంగ్రెస్ సంస్కృతి ఒకటి ఉంది. గ్రామాల్లో రైతు కనుక బలపడితే మీ కాంగ్రెస్‌ను ధిక్కరిస్తారని కాంగ్రెసు ప్రభుత్వం భయపడుతున్నారు. మీరు కేవలం పారిశ్రామిక వేత్తలను జేబుల్లో పెట్టుకొని ఈ గుప్త ధనం నాయకులను మీ దగ్గర పెట్టుకొని గుప్తధనంతో దేశాన్నిపరిపాలించాలనే దురుద్దేశం ఈనాడు రైతును మీరు విస్మరించారని ఆరోపణ చేయడంలో ఎటువంటి సందేహం లేదు అని నేను మనవిచేస్తున్నాను. మీరు ఫుడ్‌ప్రొడక్షన్ చూడండి 1988-89లో 129 లక్షల టన్నులు ఉంటే అదిక్రమేపీ 127.71 లక్షల టన్నులకు పడిపోయింది. 1990-91, 123.30 లక్షల టన్నులకు పడిపోయింది. 1991-92లో 119 లక్షల టన్నులపైన ఉంటుంది అని చెప్పి This is the anticipated figure, but మాకు వచ్చిన సమాచారం మీ అధికారుల ద్వారానే 110 లక్షల టన్నులకు మించి ఒక్క గింజ కూడా ఎక్కువ ఉండదు అని స్పష్టంగా చెప్పడం జరిగింది. మీరు మొదటనుంచి మేము చెప్పుకుంటూ వచ్చాము, ఈ సంవత్సరం వర్షపాతం లేదు, ఈనాడు ఖరీఫ్ దెబ్బతింది, ఖరీఫ్ ఆలస్యమైనది, మీ యొక్క సి.ఆర్.పి. పనులు ప్లానింగ్ ప్రోగ్రామ్ లేక కాల్వలకు నీరు నెలరోజులు ఆలస్యంగా ఇచ్చిన కారణంగా ఈనాడు నాట్లు ఆలస్యం అవుతున్నాయి. మేము హెచ్చరించాము మీకు కృష్ణా, గోదావరి జిల్లాల్లో అంతేకాకుండా ఈనాడు వర్షాభావం వెనక్కిపోయి నెల రోజులు ఆలస్యం అయినది, షార్టుడ్యూరేషన్ సీడ్సు యివ్వాలని ఆలోచన మీకు ఉందా? రబీపంట దెబ్బతినకుండా సకాలంలో రెండువపంట కనీసం అట్టి ప్రయత్నం చేశారా? రైతు కష్టపడి కోట్లరూపాయలు ఖర్చు పెట్టి విత్తనాలు సేకరించి నాట్లు వేసుకోన్నాడు. నాట్లకు ఈ ప్రభుత్వం శ్రద్ధ వహించిందా అని నేను అడుగుతున్నాను, రైతు సోదరులు కాంగ్రెసులో లేకపోలేదు. అయ్యా తమకన్నా పెద్దరైతు ఎవరు చెప్పండి, దాళ్వపంట కనుక సకాలంలో వేయకపోతే పంట స్థితి ఎంత ఉంటుందో అదికాకుండా

పంట తగ్గిపోతుంది. ఈ విధంగా మళ్లీ పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. 1992-93లో పంట మీరు తీవ్రంగా నష్టపోతున్నారని నేను మనవి చేస్తున్నాను. కరువు మీద చర్చ అంటే ఎక్కడ కరువు అని అడుగుతున్నారు. కొంతమంది మహానుభావులు. కరువు ఉందో లేదో రాష్ట్రంలో ఈనాడు ప్రభుత్వానికి అంచనా లేకపోతే నేను ఒకటి అడుగుతున్నాను కృష్ణా బేసిన్‌లో రెండవ జోన్‌లో నాగార్జునసాగర్‌లో ఎంత నాట్లు అయినవి. నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల పరిస్థితి ఏమిటి? ఈనాడు ఉత్తర కోస్తాలో పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలో మెట్టప్రాంతం పరిస్థితి ఏమిటి? మీరు ఏమైనా అంచనా వేశారా? ఈనాడు మెరక పైర్లు ఏమైనా వేశారా? ఆముదాలు కాని... అయిల్ సీడ్సు ప్రొడక్షన్ పడిపోయింది అని మీరు చెబుతున్నారు. మూడు లక్షల టన్నుల అవసరం ఉంటే లక్ష టన్నులు పంట పండుతుందని చెబుతున్నారు. మరి ఇటువంటి డెవలప్‌మెంటుకు మీరు తీసుకొన్న చర్య ఏమిటి. అసలు రీసెర్చి అంటూ ఉందా అని నేను అడుగుతున్నాను. ఈనాడు పెస్ట్ అటాక్సు ఉన్నాయి హార్టీకల్చర మీద మీరు కాన్‌సెంట్రేషన్ చేస్తున్నారు. హార్టీకల్చర్ వేస్తున్న మీకు పెస్ట్ అటాక్సు మీరు రీసెర్చ్ రైతులకు సలహా యివ్వడానికి మీకు ఎక్కడైనా వ్యవస్థ ఉందా అని నేను అడుగుతున్నాను. మీరు దీనిని ఏమీ పట్టించుకో లేదు. ఇకపోతే ఫెర్టిలైజర్సు డిస్ట్రిబ్యూషన్ గురించి ఒక్క మాట చెప్పలేదు. గత సంవత్సరం బ్లాకులో తీవ్రంగా అమ్ముతూ ఉంటే రాజకీయపక్ష సభ్యులు కొంత మంది దాని గురించి ఆందోళన కూడాచేశారు. మీ జిల్లాలో కాల్పులు కూడా జరిగాయి. కొంత మంది మరణించారు. రాష్ట్రంలో ఎరువుల పంపిణీ 50 శాతం ఎరువులు ప్రభుత్వం సంస్థల ద్వారా పంపిణీచేయాలని మేము విజ్ఞప్తిచేశాము. మీరు ఏమీ పట్టించుకోలేదు. మార్క్‌ఫెడ్ ద్వారాకానీ ఆగ్రో ద్వారా కాని మార్క్‌ఫెడ్ సొసైటీ ద్వారా పంపిణీ చేయమని చెప్పాము. యిక్కడ లెక్కలు మీరు చూస్తున్నారు. ఎంత పంపిణీ అవుతున్నది. జిల్లాలో వేరే విధంగా ఉంది. రెవ్యూ వేయడానికి ఎరువుల పంపిణీ విధానాన్ని ఎలా చేయాలి? ఏమైనా మిగిల్చారా? స్థానిక సంస్థలను రద్దు చేశారు. ప్లానింగ్ బోర్డు సక్రమంగా రెవ్యూ చేసేది. ఎప్పుడు కాలం పూర్తి అవుతుంది. ఎప్పుడు పీడపోతుందనే చూస్తిరి బ్లాక్ మార్కెటింగ్‌కు కారకులు ఎవరు? ఈరోజు పేపర్లో తమరు చూసే ఉంటారు. అప్పుడే మార్కెటులో ఫర్టిలైజర్సు మాయం అయిపోయిందని చెప్పి. ఓవర్‌నైటు ఎట్లా మాయం అవుతుంది. అసలు ఏ డీలరు దగ్గర ఎంత ఎరువు ఉందో అధికారుల దగ్గర రికార్డ్సు ఉంటే, ఉన్న ఎరువులు మాయమయ్యే అవకాశం ఉండదు. మీకు శ్రద్ధలేదు. మీకు శ్రద్ధ ఉన్న క్రింది అధికారులకు భయం ఉండదు. పైన మీరే ఈ విధంగా మీలో మీరు ఆరోపణ చేసుకొంటే మీరు చెప్పరు. క్రింది అధికారులు ఎవరు పట్టించుకొంటారు? పైన తింటే. మంత్రులకు యింత యిచ్చాము. మేము యింత తీసుకొన్నాము అని స్పష్టంగా చెబుతు న్నారు. There is no secrecy. అస్థితికి దిగజార్చారు. మాకు యిప్పుడు మిత్రులు చెప్పారు. పేపర్లో యిదే దుస్థితి వచ్చిందంటే సిగ్గుపడుతున్నాను. ఆ మాట చెప్ప డానికి శ్రీ రోశయ్యకు ఒక కుక్క బిస్కెట్టు, ముఖ్యమంత్రిగారికి బంగారు బిస్కెట్టు నేను పేపర్లో చూశా. ఈ ప్రభుత్వం అవకాశం యిచ్చింది. ఈనాడు పాలిటిషియన్సు యొక్క సెల్ఫ్ రెస్పెక్ట్ గత మూడుసంవత్సరాలలో ఎంత దిగజార్చారో మీకు మనవిచేస్తున్నాను. ఇంటరెస్టు రిబేటు పరిస్థితి ఏమిటి? కాంగ్రెస్ సభ్యులు కొంతమంది నాదగ్గరకు వచ్చి అడుగుతున్నారు. బడ్జెట్టు ఇన్షియేట్ మీరుచేస్తున్నారు ఇంటరెస్టు రిబేటు ఏమైనా కాస్త తెలుసుకోండి అని అడుగుతున్నారు.

Mr. Deputy Speaker:- The Government is respecting your views so much.

Sri K. Vidyadhar Rao:- Thank you very much. But the fact is zero.5 1/2 శాతం వడ్డీ రిబేటు మీరు యిస్తామన్నారు గత సంవత్సరం యింత వరకు ట్రాన్స్ఫర్ కాలేదు. ఈనాడు 3 1/2 శాతం యింత వరకు బ్యాంకులకు జిల్లాలో వర్తమానం పంపలేదు. What is their policy? What is the implementation? అదిగాక గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి 69 కోట్ల రూపాయలు చిన్న తరహా సన్నకారు రైతులకు ఎరువులు ఎవరైతే కొనుగోలు చేశారో అది వాళ్ల డిస్ట్రిబ్యూటు చేయమని యిచ్చారు. ఏమీ చేశారండీ ఆ 69 కోట్ల రూపాయలు అడిగితే సమాధానం లేదు. ఎప్పుడైనా రెయిజ్ చేస్తే మీరు మా మీద కోప్పడుతున్నారు. దయచేసి మా రెస్క్యూకురండి. తమరు అడగండి ఈ 69 కోట్ల రూపాయలు ఏమీ చేశారో? ఎక్కడికి వెళ్లిపోయినాయి? కాసేపు అరుస్తారు శ్రీ విద్యాధరరావు తరువాత అయన బయటకు వచ్చి మరచిపోతున్నారులే There is onething known as accountability. Everybody here has to account for the deeds and actions he does. Nobody can escape. అది మరచిపోవద్దని మీకు మనవి 1.30 చేస్తున్నా. ఆ అక్కౌంటబిలిటీ గురించి తరువాత వేరే అంశంమీద ఇంకా డిటెయిల్డుగా చెబుమ. తాను అన్నింటికన్నా ముఖ్యంగా ఈనాడు ప్రతి రైతులు, పుగాకు రైతులయొక్క సమస్యల వచ్చినప్పుడే సమస్యగా కనిపిస్తున్నాయి. ఎన్నిసార్లు ఆ సమస్యలు వచ్చినా ముందు జాగ్రత్త చర్య అనేది ఏనాడూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం లేదు. మేము అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చాము. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాములో ఇటు వంటి సమస్య ఉత్పన్నం అవుతుందని స్టేట్ ట్రేడింగు కార్పొరేషనుకు నిధులు కేటాయించడం వారిని మార్కెట్‌లోకి ఎంటర్ చేయించి ఎక్సెస్ పొగాకు కొనిపించి క్రమేణా విడుదల చేయించడం జరిగింది. నాకు తెలుసు. ఆ సంవత్సరం స్టేట్ ట్రేడింగు కార్పొరేషనులో కొన్ని అవకతవకలు జరిగాయి. అవకతవకలు జరిగినంత మాత్రాన ఆ ఆలోచన చెడ్డది అనడానికి సరిపోము. ఏమైనా లోటుపాట్లు ఉంటే వాటిని సవరించి మీరు అమలు చేయండి. పొగాకు రైతులు కాని ప్రత్తి రైతులు కాని ఆందోళన చేసి, రాస్తారోకోలు చేసి, తిరుగుబాటుచేసి, ధర్నాలు చేసి, కాల్పులు జరిగి కొంతమంది మరణిస్తే తప్ప మీ ప్రభుత్వానికి ఏమీ పట్టినట్లు లేదు. పెద్దలు శ్రీ రోశయ్యగారు ఆ ప్రాంతంవారే అధ్యక్షా, తమరు కూడా ఆ ప్రాంతంవారే, మీకు బాగా తెలుసు. దయచేసి ఇప్పుడైనా ప్రభుత్వం ఆలోచనచేసి నిర్ణయం తీసుకొని ప్రత్తి రైతుల, పొగాకు రైతుల నుంచి కొనుగోలు విధానంలో శాశ్వతంగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా ఆలోచించాలి. ఎప్పుడైనా అధిక పంట పండి మార్కెట్లో కొనుగోలుదారు లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా ఆ రైతులను ఆదుకోవాలో ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, పవర్ కట్ గురించి మనవిచేస్తాను. పవర్ కట్‌వల్ల మెట్ట ప్రాంతాలలోని పంటలు ఎంత దెబ్బతిన్నాయో నేను చెప్పనక్కర లేదు ఇన్‌డిస్క్రిమినేట్ పవర్‌కట్ ఉంటున్నది 13 గంటలు పవర్ ఇస్తామని ఇక్కడ చెబుతారు. జనవరి నెలలో 13 గంటలు నేను ఒకటి

అడుగుతున్నాను. The growth of consumption of power is 12½%. Your allocation for power has gone up manifold as per your statement and the figures exhibited. మీరు ఖర్చు చేసింది మీరు చూపుతున్నారు; మీరు ఎలొకేట్ చేసారు, ఖర్చు చేసారు, కాదనడం లేదు. నేను ఈ విషయం ముఖ్య సంపాదకుడు శ్రీ రామోజీరావుగారితో చెప్పాను; విద్యాధరరావుగారూ, మీరు అట్లాగ మాట్లాడతారేమిటి, తెలుగుదేశం గవర్నమెంటులో మీరు పవర్‌ను నెగ్లెక్టు చేయలేదా అని నన్ను అడిగారు; నేను కొన్ని ప్రశ్నలు ఆయనకు వేస్తే మీరు ఆర్టికల్ వ్రాసి ఇవ్వండని అన్నారు, నేను వ్రాసి ఇవ్వలేదు; ఈనాడు ఆయనే ఎడిటోరియల్ వ్రాసాడు. కొద్ది రోజుల క్రితం ఈనాడు పేపరులో వచ్చింది; అది నా దగ్గర ఉంది. మీరు చూడండి; ఎడిటోరియల్‌లో వచ్చింది మీరు ఎన్నో కబురులు చెబుతారు, మేము పవర్ రికూప్ చేసామని. ఏమైనా అంటే శ్రీ రోశయ్యగారు లేచి ఓవర్ నైట్‌పవర్ ఎక్కడినుంచి వస్తుందని అంటారు. నిజమే, ఓవర్ నైట్ రాదు; It takes time to generate. I am an engineer myself. I can understand. నేను ఒకటి అడుగుతున్నాను. There is 12½% growth of consumption. మీరు అగ్రికల్చరల్ కనెక్షన్సు తగ్గించారు. You are not giving on the same rate. కాని తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు వ్యవసాయ రైతుకు 18 గంటలు పవర్ ఇస్తే ఈనాడు మీరు 13 గంటలకు తగ్గించి వేసారు; ఇన్‌డిస్క్రిమినేట్‌గా పవర్‌కట్ జరుగుతున్నది. మీరు రైతులను ఆదుకో లేక పోయారు. ఈనాడు ఆహారపదార్థాలు తగ్గిపోయాయి. మీ ఉత్పత్తి ఏమి అయి పోయిందని అడుగుతున్నాను. ఈనాడు డొమెస్టిక్ పవర్‌కట్, ఇండస్ట్రియల్ పవర్‌కట్, అగ్రికల్చర్ పవర్‌కట్, ప్రతీదీ పవర్‌కట్. ఏమైపోయింది గతంలో ఉత్పత్తి అయిన పవర్ అని అడుగుతున్నాను; కేవలం మీ plant load factors have been come down miserably. రేపు సంతోష్‌రెడ్డిగారు కాని శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు కాని లేచి చెబుతారు; దేశంలో ఉన్నటువంటి ఫ్యాక్టర్సు ఇవి, మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఫ్యాక్టర్సు ఇవి, వాటిమీద మనకు ఎక్కువ ఉంది, విజయవాడ థర్మల్‌పవర్ స్టేషనుకు 8వ సంవత్సరంలో వరుసగా బహుమతి వచ్చిందని చెబుతారు, నేను కాదనడం లేదు; విజయవాడ థర్మల్‌పవర్ స్టేషనుకు బహుమతి వచ్చింది, నిజమే; But compared to the State standards your plant load factors have come down. Your power generation has come down miserably. అని మీకు మనవిచేస్తున్నాను. దీనికి ఉదాహరణగా చెబుతాను. ఎకనమిక్సు స్టాటిస్టికల్ బులిటన్ 1990-91 ప్రింటింగులో ఉందో, ప్రింటు అయి వచ్చిందో నాకు తెలియదు కాని అన్‌అఫిషియల్‌గా I got the statistics. 1990లో 17,087 మిలియన్ కిలోవాట్సు ఉంటే that is only 6.4% growth. నేను అడుగుతున్నాను. Why? When your allocation is more. what has happened to your generation? మీరు 1990లో 273 మెగావాట్లు జనరేట్ చేసారు. ఎక్కడినుంచి వచ్చింది ఆ 273 మెగావాట్లు? When you will commission the projects commenced during the Telugu Desam Party regime? మీకు గుర్తు ఉందో లేదో. నాటి ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు ఆ రోజున ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు; నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ హైడ్రోపవర్ 2 యూనిట్సు,

పెన్నా అహోబిలం 2 యూనిట్సు. 2 x 10 = 20, 2 x 30 = 60, మొత్తం 80 మెగావాట్లు 1991-92 మార్చికల్లా కమిషను చేస్తామని అన్నారు. ఈ రోజుకు కమిషను కాలేదు. These projects were started during Telugu Desam Party regime. ఈనాటికి మీరు కమిషను చేయలేకపోయారు. మీరు పవర్ సెక్టారులో ఎలొకేషను పెంచి ఉంటే ఎందుకు కంప్లీట్ చేయలేకపోయారని అడుగుతున్నాను. You have not been able to commission them as per your own programme. When you have allocated funds, why you have not been able to complete? కారణం ఏమిటని అడుగుతున్నాను. Is it not your poor efficiency of work? అదేవిధంగా నేను ఒక విషయం అడుగుతున్నాను. అయ్యా, ఈనాడు మీరు ఎవరి మీద ఆధారపడ్డారు? నార్ల తాతారావుగారిని చీఫ్ మినిష్టరు గారు స్పెషల్ అడ్వయిజరుగా వేసుకున్నారు. That itself clearly indicates that the policies followed by Mr. N.T. Rama Rao were perfect. ఎందుకంటే He was the Chairman of the Electricity Board. Totally his direction was adhered to during Mr. N.T. Rama Rao's regime. You criticized Mr. N.T. Rama Rao, but today you have no other go than to bring back Mr. Thatha Rao as your Advisor. You clearly indicated that the stand of Mr. N.T.Rama Rao and the policies followed by him were correct. Then why these dark days? It is because, again the Congress Party is responsible అని మీకు నేను మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ రెస్పాన్సిబుల్ అని మీకు మనవి చేస్తున్నాను. రాజీవ్‌గాంధీగారు అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ కాంగ్రెసేతర ప్రభుత్వం తెలుగు దేశం ప్రభుత్వం ఉందని, కాంగ్రెసేతర ప్రతిపక్ష పార్టీలను జాతీయ స్థాయిలో సమైక్య పరుస్తున్నారనే కోపంతో ఆయనను ఏవిధంగా ఇన్సల్టు చేయాలనే దురుద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ నుంచి ప్రతిపాదించిన ప్రతి పవర్ ప్రాజక్టును నిర్లక్ష్యం చేశారు. You have not given permission. Not a single project was cleared. ఆనాడు రాయలసీమ యూటిటేషను లీడరు శ్రీ రాజశేఖరరెడ్డిగారు వెళ్లి గొడవ చేసిన కారణంగా ముద్దనూరు శాంక్షను చేసారు. Thanks to Mr. Rajasekhar Reddy. But it was again proposed by Mr. N.T. Rama Rao and Mr. Thatha Rao together. Then the financial assistance to the Muddanoor Project was also negotiated by Mr. N.T. Rama Rao while Sri T.L. Sankar was the Chairman of the APSEB and we got the financial assistance cleared. ఈవేళ మీరు గ్రౌండు చేసినట్లు కబుర్లు చెబితే ఎలాగ? ఆ రోజున సెవెంత్ ప్లానులో స్పష్టంగా చెప్పడం జరిగింది. It was said that Andhra will go dark after 7th Plan if power projects are not cleared and allocations for power were not increased అని. ఆనాడు వర్కింగు గ్రూప్ క్లియరెన్సు ఇవ్వలేదు, ఎందుకు ఇవ్వలేదు? Because there were no projects. మీరు డబ్బు ఎలొకేట్ చేసుకొని అక్కడ ప్రాజక్టులు లేకపోతే ప్రయోజనం ఏమిటి? ఈనాడు మీరు డబ్బు ఎలొకేట్ చేసి ఏమీ

చేయలేకపోతున్నారు ప్రోజెక్టులు ఉన్నా కూడా. ఆనాడు ప్రోజెక్టులు క్లియర్ అయిలేవు. లేకపోవడంవల్ల ఆ దుస్థితి ఈ ఆంధ్ర రాష్ట్రానికి వచ్చిందని మనవిచేస్తున్నాను. ఆనాడు శ్రీ రామోజీరావుగారితో చెబితే అంగీకరించలేదు. ఈనాడు he has written a beautiful editorial consisting of all the points we had said. if you can go through the editorial, you will understand how the people have come to realise that it is not Mr. N.T. Rama Rao, but the Congress Party is responsible for these dark days. అని మీకు మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఈనాడు మీరు 4 పవర్ ప్రోజెక్టులు ఎప్రూవ్ చేసారు. ఈనాటికి కూడా ఈ ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుందో వారికి ఐడియా లేదు. నిన్న మేము 304 క్రింద పవర్ ప్రోజెక్టులు గురించి ఇచ్చాము. శాంక్షను అయినవి ఎన్ని, గవర్నమెంటు దగ్గర పెండింగులో ఉన్నవి ఎన్ని అని ప్రశ్న వేస్తే ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. The power projects approved by the Government of India are as follows: సింగూరు హైడల్ ప్రోజెక్టు 2 × 7.5 మెగావాట్లు 1990-91లో క్లియర్ అయిందని ఇచ్చారు. జూరాల అంటే ప్రియదర్శిని 6 × 36.9 మెగావాట్లు 1991-92కు క్లియరెన్సు వచ్చిందని ఇచ్చారు. But again I will read out the answer of Mr. Kalpanath Roy, the Hon'ble Minister for Power in the Centre. He said that it is not pending with the Central Government. 1992 సంవత్సరములో క్లియరెన్సు వచ్చిందని చెప్పారు. It was answered by Sri Kalpanath Roy. It is pending with the Central Government. సెంట్రల్ గవర్నమెంటు ఆన్సర ఇచ్చింది. రీసెంట్‌గా 3-8-1992వ తేదీన కల్పనాథ్‌రాయ్‌గారు యిచ్చిన సమాధానములో నాలుగు ప్రాజెక్టులు శాంక్షను అయినవని సమాధానం చెప్పారు. విజయవాడ - థర్డ్‌స్టేజ్, విశాఖపట్నం థర్మల్‌పవర్ స్టేషను 1000 మెగావాట్లకు సంబంధించినది. జూగూరుపాడు దగ్గర ఒకటి, యింకొకటి గోదావరి బేసిన్‌లో గ్యాస్‌బేస్డ్ ప్రాజెక్టు. కాని యిక్కడ ముఖ్యమంత్రిగారు చెప్పేది ఒకటి. కేంద్ర మంత్రిగారు చెప్పేది ఒకటి, ముఖ్యమంత్రిగారు చెప్పేది ఒకటి. Should I say, it is a breach of privilege; otherwise should I say that the Chief Minister is signing the papers without seeing them. This is the indifferent attitude of the Government and also the bureaucracy. ఎక్కడైతే రాజకీయ నాయకులు పరిపాలన పట్ల శ్రద్ధ చూపరో అక్కడ అధికారులు ఏవైనా సంతకాలు చేయించుకుంటారు. నాకు ఒక సంగతి గుర్తుకు వస్తున్నది. నేను చిన్నప్పుడు చదువుకునేటప్పుడు గ్రోయర్ అనే హిస్టరీ టీచరు ఉండేవారు. ఆయన చదివే వారు కాదు ఆన్సరు పేపరు. ఈ స్టూడెంట్ ఎన్ని పేజీలు వ్రాశాడు అనేది చూసేవాడు. 35 పేజీలా. 45 పేజీలు వ్రాశాడా అని చూసి మార్కులు వేసేవాడు. మేము కావాలని కొంటితనంగా ఒకసారి ఏవేవో వ్రాసి ఐస్‌క్రీము అని వ్రాసాము. ఆయన ఐస్‌క్రీము క్రింద అండర్‌లైను చేసి 82 మార్కులు వేశారు. ముఖ్యమంత్రిగారు ఆ నోట్ చదివారా? I will send the answer given by Sri Kalpanath Roy, you have still two years to rule. యికనైనా మీ పద్ధతులు మార్చుకోండి. As I said, you have still 2 years to rule.

యింకొక ముఖ్యమైన విషయం జూగురుపాడు, విశాఖపట్టణం, గోదావరి బేసిన్‌లో గ్యాస్ బేస్డ్ పవరుప్రాజెక్టు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంజూరు అయిన ప్రాజెక్టు. 1989 సంవత్సరములో విశాఖపట్టణం ప్రాజెక్టుకు క్లియరెన్సు వచ్చింది. తరువాత ఫైనాన్షియల్ క్లియరెన్సు వచ్చింది చెన్నారెడ్డిగారి టైములో సంతానంగారితో ఒక కమిటీ – టెక్నికల్ కమిటీ వేశారు అప్పటి ముఖ్యమంత్రిగారు ఒక కంపెనీని దృష్టిలో పెట్టుకుని ఒక మార్గాన వెళ్లారు. యిప్పుడు కొత్తగా వచ్చిన ముఖ్యమంత్రిగారు యింకొక డైరక్షనులో – యింకొక మార్గాన వెళ్లారు. ఈ విధముగా రెండున్నర సంవత్సరాలు వేస్టు అయినది. You have delayed it by 2½ years. The State has lost economically and financially...అని మనవిచేస్తున్నాను యికనైనా నిర్ణయించండి. యింకొక ప్రమాదం వచ్చిపడింది. The Projects are at Jegurupadu, Kakinada and Visakhapatnam. అప్పుడు ఆ రోజున ఓ యన్. జి సి 6 వేల క్యూబిక్ మీటర్స్ కృష్ణా బేసిన్‌లో గేస్ బేస్డ్ చెప్పారు. యిప్పుడు ఓ.యన్ జి.సి 3 వేల చిల్లర క్యూబిక్ మీటర్స్ ఎవైలబుల్ అని చెప్పారు. The Gas at Kakinada is assured. What about Jegurpadu? What about the total gas assured? Whether the Jegurpadu is again in doll-drums? సగానికి సగము తగ్గిపోయిందని చెప్పారు. Are you prepared to supply details? శ్రీ బాలయోగిగారు ప్రశ్న వేస్తే చెప్పారు పార్లమెంటులో "What is the actual position of Power Stations?" ఆనాడే – గత ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రత్యేకంగా గ్యాస్‌బేస్డ్ పవరు ప్రాజెక్టు విషయంలో ప్రత్యేకంగా ప్రయివేటు గ్యాస్ కార్పోరేషను ఏర్పాటు చేసి 51 పర్సంట్ కార్పోరేషను పెట్టుకుని 49 పర్సంటు ఎలక్ట్రిసిటీ బోర్డు పెట్టి టెక్నికల్ అసిస్టెన్సు లభ్యము అయ్యేటట్లు చూడాలని, డిలే కాకుండా అప్పుడు పెడితే– టోటల్‌గా రద్దు చేశారు. సెలక్షను పెడితే ఏదో ఒక కంపెనీ పేరు. పెట్టారు. తరువాత గ్లోబల్ టెండర్సు పెట్టారు. 304లో డిటెయిల్స్ లేవు. What is the position of Balemela Project? What is the stage of it? ఎన్నో ప్రాజెక్టులు ఈనాడు పెండింగులో ఉన్నాయి. ప్రధానమంత్రి మన రాష్ట్రానికి సంబంధించిన వారు. వారి మీద ఒత్తిడి తేసుకుని రావాలి. రోశయ్యగారు పవరు మినిష్టరుగా ఉన్నప్పుడు వారు ఏలూరు వచ్చినప్పుడు పత్రికల వారి ద్వారా అడిగించాను. — ఆ ప్రాజెక్టు ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో బలిమెల పవరు ప్రాజెక్టు ఉంది. సివిల్ వర్క్సుకు అక్కడ కలెక్టరుగారు పర్మిషను యివ్వలేదు. 165 మైళ్ల దూరములో గ్రామాలు ఉన్నాయని చెప్పి బ్లాస్టు చేయడానికి ఆయన అనుమతి యివ్వలేదు. As a Chairman of Public Undertakings Committee, I have visited. ఒరిస్సాలో ప్రాజెక్టు లేదని మినిష్టరు గారు చెప్పారు. తరువాత కరెక్టు చేసుకున్నారు. ఈ ముఖ్యమంత్రిగారు బిజుపట్నాయక్ గారితో మాట్లాడినాను. మాది చేతల ప్రభుత్వం, మాటల ప్రభుత్వము కాదని చెప్పారు. What is the stage of Belemela, you have not stated. 60 మెగావాట్ల పవరు జనరేషను వచ్చేది. 1978 సంవత్సరము నుంచి ఈ రోజువరకు ఆగిపోయింది అక్కడ కలెక్టరు సివిల్ కన్‌స్ట్రక్షన్సుకు అనుమతి యివ్వని కారణంగా ఆగిపోయింది. మీరు ఎగ్రికల్చరల్ పవరు కనక్షన్సు ఎన్ని యిస్తున్నారు. మెట్ట ప్రాంతములో పరిస్థితి ఏమిటి? ఈ మధ్యన ఆర్.ఇ సి. వారు ఒక నిర్ణయం చేశారు. ఎగ్రికల్చరల్ కనెక్షను విషయంలో సబ్సిడి ఎత్తి వేయాలి అని చెప్పారు. 10 వేల రూపాయల సబ్సిడి ఎత్తి వేశారు. యిప్పుడు మీరు రైతులను ఏవిధంగా ఆదుకుంటారు?

Mr. Deputy Speaker:- How much time you will take?

Sri K. Vidyadhara Rao:- Please allow me few more minutes. If there is anything against the people let me know, Sir. కేంద్రములోను, రాష్ట్రములోను మీ ప్రభుత్వాలే ఉండడము వలన మీరు ఇరకాటములో పడడము — కాదనలేక వారు చెప్పిన దానికి డూ డూ బసవన్న అంటు తల ఊపడం జరుగుతున్నది· మీరు ఆ విధముగా కాకుండా రాష్ట్ర ప్రజానీకం గురించి ఆలోచించండి· యిక ఇండస్ట్రీకి వస్తే ఇండస్ట్రీ గురించి గత ప్రభుత్వము నిర్లక్ష్యం చేసింది కార్మిక మంత్రిగారు విమర్శించుతూ ఉండేవారు· యిప్పుడు ఇండస్ట్రీ గురించి మీ కేటాయింపులు మాట ఏమిటి? 50 పర్సంటుకు తగ్గించారు· 5 టు 2·5కు వచ్చింది 8·7 నుంచి 1·7 పాయంటుకు పడిపోయింది· Industrial growth has come down. ఇండస్ట్రీ ఎందుకు దెబ్బతింది· What happened to major industries? కాకినాడపోర్టు డెవలప్‌మెంటు గురించి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు 130 కోట్ల రూపాయలు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీనివాసుల్‌రెడ్డిగారు ఆర్ అండ్ బి మినిష్టరుగా ఉన్నప్పుడు యిస్తే – యింతవరకు జరిగిన డెవలప్‌మెంట్ ఏమిటి? ఎంత ఇన్‌ఫ్లేషనుకు కారణం అయిందో ఆలోచించారా? You were not able to fix the agency. యస్·ఆర్ ఏజెన్సీస్‌కు యివ్వడమా? యింకొక కంపెనీకి యివ్వడమా? అనే ఆలోచనలో ఈ రెండున్నర సంవత్సరములు గడిపారు అని ప్రజలు అనుకుంటే మీరు కాదని చెప్పే పరిస్థితులో ఉన్నారా అని అడుగుతున్నాను· యస్·ఆర్ కంపెనీకి చెందిన ఒకాయన నాకు తెలిసిన వారు ఒక అతను చెప్పారు· రెండు క్రింద స్ప్లిట్ చేసి సుబ్బరామిరెడ్డిగారికి కె·యస్· రావుగారికి — ఆయన రూలింగు పార్టీలో ఉన్నాడో లేదో తెలియదు, ఎకామొడేట్ చేయాలని ఉద్దేశ్యములో ఉన్నారని ఆయన చెప్పగా విన్నాను· 60 కోట్ల రూపాయలతో ఒక కన్‌సోర్టియంకు 70 కోట్ల రూపాయలతో ఒక కన్‌సోర్టియంకు యివ్వాలనే ఆలోచనతో ఉన్నారని, విద్యాధరరావుగారూ ప్రభుత్వానికి ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు· ఎందుకు యిటువంటి ఆలోచనలతో ఉన్నారో చెప్పాలి· కానీ ఫయినలైజ్ చేయడం
1·50 లేదని అన్నారు· రోశయ్యగారు ప్రెజెంట్ చేసిన బడ్జెటులో కాకినాడ పోర్టును డెవలెప్ చేయ
మ· బోతున్నామని ఆనాడు ఇచ్చారు స్టేట్‌మెంట్ ఇంతవరకు దాన్ని టేకప్ చేయలేదు· ఈనాడు పరిశ్రమల సంగతేమి? పబ్లిక్ అండర్‌టేకింగ్స్ సంగతి ఏమి? మీ పాలసీ ఏమి? ఒక ప్రక్క రిప బ్లిక్ ఫోర్జ్ కంపెనీని, ఆల్విన్, ఏ·పి· స్టీల్స్, అజంజాహీమిల్స్‌ను అమ్మేస్తున్నారు· మీ పాలసీ ఏమిటోస్పెల్ అవుట్‌క్లియర్గా· పోర్ట లీడర్సుతో డిస్కస్ చేసి డిసిషన్ తీసుకోండి· ఇది చేయకుండా నిర్లక్ష్యము చేస్తే — Where are we going? What is your Policy?అని అంటున్నారు· ఉదాహరణకు — you take Andhra Pradesh Steels and when Mr. Abraham was the M.D., it was running in profits మనము ఎక్కడకు పోతున్నాము? 4 వేల టన్నులున్న ప్రొడక్షన్ అది 5,600 టన్నులకు పెరిగింది· కేవలం రోలింగ్ మీద మీరు ఎస్టాబ్లిష్ చేయలేక పోవడంవల్ల, అది లాస్‌లో నడుస్తున్నది· ఈనాడు రోలింగ్ మీద మీరు పెట్టగలిగితే లాభాల్లోనడుస్తుంది·

When there is a great future.అటువంటిది కూడా మీరు ఎందుకు నెగ్‌లెక్టు చేస్తున్నారు? ఎయిర్‌పోర్ట్‌ను గురించి ఏనాడో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌గా చేస్తామని అన్నారు. మధవరావ్‌సింధ్యా పార్లమెంటులో సమాధానము ఇస్తూ. There is no question of modernisation of Hyderabad Air-port.అని అన్నారు. మీరు ఏమి చేస్తున్నారు? ఆనాడు వాగ్దానాలుచేసి, ఈ రోజు చేయకుండా పోతే – మీరు ఎందుకు మాట్లాడకుండా కూర్చున్నారు? What are you doing?ఏమీ పట్టించుకోకుండా నిర్లక్ష్యము చేస్తే ప్రజలు క్షమించరు.

ఇర్రిగేషన్ గురించి పదే పదే మనం అనుకొంటున్నాము. ఈనాడు ఉదయం చూశాము గత మూడు రోజులుగా చూశాము. తెలంగాణా సభ్యులు ఏవిధంగా ఆందోళన చెందుతున్నారో అందరికి తెలియనిది కాదు. వారి ప్రాంతము నిర్లక్ష్యము చేయబడుతున్న దని అంటున్నారు. అదేవిధంగా రాయలసీమ ప్రజలు వారి ప్రాంతము నిర్లక్ష్యము చేయ బడుతున్నదని ఆందోళన చెందుతున్నారు. ఆంధ్ర ప్రాంతము డెవలెప్ అవుతుందని అనుకొన్నాము. వారికిచ్చిన హామీలను నిలబెట్టుకోలేని దుస్థితిలోవున్నాము. 12–15 ఎకరాల భూమిని ల్యాండు సీలింగ్ ప్రకారం ఇచ్చినటువంటి దాన్ని పంట పండించే విధంగా కాపాడలేని స్థితిలో ఈ ప్రభుత్వముంది. కృష్ణా, గోదావరి బేసిన్ కూడా సర్వనాశనమయ్యే పరిస్థితిలోవుంది. ఈనాడు అది రాష్ట్రానికే కాదు అన్నపూర్ణ భారత దేశానికే అన్నపూర్ణ అది. అటువంటి బేసిన్ పరిస్థితి అట్లా వుంది. కారణం ఏమిటి? Because you are not able to fix your priorities.ఇందాకా నేను మనవి చేశాను. 8వ ప్లాన్‌లో you should have given a terrific stepping in Irrigation. ఇర్రిగేషన్‌కు అధికంగా ఎలొకేషన్ చేయవలసి వుంటే ఎలొకేట్ చేయకుండా తగ్గిస్తే ఏవిధంగా సమస్యను పరిష్కారం చేస్తారు? ఉదయం ప్రతిపక్షనాయకులు అన్నట్లుగా, కావేరి ఎవార్డు విషయంలో ధైర్యంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రులు తిరుగుబాటుతనం చేసి, తిరగ బడితే, ప్రధాన మంత్రికి గత్యంతరంలేక కలుగజేసుకొని స్టే చేశారు. కావేరి ట్రిబ్యునల్ అవార్డు మీద కలుగ జేసుకొని ఈనాడు తమిళనాడు ఇంటరెస్టును కాపాడటానికి he took a decision, against Mr. Bangarappa against his own Chief Minister.ఈనాడు ప్రధానమంత్రిగారు మన రాష్ట్రానికి చెందినవారు. ఈనాడు ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరుగుతూ వుంటే ఎట్లా మాట్లాడకుండా వుంటున్నారు? 1992–93 లో ఈనాడు కరువు వచ్చిన కారణంగా వర్షపాతం తగ్గిపోయినందువల్ల, ఎగువ ప్రాజెక్టు లన్నీ ఫిలప్ అయి, మన రాష్ట్రానికి రావలసిన నీటిని రానీయకుండా చేయడంవల్ల, ఇన్ని రోజులు మన ప్రాజెక్టులు నీరు లేకుండా వుండిపోయాయి. How many days, they were empty because of this feature. ఇటువంటి ప్రమాదం వుందనే ఉద్దేశముతోనే ఎక్సెస్ వాటరును మనము వాడుకోడానికి అవకాశం ఇచ్చారు. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం ఎక్సస్ వాటరును వాడుకోడానికి అవకాశం వచ్చింది ఈ ఎక్సస్ వాటరును వాడుకుంటూ వుంటే తెలుగుగంగ ప్రాజెక్టులాంటి, ఎస్.ఎల్.బి.ఎ. లాంటి అదేవిధంగా ట్విన్‌సిటీస్‌కు వాటరు, ఇతర తెలంగాణా ప్రాంతానికి చెందిన ఇర్రిగేషన్ సిస్టంను డెవలెప్ చేసుకోవలెనని అనుకొంటే, ఈనాడు ప్రధానమంత్రి ఇంతవరకు ఇంటర్ ఫియర్ అయ్యారా? అంటే కారణం Because there is no response. There

is no response. There is no fight for your right - of the Hon'ble Chief Minister or the Government of Andhra Pradesh. మీరు వూరికెవుండడం వల్ల ఈనాడు ఈ రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నది. నిన్న గాక మొన్న తుంగభద్ర వ్యవహారం వచ్చినప్పుడు, తుంగభద్ర నీరు మన కె.సి. కెనాల్‌లోకి రావలసి వచ్చినప్పుడు, బంగారప్పగారు ఏమి స్టాండ్ తీసుకున్నారు? I am not going to decide it now. When time comes, I will decide it. వాళ్ళు మనకు రావలసిన నీరు రానియకుండా చేయడానికి సిద్ధపడితే, మీరు ఏమి చేస్తున్నారు? దానిమీద ప్రభుత్వము యొక్క రియాక్షన్ ఏమి? You have not re-acted till now. So, you are not bothered about the Backward area development. నాలుగు మాసాల క్రితమే ముఖ్యమంత్రిగారికి నేను జవాబు వ్రాశాను. The attitude of the Government is giving an opportunity for the serpant of religion from the realities. మీరు జాగ్రత్తపడకపోతే ప్రాంతీయ తత్వానికి అవకాశమిస్తున్నారనేది, ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టుతున్నారనేది క్లియర్‌గా అర్థమవుతుంది. రాష్ట్రము సర్వనాశనం అయ్యే పరిస్థితి వుంది. ఇప్పటికే అనేక ఉద్యమాలతో రాష్ట్ర ప్రగతి దెబ్బతినే పరిస్థితి వుందని హెచ్చరిస్తూ జవాబు వ్రాస్తే, I did not even get a reply for that letter. దీన్నిబట్టి, పరిష్కారముచేసే పరిస్థితి కూడా నాకు కనిపించడం లేదు. తమరికి తెలుసు, కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టాలో మీడియం, మైనర్ ఇరిగేషన్ డ్రెయిన్స్‌కు ఈనాడు మరమ్మత్తు కాలువలను మురికి కాలువలు చేసి, చిన్న మురికి కాలువలను మరమ్మత్తు చేయకపోతే ఏవిధంగా పరిస్థితి బాగుపడుతుంది? చెన్నారెడ్డిగారు రైతులకు ఎస్యూరెన్స్ ఇచ్చారు. ఈనాడు ముఖ్యమంత్రిగారు మెమొ ఇచ్చారు ఏమంటే, సి.ఆర్.పి. వర్క్సు వున్నంత వరకు ఒక్క రూపాయ కూడా అక్కడ ఖర్చు చేయడానికి వీలులేదని ఆదేశాలు ఇచ్చారు. అంతే ఒక ముఖ్యమంత్రిగారు వచ్చి ఒక ఆదేశం ఇస్తారు. రేపు యింకో ముఖ్య మంత్రి వచ్చి యింకో ఆదేశం ఇస్తారు. ఇప్పుడేదో జనార్ధనరెడ్డిగారు మారుస్తారని అన్నారు. రేపు యింకొ ముఖ్యమంత్రి వస్తే ఈయన చేసినవన్నీ రద్దు చేస్తారా? Where is the continuity? Where is the sanctity of the Government in taking its decision? Is it going to.... నోరున్న వానిదే మాటనా? న్యాయం లేదా? ఈనాడు రామచంద్రరెడ్డిగారు మైనర్ ఇరిగేషన్ మంత్రి అయి నప్పటికీ, దురదృష్టవశాత్తుగా ముఖ్యమంత్రిగారు కూడా ఈనాడు ప్రధాన ప్రతిపక్షములో వున్నట్లయితే ఇటువంటి సెన్సిటివ్ ఇస్యూస్‌మీద స్పందించి వుండడానికి అవకాశం వుండేది. వారు కూడా లేదు. దీనిమీద ఈ మైనర్, మీడియం ఇరిగేషన్ డ్రెయిన్స్ మీద మరమ్మత్తు విషయంలో ఏమి నిర్ణయం తీసుకుంటారో చెప్పాలి.

తెలుగుగంగ గురించి నేను చెప్పక్కరలేదు. గత శాసనసభలో తమరు కూడా ఇక్కడ శాసనసభ్యులే. పాపం, మైసూరారెడ్డిగారు, మిత్రులు, "తెలుగుగంగ" అని ఎంతగానో విమర్శచేశారు. ఎన్నో పాటలు పాడారు. దివాకరరెడ్డిగారు, రాజశేఖరరెడ్డిగారు దామోదర రెడ్డిగారు వగైరా వగైరా ఎన్నో పాటలు పాడారు. గత రెండు సంవత్సరాలుగా తెలుగు గంగకు చేసిన కేటాయింపులు ఎంత? తమిళనాడిచ్చిన 60 కోట్లు కేటాయింపు పోతే, మా కథ ఏమిటో మీ భాగోతం ఏమిటో తెలుస్తుంది. మహా అంటే మరొక 3-4 కోట్లు ఖర్చు

చేసి వుంటారు. ఈ సంవత్సరం ఎంత? ఎకనామిక్ ట్రెండ్స్‌లో 60 కోట్లని, డిటెయిల్డు ఇరిగేషన్ బడ్జెటులో 54 కోట్లని వుంది ఈ వ్యత్యాసము ఎందుకు? ఈరకంగా మీరు కేటాయిస్తే, ఎప్పుడు పూర్తి అవుతుంది? తెలుగుగంగకు 120 కోట్లు కేటాయిస్తామని అన్నారు. ఏమైంది? గాలేరు, నగరికి నాకు బాగా గుర్తుంది. జనార్ధనరెడ్డిగారు ముఖ్య మంత్రి అయిన కొత్తలో – రాజశేఖరరెడ్డిగారు – కడప పబ్లిక్ మీటింగులో జనార్ధనరెడ్డి గారు చెప్పారు. ఏమని 50 కోట్లు జూరాలకు కేటాయిస్తామని అన్నారు. నేను ఎక్కడ వెనకబడిపోతానోనని మైసూరారెడ్డిగారు రాజధాని నుంచి ఇచ్చారు అభినందిస్తూ ముఖ్య మంత్రిగారిని. తీరా బడ్జెటులోకి వచ్చేసరికి కేవలం 10 కోట్లు మాత్రమే కేటాయించారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, ఒక సబ్‌మిషన్.

శ్రీ కె. విద్యాధరరావు – అయ్యా. ఈ స్పందన ఎందుకు? బడ్జెటులో చూపించండి మీ కేటాయింపులు. There is no submission Sir.

Dr. M.V. Mysoora Reddy:- Sir, let me clarify it Sir, He has mentioned my name - not once - but twice he mentioned my name. ఆయన తెలుగుగంగ గురించి – ఆయన జ్ఞానం అపారము. తెలుగుగంగ గురించి మేము మాట్లాడింది – మద్రాసుకు, నెల్లూరుకు నీళ్ళు పోతున్నాయి – కానీ రాయలసీమలో వుండే ప్రాజెక్టులు పూర్తి చేయమని వారి నాయకున్ని అడిగాం సార్. తెలుగుగంగ వద్దని చెప్పలేదు. క్రింద డబ్బులు ఖర్చు చేస్తున్నారు. మద్రాసు నుండి వచ్చిన డబ్బులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారు? ఆయన ఎంత ఖర్చు పెట్టింది నేను సంబంధించిన మినిష్టరును అయివుంటే, ఖచ్చితంగా సమాధానము చెప్పివుండేవాడిని. క్రింద ఖర్చు చేస్తున్నారు, రాయలసీమకు ఖర్చు చేయలేదు. రాయలసీమ ప్రాంతములో ఖర్చు పెట్టమని అన్నానేగాని తెలుగుగంగ వద్దని అనలేదు. తెలుగుగంగకు తక్కువ ఖర్చు చేశారని అనలేదు. తరువాత, వారు చేసిన నిర్వాహకాన్ని ఇప్పుడు సరిదిద్దవలసి వస్తున్నది. రేపు ఎట్లా డిస్కషన్ జరుగుతున్నది కదా? అప్పుడు చెబుతాను. వారికన్నామాకు ఎక్కువ ఆవేదన వుంది. మాకు అప్పుడు వాళ్ళు 7 సంవత్సరాలలో చేసిన అవస్థ వారు పెట్టిన అవస్థ అందరికి తెలిసిందే. అవి సరిదిద్దడానికే ప్రయత్నము చేస్తున్నాము కానివారు అన్నట్లు వూరికె ఏమీ ఖర్చు చేయలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– తెలుగుగంగ గురించి నాకు అనుభవం లేదు. నేను రాయలసీమ వాడిని కాదు కదా? పాపం మంత్రిగారు రాయలసీమ వారు అయ్యా. ఈ 3 సంవత్సరాల నుండి మీ ప్రభుత్వము ఎంత ఖర్చు పెట్టింది? ఎంత కేటాయించారు? తెలుగు దేశం అధికారంలో వున్నప్పుడు, రాయలసీమలో – In annual plan, how much the allocation was made?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అంతా మద్రాసు ప్రాంతానికి నీరు పోవడానికి ఖర్చు పెట్టి కూడా మాట్లాడుతున్నారు. అది తీసి మాట్లాడమనండి. ఎంత ఖర్చు పెట్టారో రాయలసీమలో ఏడు మాసాలలో ఇరిగేషన్ బడ్జెటులో ఈ రెండు సంవత్సరాలలో ఇరిగేషన్

2.00 మ. బడ్జెటు క్రింద రాయలసీమ ప్రాంతములో ఎంత ఖర్చు పెట్టింది నేను చెప్పగలను. తొందర లేదు. ప్లాన్ అండ్ నాన్ ప్లానులో రాయలసీమకి ఏన్యువల్ ప్లానులో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంత ఖర్చు పెట్టింది, దాని ముందు ఎట్లా ఉందోగాని ఈ మూడు సంవత్సరాలో మీరు ఎంత కేటాయించారు చెప్పండి. తప్పు ఏమి ఉంది. మీరు అదనంగా ఖర్చు పెట్టి ఉంటే ప్రజలకు తెలియచెప్పండి. తరువాత తెలుగుగంగకి మంచి నీళ్ళు తీసుకు వెడుతున్నారు రాయలసీమకి ఇరిగేషనుకి కావాలి అన్నారు. మహానుభావా మరచిపోయావేమో ఒకసారి రెవ్యూ చేసుకో నీ యొక్క వివరాలు. మీరు కేవలం మంచినీళ్ళు ఇవ్వడానికి ఆనాడు ముగ్గురు ముఖ్యమంత్రులు 15 టి.ఎం.సి.లు తమిళనాడుకి మంచి నీళ్ళు ఇవ్వాలని ఆలోచిస్తే దానిని ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద మార్చి గ్రావుండు చేసింది ఎవరో కూడ తెలుసుకో. పోనీ నువ్వు తెలుసుకోకపోతే అక్కడ రాయలసీమ ప్రజానీకానికి తెలుపు దీనిని గురించి మనిద్దరము ఇక్కడ చర్చించుకుంటే టైము వృధా కాబట్టి దయచేసి అడ్డమురావద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఈనాడు మీరు చూశారు. పులిచింతల, వంశధార. ఈనాడు పులిచింతల ఉన్నట్లయితే ఈనాడు కృష్ణ సెకెండు జోన్‌కిగాని టెయిల్ ఎండ్ ఏరియాస్‌కిగాని నాగార్జునసాగరు క్రిందగాని ఎంత ఈనాడు స్టెబిలైజు అయ్యేదో ఆయకట్టు ఆలోచించండి. సముద్రంలోకి వృధాగా పోయే నీరు కొంత నిలబెట్టి ఈనాడు మనం ఇరిగేషన్‌కి ఉపయోగించుకునే అవకాశం లేదు. పులిచింతల ఉంటే ఎంత ఆయకట్టు అయితే మరి పులిచింతల క్రింద స్టెబిలైజు చేయగలుగుతామో అంత వీరు మీరు ఇతరప్రాంతాలకు డైవర్టు చేయడానికి అవకాశం ఉంది. ఇవి అన్ని ఎందుకు చెబుతున్నానంటే అధ్యక్షా. The only solution - what do you call, a combined development of Andhra Pradesh, as said for both Rayalaseema and Telangana and Andhra Regions can only be achieved if Godavari basin water is diverted to Krishna. దీనికి పోలవరం ఒకటే దీనికి అన్సర్, అని చెప్పి మీకు మనవి చేస్తున్నాను, అధ్యక్షా. There is a precedence in this country, wherein any Irrigation projects hydal projects have been taken over as National projects.మనము చూశాము మధ్యప్రదేశ్‌లో, గుజరాత్‌లో మీరు నేషనల్ ప్రాజెక్టు క్రింద ఈనాడు టేకప్‌చేసిన సందర్భాలు ఉన్నాయి కేంద్రంలో, జోక్యము చేసుకుని ప్రధాన మంత్రిగారు చేసిన సందర్భాలు ఉన్నాయి. మరి అటువంటప్పుడు ఈ పులిచింతల ప్రాజెక్టు వల్ల ఆంధ్ర రాష్ట్రంలో అనేక సమస్యలు, ప్రగతి సాధించడానికి అవకాశం ఉన్న ఎందుకు ప్రధాన మంత్రిగారు కలుగజేసుకోరు అని నేను అడుగుతున్నాను. Why is the Chief Minister not insisting on it? How are you going to answer the Telugu Ganga requirements? How are you going to answer all other projects? మీరు ఈనాడు గోదావరి వాటర్ కృష్ణాకు డైవర్టు చేయకపోతే. How are you going to answer other projects of Telangana and backward Royalaseema areas? ఇది డెవలప్ చేయాలి అంటే ఏ విధంగా మీరు సమాధానం చెప్పగలుగుతారు Only the Polavaram is the answer. అని చెప్పి మీకు మనవి చేస్తున్నాను. కాబట్టి పులిచింతల కూడ కంబైన్డు ప్రాజెక్టు క్రింద టేకప్ చేస్తే తప్ప మీరు చేయలేరు. ఇవి అన్ని ఎందుకు చెబుతున్నానంటే అధ్యక్షా, ఈ రాష్ట్రానికి తీరని లోటు జరుగుతోంది.....

శ్రీ ఎం. ఓంకార్:- సర్, పోలవరం ప్రాజెక్టు ఉండవలసిందే. చాల ముఖ్యమైనదే గోదావరి నీరును కూడా చాల వృధాగా సముద్రములోనికి పోతోంది అది కృష్ణకు మలప వలసిందే, స్టెబిలైజు చేయవలసిందే. పోలవరం పైన ఇచ్చంపల్లి ప్రాజెక్టు అన్నది ఒకటి ఉన్నది. అది ఎవరి దృష్టిలో అయినా ఉన్నదా? ఇచ్చంపల్లి తెలంగాణాకు ఉపయోగ పడే అత్యంత కీలకమైన ప్రాజెక్టు, దీని క్రింద ప్రభుత్వంగాని మంత్రుల ఉపన్యాసాలలో గాని లేదు. ఎవరిలోనూ లేదు. మీది ప్రధానమైన ప్రతిపక్షం కాబట్టి పైన ఉన్నటువంటి ఇచ్చంపల్లి ప్రాజెక్టు కట్టకుండా క్రింద ఉన్న ప్రాజెక్టు గురించి నొక్కి చెప్పడం అనేది, దీనిని గురించి మీ అభిప్రాయం ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:- పెద్దలు ఓంకార్‌గారు మరచిపోయారు. నేను ఇందాక ఒకటే చెప్పాను. Diversion of Godavari water to Krishna through Icchampally or Polavaram - Yes - Icchampally is also an important one and Polavaram is also equally very important one. నేను కాదనడం లేదు. డెఫినేట్‌గా ఇచ్చంపలిగాని పోలవరంగాని నేషనల్ ప్రాజెక్టు క్రిందే టేకప్ చేసేందుకు అన్నాను. Polavaram is useful for Hydro-electricity generation. మీరు 770 మెగా వాట్లు జనరేట్ చేయడానికి అవకాశం ఉంది పోలవరం దగ్గర. అందుచేత పోలవరం ప్రాజెక్టు గురించి చెప్పాను. ఇచ్చపంల్లి మనకు అంత పవర్ రాదు.

శ్రీ ఎం. ఓంకార్:- గోదావరి నీరు కృష్ణలోనికి డైవర్టు చేయాలి అంటే పోలవరం నుంచే సాధ్యం అవుతుంది అన్ని రకాలుగా గూడాను. ఇచ్చపంల్లి ప్రాజెక్టు నుంచి కృష్ణలోనికి డైవర్టు చేయడం సాధ్యం కాదు, ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఏదైతే ఉన్నదో తెలంగాణా ఏరియలో పెద్ద ఎత్తున లక్షలాది ఎకరాలు భూమిని సాగు చేయడానికి మేలు ఉంది. అదే శ్రీరామసాగర్ ప్రాజెక్టు తరువాత ఇది ఒకటి మాత్రమే ఉంది. రెండవది ఏమిటంటే అది మల్టి పర్పస్ ప్రాజెక్టు పెద్ద ఎత్తున హైడ్రో ఎలట్రిసిటీ కూడ జనరేట్ చేయవచ్చు. కాకపోతే ప్రక్కన ఉన్నటువంటి మిగతా రాష్ట్రాలకు మనకు ఒప్పందం ప్రకారంగా వారికి ఎంత షేర్ ఎంత అని ఉంటుంది. కాబట్టి మీరు మొదలు ఉన్నటువంటి ప్రాజెక్టుకి కూడ తగినంత ప్రాధాన్యత ఇవ్వవలసింది ఏదైతే ఉందో కాస్త అందరి నోర్ల నుంచి రావలసిఉంటుంది.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఇకపోతే సి·ఆర్·పి· వర్క్సు అధ్యక్షా, స్కోప్‌ను రికన్‌స్ట్రక్షన్ ప్రోగ్రాములో వరల్డు బ్యాంకు టీము వచ్చింది· డామేజి అయిన ప్రాంతంకి ప్రపంచ బ్యాంకులో ప్రతినిధులు వచ్చి దానిని సమీక్షించడం జరిగింది· రాష్ట్రం అంతా కూడా చేయడం జరిగింది· మంజూరు అయిన దాంట్లో ఈనాడు Pennar Delta was not included - what about the Nellore District works - and linked with Karnataka....

(Interruptions)

This is the job of the Major Opposition to seek the clarification.

Sri J.K. Reddy:- Sir, he is mentioning the districts of Nellore and....

Sri K. Vidyadhara Rao:- I have raised the issue many time I cannot repeat. There is a manual given to all the Legislators. There is a manual given to us over a period of three years.

(Interruptions)

ఈ సి·ఆర్·పి· వర్క్సు గురించి తమరు కూడ ఉన్నారు· చెన్నారెడ్డిగారు మీటింగుకి పిలిచి నప్పుడు There is a manual given to us about this.

(Interruptions)

మూడు సంవత్సరాలు సి·ఆర్·పి· వర్క్సు అని 1990-91, 1991-92, 1992-93 అని చెప్పి పుస్తకాలు ఇచ్చారు· అందులో నెల్లూరు జిల్లా ప్రస్తావన లేదు· ఆ రోజున యానాది రెడ్డిగారు కావలి ఎం·ఎల్·ఏ· గారు ప్రస్తావిస్తే ఆ ప్రసక్తే లేదని చెన్నారెడ్డిగారు ఆ రోజు చెప్పడం జరిగింది· ఈవేళ మీరు నెల్లూరు ఉంది అని అంటే ఎట్లా? లేకపోయి నప్పుడు కేవలము నెల్లూరు జిల్లాకు చెందినవాడు ముఖ్యమంత్రి కాబట్టి మీరు పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా జిల్లా, తూర్పుగోదావరి జిల్లా గుంటూరు జిల్లాలకు తీరని అన్యాయం చేసి అక్కడ జరగవలసిన మరమత్తు పనులు జరగకుండా చేసి ఈనాడు ఫండ్సు అన్ని డైవర్టు చేసి 57 కోట్ల రూపాయలు ఇప్పటివరకు నెల్లూరు జిల్లాలో ఖర్చు పెట్టారు· ఎక్కడనుంచి తీసుకువచ్చారు ఈ 57 కోట్ల రూపాయలు· ఈనాడు ఇది మూడు సంవత్సరాలు అయింది· మైనర్ ఇరిగేషన్ టాంక్సు పశ్చిమగోదావరి జిల్లా తూర్పుగోదావరి జిల్లాలలో గండ్లు పడి ఉన్నాయి ఇంతవరకు గండ్లు కూడ పూడ్చ లేదు·

శ్రీ సి·వి· శేషారెడ్డి (సర్వేపల్లి):- మేము చాలెంజి చేస్తున్నాము· అసత్యాలు చెబితే ఎట్లా? చెన్నారెడ్డిగారే శాన్‌క్షన్ చేయించారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శేషారెడ్డిగారూ మీరు కూర్చోండి. ఫాక్ట్సు మీకంటే నాకు ఎక్కువ తెలుసు. ఆ మీటింగులో నేను కూడ ఉన్నాను. ఇప్పుడు మీరు రిప్లయి ఇవ్వవలసిన అవసరం లేదు. తరువాత మీరు రిఫర్ చేయడానికి మీకు ఏంపుల్ ఆపర్చ్యూనిటీ ఉంది.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఎంత దుస్థితి అంటే రెండు లక్షలు, లక్షా 50 వేలు పెట్టి మరమత్తు చేయవలసిన పంచాయతీ రాజ్ మైనర్ ఇరిగేషన్ టాంక్సు ఇంత వరకు పూర్తి అవలేదు; మహానుభావా ఈ డబ్బు అంతా కూడ అక్కడికి డైవర్టు అయింది. ఏలూరు పట్టణానికి మూడు సంవత్సరాలలో మీరు ప్రోగ్రాము పెట్టారు. అదే విధంగా పశ్చిమ గోదావరి మురుగు పరిష్కారానికి అని పెట్టారు. రూపాయి ఖర్చు పెట్టకుండా ఈ నిధులు అన్ని మీరు తీసుకువెళ్లి పెన్నా డెల్టాలో ఖర్చు పెట్టుకుని ఈనాడు మూడు జిల్లాలకు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరుకి తీరని అన్యాయం చేస్తే ఏమిటి ఈ అన్యాయం అని నేను అడుగుతున్నాను. ఇది అధికార దుర్వినియోగం కదా అని 2·1
ప్రశ్నిస్తున్నాను. ఈనాడు అధికారం మీది; చేతనైతే ప్లాన్ ఫండ్స్ ఎలోకేట్ చేయించుకోండి. మ·
గత రెండు సంవత్సరాలుగా ఇరిగేషన్‌కోసం కేటాయించిన డబ్బును ఖర్చుపెట్టలేదే! ఈ సంవత్సరం కూడా కేటాయింపులు పూర్తిగా ఖర్చుపెట్టడం లేదే! ఆ నిధులు తీసుకువెళ్లి మీ పెన్నా డెల్టాలో ఖర్చుపెట్టుకోండి, ముఖ్యమంత్రి మీ జిల్లా వాడే కదా. ఎలోకేట్ చేసి ఖర్చు పెట్టకుండా మీరు ఈ విధంగా చేయడం మంచిది కాదు. ఇక ఈనాడు ప్రపంచ బ్యాంక్ సహకారంతో నిధులు తెచ్చుకొన్నారు, మన బడ్జెట్ అంతా బయటినుంచి తెచ్చేదే. పాపం సంతోష్‌రెడ్డిగారు చెప్పారు, ఇది తప్ప వేరే మార్గం లేదన్నారు. వరల్డ్ బ్యాంక్ నిధులు దుర్వినియోగమవుతాయని నేను 1990 మే నెలలోనే మీకు జాబు వ్రాశాను. కావాలనే నేను సంవత్సరం వరకూ మాట్లాడకుండా ఉన్నాను. 700. కోట్ల రూపాయల సైక్లోన్‌రీకన్‌స్ట్రక్షన్ ప్రోగ్రామ్‌ను వరల్డ్ బ్యాంక్ నిలిపివేయదలచుకొన్నది, ప్రపంచ బ్యాంకు మిమ్మల్ని బెదిరిస్తున్నదని చెప్పి హర్రీ బర్రీ చేసి మీరు చేసిందేమిటంటే ఎక్సెస్ టెండర్స్ ఇచ్చే పాత్ర వహించారు. దానివల్ల మీ పైన ఎలాంటి ఆరోపణ వచ్చింది? మీరు ఎన్ని కోట్లు దిగమింగారు? ఆరోజు మీరు అసెంబ్లీలో చెప్పిందేమిటి? ప్రపంచ బ్యాంక్ స్కీమ్ మీ అనుమతి లేకుండా చేయడం జరగదని అసెంబ్లీలో చెప్పి అసెంబ్లీ అయిపోయిన తరువాత మీరు మంజూరుచేశారే! అదేవిధంగా కందలేరు ఆర్బిట్రేషన్ ఏమిటి? రాఘవరెడ్డిగారు నెల్లూరు వాసులు కదా? ఆయన కందలేరు సోల్ ఆర్బిట్రేటర్. కేసు లేదు కాబట్టి మీరు పేమెంట్ ఇచ్చామన్నారు. దాదాపు 60 లక్షలు ఇచ్చారు. ఇది ఎవరి సొమ్ము? ఇలాంటివి ఎన్ని లేవు. ఈనాడు సుప్రీం కోర్టు తీర్పు వచ్చినా దానిని లిటిగేషన్‌లో పెట్టారే? ఎందుకు? ముడుపులు ముట్టలేదా? ఎంత గందరగోళం జరిగింది? అయినా మీరు పట్టించుకోలేదే? ఇక సుంకేశుల టెండర్స్ విషయం ఏమిటి? రాఘవరెడ్డిగారికి 9 పర్సెంట్ ఎక్సెస్‌కు ఇచ్చారు. అదే 9 పర్సెంట్ ఎక్సెస్‌తో టెండర్ వేసిన పబ్లిక్ కన్సర్న్ అయిన నేషనల్ ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ఇవ్వకుండా, దానినుంచి కేవలం టెండర్ అందలేదని మానిప్యులేట్ చేసి, ఇంజనీర్స్ మరియు కాంట్రాక్టర్స్ కుమ్మక్కయ్యారు. దీనిగురించి మిత్రులు విద్యాసాగర్ రావుగారు ఛీఫ్ సెక్రటరీగారికి ఉత్తరం వ్రాస్తే ఆయన పరిశీలిస్తామన్నారు. ఇంకో ముఖ్య కార్యదర్శి వచ్చారు. ఈ అంశం పరిశీలనలో ఉందని ఆయన జాబు వ్రాసి మరోవైపు

టెండర్స్‌ను ఫైనలైజ్ చేశారు. Is it not breach of privilege? ఇక ఎస్ ఆర్ బి.సి. ది లేటెస్టు స్కాండల్. వారికి బాధలేదు. ఎన్ని చెప్పినా మీరు తిట్టేది తిట్టండి, మేము చేసేది చేసుకొంటామంటారు. You have got three packages. Package No. 6 Srisailam Right Branch Canal. Package No. 8 and Package No. 10 అధ్యక్షా, ముందు తొమ్మండుగురు ప్రీక్వాలిఫికేషన్‌కు అప్లయిచేశారు. అరుగురు ప్రీక్వాలిఫై అయ్యారు. అందులో ఒకరు ఢిల్లీకి చెందిన కాంట్రాక్టర్. ఇక ఐదింటిలో ప్రసాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, ఇది మా భీమవరం వాస్తవ్యులనుకొంటాను, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్, ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్స్ - ఈ మూడు ఎకమై మిగతా ఇద్దరికీ అమ్యాం చేసి వారిని పంపించి - వీరు ముగ్గురూ రింగ్‌గా ఏర్పడి పెట్టిన షెడ్యూల్స్ ఏమిటో ఒక్కసారి చూడండి. ఎంత ఎక్సెస్ పెట్టారో చూడండి. పేకేజ్ నెం. 6 తీసుకొంటే మొదట 42 కోట్లు వున్న ఎస్టిమేటెడ్ వాల్యూను 47 కోట్లకు పెంచితే 126 పర్సెంట్ ఎక్సెస్ అంటే 99 కోట్లు అయింది. ఇది ప్రసాద్ ఇంజనీరింగ్ కంపెనీ పెట్టింది Rs. 47 crores has gone upto Rs. 99 crores. ఇక పేకేజ్ నెం. 8 తీసుకొంటే 29 కోట్ల ఎస్టిమేట్‌ను రీవాల్యూచేసి 35 కోట్లు పెడితే 110 పర్సెంట్ ఎక్సెస్ అయింది, అంటే 61 కోట్లకు పెరిగింది ఇది మెసర్స్ శ్రీనివాసా కన్‌స్ట్రక్షన్స్ సంగతి. ఇక పేకేజ్ నెం. 10 ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ టెండర్ వేసింది. దీని ఎస్టిమేటెడ్ కాస్టు 22 కోట్లు అయితే 107 పర్సెంట్ ఎక్సెస్‌వేసి 45 కోట్లకు టెండర్‌వేశారు. They are in the process of accepting these tenders. ఒకవైపు మీరు 210 రూపాయల డెఫిసిట్ బడ్జెట్‌ను ప్రకటిస్తారా? మరోవైపు ముఖ్యమంత్రిగారు కార్యదర్శి మీద కార్యదర్శిని వేసుకొంటూ పోతారా - ఇదంతా నాన్‌డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్. ఇంకోవైపు ముడుపులు తీసుకొని ఎక్సెస్ టెండర్స్ ఇచ్చి జేబులు నింపుకొని కోట్ల రూపాయలు స్కాండిల్ చేస్తున్నారు. మేము చెప్పగానే మీరు జాగ్రత్తపడి ఉంటే ఈ నాలుగు స్కాండల్స్ జరిగి ఈ దుస్థితి వచ్చేదా? Are you interested in the State's welfare or filling up the pockets and feeding the contractors? అని అడుగుతున్నాను. ఈనాడు మేము ఎన్ని చెప్పినా మీరు పట్టించుకోకపోవచ్చు. అయ్యా, ఈనాడు రాజకీయంగా బంగారప్ప స్థితి ఏమిటో పేపర్లలో చూస్తున్నాం బంగారప్ప స్నేహితులైతే చాలు రెయిడ్ చేస్తున్నారు. అట్లాగే మీకు ఎకౌంటబిలిటీ తప్పదు జాగ్రత్త. సి.బి.ఐ. జాయింట్ డైరెక్టర్ జస్పాల్‌సింగ్ మొన్ననే హైదరాబాదుకు వచ్చివెళ్ళారట, ఎవరో చెపుతున్నారు. వారు ఎందుకు వచ్చారో నాకు తెలియదు.

గౌరవ సభ్యుడు:- రామారావుగారి కోసం.....

శ్రీ కె. విద్యాధరరావు:- రామారావుగారు సిద్ధంగానే ఉన్నారు. అధికారం మీ చేతుల్లో ఉంది, మీరే కదా పరిశీలన చేసేవారు. As I said earlier, there is something what is called the accountability. You have got to account for all the sins you have committed. Are these not the sins? ఇది మేము తేటతెల్లంగా, నిర్మొహమాటంగా ఉత్తరాలు వ్రాసి చెపుతున్నాం. వరల్డ్ బ్యాంక్‌వారు మమ్మల్ని బెదిరించారని వీరు అన్నారు. అలాంటిది ఎక్కడైనా ఉందా? ఏ ఫైలులులోనైనా బ్లాక్ అండ్ వైట్‌లో ఒక్క అక్షరం చూపించండి. I will apoligize

for the allegation I have made. World Bank has never cautioned these people. Only they have taken it as an explanation to mislead the House and squander crores of rupees. అని చెప్పాను. ఈనాడు జరిగింది కూడా అదే ఇందాకా విద్యాసాగర్‌రావుగారు చెపుతుంటే నేను ఆదేశంతో ఇంటరప్టు అయిన కారణం కూడా అదే తమరు మా రక్షణకు రండి, రాష్ట్రాన్ని కాపాడండి అవసరమైతే Let them re-tender immediately or short tender. ఈ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖా మంత్రిగారు బడ్జెట్ డెఫిసిట్‌ను ఫిల్‌చేయాలంటే - You decide whether you are wedded to Mr. Magunta Subbarami Reddy and Raghava Reddy and Company or the people of Andhra Pradesh. If you are wedded to the people of Andhra Pradesh, keep these people away and take correct decisions at the correct time whenever we point it out and you feel it is correct. అంతేకాని ఈ విధంగా ఎక్సెస్ టెండర్స్ ఇచ్చి రాష్ట్రాన్ని దోచుకొని పంచుకోవాలంటే క్షమించరని మనవిచేస్తున్నాను

ఇకపోతే మైనర్ ఇరిగేషన్‌లో ఒక మాట చెప్పాలి యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీ ప్రాజెక్ట్సు తీసుకొంటున్నారు. ఆరోజు ఓట్-ఆన్-ఎకౌంట్‌కు ముందు వారు సమాధానం చెప్పారు యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీ ఎయిడ్ క్రింద ముందు 57 ప్రాజెక్ట్సును యాక్సెప్టు చేయడం జరిగిందని వారు చెప్పారు కాని టెక్నికల్‌గా - Only 28 projects were accepted by the European Economic Community for aid. మిగతా 29 అసంపూర్తిగా ఉన్నాయి వాటికి ల్యాండ్ ఎక్విజిషన్ మొదలైన వాటికి డబ్బు ఇవ్వకుండాచేశారు. మేము ప్లాన్‌లో ఇంక్లూడ్ చేస్తామని ఆరోజు వారు చెప్పారు. మీరు ప్లాన్‌లో ఎక్కువ డబ్బే కేటాయించారు, చూశాం. కాని ఇ ఇ సి. ప్రోగ్రాం క్రింద ఒక్కటి కూడా చేసినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే I have a project in my constituency - Teenasagaram project. ఎందుకంటే నా నియోజకవర్గంలోని డి నర్సాపూర్‌లో ట్యాంక్ గురించి ప్రత్యేకంగా వారికి రిప్రెజెంటేషన్ ఇచ్చి తెల్లవారి క్వశ్చన్ వచ్చినప్పుడు నేను అడిగితే వారు ఏమన్నారంటే విద్యాధర్‌రావుగారు నిన్ననే ఇచ్చారు, నేను రికార్డు తెప్పించుకొని వెరిఫై చేశాను, రేపు బడ్జెట్‌లో ఇస్తాము అన్నారు ఏమిటి ఇచ్చింది? పది రూపాయలు కూడా లేవు. Should I move a breach of privilege against my best friend Sri Ramachandra Reddy or will he answer this question and implement the assurance given by him in this House? అధ్యక్షా, జానీగారు లేస్తున్నారు, నేను తప్పు మాట్లాడితే వారు చెపితే నేను కూర్చుంటాను. నేను మంచి సలహాలు కూడా ఇస్తాను, రెవిన్యూ ఎట్లా రికవర్ చేయాలో కూడా ఆఖరున సజెషన్ ఇస్తాను. ఇక ఈనాడు 480 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స పోస్టులు ఉంటే అందులో 225 పోస్టులు ఖాళీగా వున్నాయి నాకు పెద్దలు పి వి రావుగారు అంటే చాలా గౌరవం ఈ విషయమై నేను వారిని అడిగితే వారు ఏమన్నారంటే మేము సీనియారిటీ లిస్టును పబ్లిష్ చేసినాము, దానిమీద అబ్జెక్షన్స్ వచ్చాయి, కోర్టు డైరెక్షన్ ప్రకారం దానిని ఫైనలైజ్

చేస్తామన్నారు. జూన్‌లో పబ్లిష్ చేశారు, జులైలో టెండరుకూడా అయిపోయింది, ఇంతవరకూ తీసుకోలేదు. You will be surprised to hear that under the Nagarjunasagar Left and Right canals not a single Executive Engineer is there for maintenance and operation. అదేవిధంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టులో 20 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మీరు ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ లేకపోతే మెయింటెనెన్స్ ఎట్లా జరుగుతుంది, సూపర్ విజన్ ఎట్లా జరుగుతుందని అడుగుతున్నాను. మిత్రులు గోపాలకృష్ణారెడ్డిగారు చెపుతున్నారు, చీఫ్ మినిష్టర్‌గారి ఆఫీసు ఫుల్ అట, రోజు రోజుకూ పెరుగుతోందట, కలక్షన్‌కూడా ఫుల్ అట. కలక్షన్ సంగతేమిటోగాని నేను తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ఈ 225 పోస్టుల్ని భర్తీచేయండి, లేకపోతే రాష్ట్రప్రభుత్వం నష్టపోతుంది. మీరు ఇక్కడ గమనించవలసింది ఒక్కటే ఉంది. నాగార్జునసాగర్ ఎడమ, కుడి కాలువలక్రింద కవర్‌కాని ఏరియా ఉంది. ఇది 1968లో కమీషన్ అయిన ప్రాజెక్టు. మీరు బెటర్‌మెంట్ ఛార్జెస్, వాటర్ టాక్స్ కలక్టు చేస్తున్నారు. మీరు ఫీడర్ ఛానల్స్ త్రవ్వక పోవడంవల్ల ఒక్క ఎడమకాలువక్రిందే లక్ష ఎకరాలు ఖాళీగా ఉంది. మెయింటెనెన్స్‌లేక త్రవ్వినవి కూలిపోతున్నాయి. వేంపాడు హెడ్‌క్రింద దాదాపు 5 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మీరు త్రవ్విన కాలువలు మెయింటెనెన్స్ లేకపోవడంవల్ల పూడిపోయాయి. మీరు వాటిని మూడు ఏళ్ళుగా మెయింటెయిన్ చేయకపోవడంలవల్ల మళ్ళీ ఎంత ఖర్చుపెట్టవలసి
2·20 వస్తుందో! 21 మెయిన్ బ్రాంచి కెనాల్ ఖమ్మంజిల్లా కృష్ణాజిల్లాలో 117 కి·మీ· వున్నది.
ను· It is upposed to draw 3,700 Cusecs 3,700 క్యూసెక్కుల నీరు డ్రా చేయలేకపోతున్నారు ఎందుకనగా, వీక్ కన్‌స్ట్రక్షన్‌వల్ల, సరిగా మెయిన్‌టెయిన్ చేయక పోవడంవల్ల. దానివల్ల 2,700 క్యూసెక్కులనీటిని మాత్రమే వస్తున్నది. లైనింగ్‌లేదు. 54 Structure is going to collapse at any moment 3,700 క్యూసెక్కులనీరు డ్రాచేస్తే బ్రీచ్ అవుతుందని 2,700 మాత్రమే డ్రా చేస్తున్నారు. దానివల్ల ఎంత అనర్థమో చూడండి. టేల్ ఎండ్ ఏరియాకు నీరు రావడంలేదు. ఆంధ్ర రీజియన్‌కు అనుమానం. తెలంగాణా, రాయలసీమ ఆందోళన చేస్తారని, రావలసిన నీరు వదలడంలేదు. ఈ కాలువల మరమ్మత్తు చేయడంలేదని ఆందోళనగా, అపోహగా వున్నారు. ఫేర్‌గ్రోత్, హోం సర్వీసెస్‌గురించి నేను స్పష్టంగా ఎలిగేషన్ పెట్టాను. అంతేకాకుండా మీ అధికారికూడా అంగీకరించడం జరిగింది. అయ్యా, జె·ఎన్·టి·యు· వైస్‌ఛాన్సలర్‌గా గోపాల్‌రెడ్డిగారిని వేశారు. ఆయన ఎవరు? నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారు. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మూడు కాలేజీల ప్రిన్సిపాల్‌గారు. వాకాడు ఇన్‌స్టిట్యూషనల్‌లో ప్రిన్సిపాల్‌గారు, వారిని తీసుకువచ్చి వైస్‌ఛాన్సలర్‌గా జె·ఎన్·టి·యు·కు వేశారు. వారు రూ· 90 లక్షలు నేషనల్ ఫేర్‌గ్రోత్ హోం సర్వీస్‌లో డిపాజిట్ చేశారు. వేసిన మాట వాస్తవమే; మేనేజ్‌మెంటు నిర్ణయం తీసుకున్నది, ఎక్కువ వడ్డీ వస్తుంది కాబట్టి, వేశామన్నారు జె·ఎన్·టి·యు·కి ఒక కాన్‌స్టిట్యూషన్‌వుంది. You are not supposed to speculate with Government money. మీరు ఏమీ ఆధారం చేసుకుని వేశారు? మీ ప్రభుత్వ అంగీకారం కావాలని రూల్సు వున్నది. రూల్సును వాయిలెట్‌చేసి ఏ ఆధారంతో వారు చేశారు? అంటే చిదంబరం సర్వీసు, పేర్‌గ్రోత్ సర్వీస్ హోం, ఫైనాన్షియల్ కార్పొరేషన్‌లో 300 నిలువ చేసే షేర్స్‌ను, రూ 10లకే ఇచ్చారు. ప్రజలు అనుకోవడానికి అవకాశం వున్నదా లేదాయని

అడుగుతున్నాను. లేకపోతే మీరు అనుమానాలు నివృత్తి చేయడానికి తీసుకున్న చర్య ఏమిటి? ఆయనకు ఎందుకు మీరు డిస్మిస్ చేయలేదు. Why he has not been dismissed? What is the advice to the Chancellor of the State? Was it not the duty of the Chief Minister to suggest to the Chancellor to dismiss this officer? మీరు యింతవరకు సమాధానాలు చెప్ప లేదు. నేను సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. పోలీస్ కార్పొరేషన్ మరియు సోషల్ వెల్ఫేర్ నిధులు ఇతర ప్రభుత్వసంస్థల నిధులు, మీరు జాతీయ బ్యాంకులోకాకుండా ఇతరసంస్థల్లో ఎన్నోకోట్ల రూపాయలుపెట్టారు. మీరు వైట్‌పేపర్ సమర్పిస్తారా? మొదట నాకువైట్ పేపర్ అంటే తెలిసేదికాదు. రోశయ్యగారు చెప్పారు. ఆయన కారణంగా తెలిసింది. All the institutions other than the nationalised banks where the Government money has been deposited. Is this Government ready to come forward. I demand that they should come forward to clear all the doubts by publishing a White Paper where the money has been deposited by you. నేను స్పష్టంగా చెప్పుతున్నాను. నాదగ్గర సమాచారం వున్నది. పోలీసు హౌసింగు కార్పొరేషన్, సోషల్‌వెల్ఫేర్ డబ్బు, ముఖ్యంగా ఎస్.సి. ఫైనాన్సు కార్పొరేషన్, బి.సి. వెల్ఫేర్ డబ్బును ఫేర్‌గ్రోత్ హోం సర్వీస్ అనుబంధ సంస్థల్లో డిపాజిట్ చేశారు. దీని అంతర్యం ఏమిటి? ప్రజల అనుమానం తీర్చవలసిన బాధ్యత ముఖ్యమంత్రిపైవున్నది. గోపాల్‌రెడ్డిపై చర్య తీసుకోలేదు కారణం ఏమిటి? తీసుకుంటే యిదంతా బయటకు వస్తుందనా? మొతక మాట అంటున్నాను. I demand an answer from the Government. ఇక లోకల్ బాడీస్‌గురించి నేను ఏమి చెప్పేది? మాట్లాడితే ప్రమాణంచేసేది రాజీవ్‌గాంధీమీద - రాజీవ్‌గాంధీ పార్టీపేరు చెప్పి ఓట్లు వెయ్యండని తిరుగుతారు. ఆయన నిర్ణయాలను కాలరాస్తున్నారు. మొన్న క్యాపిటేషన్ ఫీజు గురించి ప్రతిపక్షనాయకులు చెప్పారు. స్థానిక సంస్థల గురించి స్పష్టంగా చెప్పారు. 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు పెట్టాలని; చట్టం తీసుకురావాలని పార్లమెంటులో బిల్లు తీసుకురావాలని ఎన్నోసార్లు చెప్పడంజరిగింది. పత్రికల ద్వారా చదివాను - విన్నాను. కాని మీరు చేసింది ఏమిటి? ఎంతో త్వరగా వాటిని రద్దు చేయాలని చూశారు. స్థానిక సంస్థల అధికారాలను నీరుగార్చారు. డీసెంట్రలైజేషన్ అని ఒక ప్రక్క చెప్పారు. ఫైర్‌కన్న అధికారాలు తీసేసి జిల్లా పరిషత్తు డెవలప్‌మెంటు అధికారులకు అప్ప చెప్పిన దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందంటే ప్రజాస్వామ్యంమీద ఎంత నమ్మకం వుందో తెలుస్తున్నది. Have they any right to carry the people whom they do not trust? అందుచేత దయచేసి చెప్పండి? స్థానికసంస్థల ఎన్నికలు ఎప్పుడుపెడతారు? మునిసిపాలిటీలలో టాక్సు రివిజన్ అన్నారు. యస్, దేర్‌యీజ్ ఎవే ఆఫ్ డూయింగ్ యిట్. కాని దయచేసి పెద్దలందరినీ, ప్రజలను కన్‌సల్టుచేసి, సమావేశపరచి, చర్చించండి? ఏవిధంగా నిర్ణయాలు తీసుకోవాలో తీసుకోండి? యీ ఆందోళన వుండదు. There is a way of doing it. Consult the people. Let it be a collective decision. Why should it be a unilateral decision and people feel that they are let down? ఇకపోతే, మంచినీరు పరిస్థితిమూస్తే ఒకసారి మీ బడ్జెట్ బ్రీఫ్ చూస్తే, ఐతింక్ మీరుకూడా బాధపడతారు. ఇంత బాధ్యతా రహితంగా

ప్రవర్తిస్తున్నది. టేబుల్ నెం. 16లో చూస్తే, తెలుస్తుంది. జనాభాగురించి శ్రీ రోశయ్యగారు చెప్పారు. శాసనసభ్యులు రావాలి. ఎక్కడకుపోయినా ఉపన్యాసం యివ్వాలి పాప్యులేషన్ గోత్రమీద చెప్పారు. He said that wherever we speak we should speak first about the population control. I assure Mr.K. Rosaiah that I am doing it according to my conscience. But what you have done? కాని, వాట్ యు హేవ్ డన్? మీరు అంకెలు యిచ్చారు. భారతదేశంలో ఆంధ్రరాష్ట్రంలో జనాభా పెరుగుదలరేటు 2.8 వుందన్నారు. వేరే రాష్ట్రాలలో 2.5 వుందన్నారు. వారు మంచినీరు. కూడు, గుడ్డలేకుండా బ్రతుకుతారా అధ్యక్షా, చంపేస్తే ఒకరోజు, పాపులేషన్ కంట్రోల్ చేయాలనా ఆయన ఉద్దేశ్యం? వారి ఆలోచన చూస్తే అలాగే వున్నది. 1987-88లో 124 కోట్లు 49 లక్షలు కేటాయిస్తే సుమారు ఆరుసంవత్సరాల తరువాత 136 కోట్లు ఎస్టిమేట్ అంటే రిపోతుందా? కనీసం మంచినీరు అయినా యివ్వాలి? తిండిలేకుండా చేశారు - బియ్యం పథకంరద్దు చేశారు. గుడ్డలేకుండా చేశారు. సగం ధరలకు చీరలు యిచ్చేవారు. త్రాగడానికి మంచినీరుకూడా లేదు. అర్బన్ వాటర్సప్లయి...

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి):- 1987-88లో రూ. 124.49 కోట్లు ఎలాట్ చేశారు, నెక్స్ట్ ఇయర్ వారి ప్రభుత్వంవున్నప్పుడు 1988-89లో రూ. 108.65 కోట్లకు తగ్గించారు? ఈరోజు 136 కోట్లు అంటున్నారు యీ గ్యాప్లో కేవలం 12 కోట్లు పెంచారన్నారు. వారు సక్సీడింగు యియర్లో ఎందుకు తగ్గించారు? పాపులేషన్ తగ్గిందా? పెరిగిందా? Sir, I wanted to clarify this.

Sri P. Ashoka Gajapathi Raju:- Clarifications have to be given by the Ministers. What is this?

Mr. Deputy Speaker:- Mr. Chinna Reddy, the Minister has got ample opportunity to clarify.

Sri G. Chinna Reddy:- He is misleading.

Sri P. Ashoka Gajapathi Raju:- Let them also speak. But I am entitled to ask for clarifications.

Mr. Deputy Speaker:- Do you want to obstruct Mr. Vidyadhara Rao?

Sri P. Ashoka Gajapathi Raju:- If you allow him to ask clarification you should also allow everybody to ask. I want a clarification from the Chair and not from Mr. Vidyadhara Rao.

Mr. Deputy Speaker:- If Mr. Raju is interested in obstructing Vidyadhara Rao I think....

Sri P. Ashoka Gajapathi Raju:- I am making myself very clear. Mr. Chinna Reddy is a good friend of mine. He has asked for a clarification. It is a different thing. If a Member is speaking can another Member request for clarification? I am not coming in the way of Mr. Vidyadhara Rao. I am asking the Chair straight one simple question. If you permit this, you have to permit us. We want a ruling from the Chair.

Mr. Deputy Speaker:- I never thought that Mr. Raju would raise such a hopeless point. I have given him opportunity after Mr. Vidyadhara Rao conceded. He conceded and I have given the opportunity.

Sri P. Ashoka Gajapathi Raju:- In other words, we are permitted to raise?

Mr. Deputy Speaker:- Till then I denied the opportunity. I refused the opportunity. I have given the opportunity only after Mr. Vidhayadhara Rao accepted it.

Sri P. Ashoka Gajapathi Raju:- OK, Sir. I am sorry for putting such a hopeless question. We hope that you will allow us to raise such hopeless questions.

Sri K. Vidyadar Rao:- My friedn Mr. Chinna Reddy has 2.30
raised a pertinent question saying that in the subsequent మ.
years it has been reduced. Because you are a post-graduate, you will be able to understand. If he sees the figures of grant-in-aid under Central Plan Assistance during Telugu Desam Party regime for cyclone relief or natural calamities and the grant-in-aid of the present Government, I think my friend Sri Chinna Reddy will not raise such questions. Coming to Urban Water supply you will see Rs. 43.76 crores and today it is only Rs. 38.96 crores. అధ్యక్షా, ఈ విధంగా మంచినీటి విషయంలో నిధులు తగ్గించుకుంటూ వెడుతున్నారు. మేము గత మార్చిలో క్వశ్చన్ రెయిజ్ చేసినప్పుడు శ్రీమతి ఉమా వెంకట్రాంరెడ్డిగారు సమాధానం చెబుతూ, ఆన్ గోయింగ్ స్కీమ్స్ విషయంలో రూ. 186 కోట్లు కావలసి వుందని ఆనాడు చెప్పారు. ఈనాడు డిపార్ట్‌మెంట్‌లో అడుగుతే ఎస్కలేషన్‌వల్ల రూ. 200 కోట్లకు పెరిగినట్లుగా చెప్పారు. మీరు కేటాయించింది ఏవిధంగా సరిపోతుంది? చేసినఅపరాధం యింకొకటికూడా వుంది. You have given a blanket order that schemes which are not started will not be started and that no new scheme will be taken up. పాపులేషన్ పెరుగుదల 2.8 వుంది. ఈ పాపులేషన్‌కు మంచినీరు కూడా సరఫరా చేయలేని అసమర్థ ప్రభుత్వం యిది అవునా, కాదా అని అడుగుతున్నాను. అధ్యక్షా, రాజీవ్‌గాంధీ డ్రింకింగ్ వాటర్ సప్లయ్ స్కీమ్ అని ఒకటి మీరు మంజూరు చేశారు. ప్రపోజల్స్ తీసుకున్నారే తప్ప యింతవరకు నిధులు రిలీజ్ చేయలేదు. ఈ స్థితిలో మీ డైరెక్షన్ ఏమిటి? ఈ లోపాలు ఎందువల్ల వచ్చాయి? Your Cabinet Ministers did not discuss the budget. You had not involved them in preparing this budget. This budget is totally a single man's show - Mr. C.S. Rao, poor man and Mr. Janardhan Reddy, the dictator. అందుచేత ఈ రకమైన లోపాలు జరుగుతూ వచ్చాయి. లా అండ్ ఆర్డర్ విషయంలో రెండు మాటలు చెబుతాను.

(ఇంటరప్షన్స్)

చక్కెర, వాణిజ్యం, ఎగుమతుల శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ జానీ):- అధ్యక్షా, ఇంతకుముందు ప్రొసీజర్‌కూడా చూశాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నను మాట్లాడిన దానిలో స్టాటిస్టికల్‌గా తప్పు వుంటే చెప్పమనండి.

శ్రీ మహమ్మద్ జానీ:- బడ్జెట్ డిస్కషన్ 45 నిముషాలు, మెక్సిమం ఒక గంట అంతకంటే ఎక్కువ తీసుకున్న సందర్భాలు లేవు. నేనూ 5 సంవత్సరాల కాలంలో అనేకసార్లు రెయిజ్ చేశాను. ఇప్పుడు రెండున్నర గంటలు అయింది. మాట్లాడదలచుకుంటే రేపు కంటిన్యూ చేయమనండి. ఆకలి అవుతోంది. దయచేసి కనికరించండి అధ్యక్షా.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మొన్ననే సాయంత్రం ఐదున్నర గంటలదాకా కూర్చున్నాము. చీఫ్ విప్‌గారు లంచ్‌కూడా అరేంజ్ చేయలేదు. నేను ప్రభుత్వాన్ని మిస్‌లీడ్ చేస్తే క్షమించండి.

అధ్యక్షా, వెల్‌ఫేర్ స్కీమ్స్ విషయంలో, ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు 1991-92 బడ్జెట్‌లో నోవల్ స్కీమ్ ఒకటి ఎనౌన్స్ చేశారు. Welfare Shceme to Weaker Sections with overall outlay of Rs. 750 crores was proposed in 1991-92 budget. But not a world is mentioned in this year's budget. వీకర్ సెక్షన్స్‌యొక్క వెల్‌ఫేర్‌కోసం రూ.750 కోట్లతో ఒక మహత్తర స్కీమ్ తయారు చేశామని అన్నారు. అది ఏమయింది? ఎన్నిసార్లు ఎంతమందిని మోసం చేస్తారు? ఆ యొక్క 750 కోట్ల స్కీమ్ విషయంలో ఈ 1992-93 బడ్జెటులో నామమాత్రంగా కూడా ప్రసంగంలేదు. You are giving these false promises and misleading the people. Where are you leading the State? ఎన్నిసార్లు ఎంత మందిని మోసం చేస్తారు? మిత్రులు రామకృష్ణయ్యగారు చెబుతున్నారు. రూ. 10 వేల కోట్ల రూపాయలు ఖర్చయ్యే ప్రమాణాలు చేశారట. అయ్యా, దయచేసి ఆశలు రేకెత్తించి, ప్రజలను మోసం చేయవద్దు. చెప్పింది చేయండి.

ఎడ్యుకేషన్ విషయంలో, ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 13 వేల పోస్టులు ఈనాడు వేకెంట్‌గా వున్నాయి. కేవలం జిల్లా ప్రజాపరిషత్తుల చైర్‌మెన్ ఎవరో వున్నారని..

(ఇంటరప్షన్స్)

మంత్రిగారికి అనుభవంలేదు..ఎందుకు వెళ్లారు కోర్టుకు? ఎన్నిక అయిన జిల్లా ప్రజా పరిషత్ చైర్‌మన్ తీసివేసి, కలెక్టర్‌ను అధికారిగా పెడితే కోర్టుకు వెళ్లక ఏమీ చేస్తారు? ఈ రోజు ఒక పార్టీవారువుంటే రేపు మరొకపార్టీవారు ఛైర్మన్‌గా వుండవచ్చు. మన హక్కులను వేరే వారికి ధారాదత్తంచేసే దుస్థితికి పెడితే, కోర్టుకు వెళ్లక ఏమి చేస్తారు? ఈ విధానం మంచిదికాదు. ప్రైమరీ ఎడ్యుకేషన్ విషయంలో భర్తీకాకుండా వున్న 13 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

(బెల్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పటికే చాలా సమయం తీసుకున్నారు. గంటపైగా అయినా అనుమతించాను. ఇప్పటివరకు బడ్జెట్ డిస్కషన్ విషయంలో గంటకు మించి ఎవరూ తీసుకోలేదు.

శ్రీ కె విద్యాధరరావు - అధ్యక్షా, సమయం యిచ్చినందుకు ధన్యవాదాలు. పది నిముషాల్లో ముగించి కూర్చుంటాను. అధ్యక్షా, ఓపెన్ స్కూల్స్ పథకం అని అన్నారు. ఆ విషయంలో ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిన అవసరం వున్నది.

సెరీకల్చర్ గురించి ఈ సభలో చర్చ వచ్చినప్పుడు రూ. 123 కోట్లతో ప్రపంచ బ్యాంకు అనుమతితో ఒక ప్రోగ్రామ్ యింప్లిమెంట్ చేస్తున్నట్లుగా చెప్పారు. జిల్లాలలో యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తామని అన్నారు ఈనాడు డి.ఆర్ డి.ఎ. మాసివ్ ప్రోగ్రామ్ క్రింద, ప్రపంచబ్యాంకు స్కీమ్ క్రింద అనేక జిల్లాలలో సెరీకల్చర్ టేకప్ చేశారు. ఈనాడు మార్కెటింగ్, రీలింగ్ యూనిట్స్ లేక అవస్థ పడుతున్నాము. సీడ్స్ సప్లయికూడా లేదు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలు, ఉత్తర కోస్తాలో సెరీకల్చర్ టేకప్ చేశారో, లేదో కాని మదనపల్లికి రావడంలో ట్రాన్సిట్‌లో కకూన్స్ దెబ్బతిని మార్కెట్ రావడంలేదు. క్వాలిటీ సీడ్ దొరకడంలేదు రిక్వయిర్‌మెంట్‌కు సరిపడ సీడ్స్‌కూడా దొరకడంలేదు. దీనికి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా ముఖ్యం మార్కెట్ ఫెసిలిటీ, రోలింగ్ యూనిట్స్, మరియు సీడ్స్ సప్లయి చాలా ముఖ్యం. Please keep in mind that infrastructur is very important. You have to develop marketing facilities reeeling units and seeds supply should also be there.

గ్రామీణ రోడ్ల విషయం చెప్పాలి. రోడ్లకొరకు వందకోట్ల రూపాయలు యిచ్చామని అన్నారు. సంతోషం. శాంక్షన్‌చేసిన డబ్బు రిలీజ్ చేశారా లేదా అంటే, ఇంతవరకు యింకా చేయలేదు. కారణం ఏమిటంటే రూరల్ రోడ్స్‌క్రింద కలెక్టర్‌గారు రికమండ్‌చేసిన రోడ్స్ యింతవరకు పూర్తికాలేదు. ముఖ్యమంత్రిగారిని రిక్వెస్టు చేస్తే రూ. 50 లక్షలు శాంక్షన్ చేశారు. ఇంతవరకు ఆ ఫండ్స్ ఖర్చుకాలేదు కొంత శాంక్షన్ కూడా కాలేదు. రూ. 100 కోట్లు రోడ్లకు ఖర్చు చేశామన్నారు. ఇంతకంటే ప్రూఫ్ 2·4
ఏంకావాలి? ఈ రకంగా చేస్తే, చెప్పింది ఏ జరిగిందో ఆలోచించండి. మ

సివిల్ సప్లయిస్: కార్డులను ఎత్తేయాలని చూస్తున్నారు. ఎన్ని వేడ్ అవుట్ చేశారు? ఎన్ని ఉన్నాయి? 1 కోటి 33 లక్షలు వైట్ కార్డులున్నట్లుగా బుక్‌లో చూపారు. ఎన్ని లక్షల టన్నుల బియ్యం కావాలి? ఎంత ప్రొక్యూర్ చేశారు? సబ్సిడీ ఎంత కావాలి అనేది క్లియర్‌గా ఇక్కడ మెన్షన్ చెయ్యలేదు సెంటు భూమి లేనివారివీ, కొంపలేనివారివీ కూడా కార్డులు ఎత్తేశారు. ఇక్కడనుంచి సివిల్ సప్లయిస్ కమీషనర్‌కు ఆర్డర్స్ ఇస్తారు కమీషనర్ కలెక్టరుకు ఇస్తారు. కలెక్టరు ఆర్.డి.ఓ., ఎం.ఆర్ ఓ.కు ఇస్తున్నారు పర్సంటేజీగా కార్డులు ఎత్తి అవతల పారేస్తున్నారు. ఇరేషనల్‌గా చేస్తున్నారు. అర్హత లేనివారికి తీసేయవచ్చు. ఒప్పుకుంటాము. తెలుగుదేశం ప్రభుత్వంలో 10 శాతం ఎక్కువ ఇస్తే ఇచ్చి ఉండవచ్చు. ఎలిజిబిలిటీ ఉన్నవారికి కూడా ఇచ్చామన్నారు. 10 శాతం ఎక్సెస్

అంటే పెద్ద క్రైయిమ్‌కాదు. కానీ 1 శాతం డిన్నై చేసినా కూడ జస్టిస్ డిన్నై చేసనట్లు అవుతుంది. ఇది పద్ధతికాదు. సవరణ చేసుకుని క్రొత్త నిర్ణయం తీసుకుని కలెక్టర్లద్వారా ఆదేశాలివ్వాలి. అర్హతగలవారికి అందరికీ ఇవ్వాలి. సెంటు భూమిలేని వాడికి బియ్యం సరఫరా చెయ్యాలి. ఇదికూడా సక్రమంగా చెయ్యడంలేదు. సక్రమంగా సరఫరా చెయ్యాలని కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- నాలుగురోజులు టైం వేస్ట్ చేశారే?

శ్రీ కె. విద్యాధరరావు:- వేస్ట్ చేసిందీ లేనిదీ కోర్టు రుజువు చేసింది. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఒకటే మేము అడిగాము. ఆఖరుకు అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌తో సహా మొత్తం ఫైల్ అడిగారు. కోర్టులో పెడితే పబ్లిక్ కాపీ మాకు రాదా? మీకు రాదా? ఇక్కడే ఇచ్చి ఉంటే గొడవేలేదు కదా?

శ్రీ కె. రోశయ్య:- కోర్టుముందు ఈ కేసు ఉంది కనుక ఇక్కడ కాగితం పెట్టలేదు. కానీ కోర్టుకు ఇవ్వము అని చెప్పలేదు కోర్టు తీర్పు ఇచ్చినా లెక్క చెయ్యము అని అనలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- సుప్రీంకోర్టు గురించి అన్నారు. హైకోర్టుకాదు.

శ్రీ కె. రోశయ్య:- రెండూ మెన్షన్ చేశాను.

శ్రీ కె. విద్యాధరరావు:- కోర్టు ఒక అబ్జెక్షన్ చేసింది. They said that the material given to the Court is a big zero. If we had not raised this issue in the Assembly for the 3 days the Court also would not be aware of the document and this Government would have successfully misled the people.

శ్రీ కె. రోశయ్య:- ఎప్పుడయినా ఒక రోజు ఒక గంట పెట్టండి. కోర్టు ఎవరిని గురించి ఏం మెన్షన్ చేసిందీ డాక్యుమెంట్‌గా చదువుకుందాము. నాకు అభ్యంతరంలేదు. నా అప్పీల్ ఏమంటే ప్రతిపక్ష డెప్యూటీ లీడరు బడ్జెట్‌మీద మాట్లాడేటప్పుడు వారికి ఎలాట్ చేసిన టైంలో స్పెసిఫిక్ పాయింట్స్ చెబితే వినడానికి బాగుంటుంది. మొత్తం సండ్రీ టోటల్ అని చెప్పి రెండు గంటలు దాటింది. టోటల్ జీరో అయింది. మొన్న అయిదు గంటలయింది కదా అన్నారు. ఆ రోజు 14 మంది మాట్లాడారు. ఇప్పుడు రెండు గంటల నలభై అయిదు నిమిషాలపాటు ఆయన ఒక్కరే మాట్లాడారు. గతంలో ఇట్లా లేదు. గతంలోవారు అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలకు.....

శ్రీ కె. విద్యాధరరావు:- అవకాశం ఉంది కనుక చెప్పాను. అవకాశం లేకపోతే చెప్పము కదా?

శ్రీ కె. రోశయ్య:- మేము మర్యాదగాఉంటే వారు మర్యాదగా ఉండాలి. మర్యాద చెడగొడితే ఎట్లా? కాపాడుకోవాలి.

శ్రీ కె· విద్యాధరరావు:- ఎంతో మర్యాద ఇచ్చాము· మర్యాధ ఇచ్చామని మనం చెప్పుకోవడంకాదు· ప్రజలు గమనించాలి·

ఎంప్లాయిమెంట్ గురించి ఒక మాట చెబుతూ సూచనలు ఇస్తాను· కేంద్ర ప్రభుత్వం ఒక లక్ష ఉద్యోగాలు అన్నారు· ఏం చేశారు? తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలుచేసినా వారంతా ఎంతో ఆశతో కాంగ్రెస్‌వైపు వచ్చారు· వారి ఆశలను నిరాశ చేశారు· వారిలో విప్లవం వచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారు· ఇది మంచిది కాదు· నిరుద్యోగ సమస్య పరిష్కారానికి నిధులు ఇవ్వాలి· జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్స్‌కు నిధులు ఇవ్వాలి· రెవెన్యూ పెరగాలంటే ఆనాడు ఒక సూచన చేశాము· లిక్కర్ బాటిల్స్ విషయంలో డ్యూయెల్ బిల్లింగ్ రాష్ట్రానికి నష్టం వస్తోందని గొడవ చేస్తే 376 జి·ఓ·ను ఉపసంహరించుకున్నారు· రెట్రాస్పెక్టివ్‌గా జి·వో· ఇచ్చారు· కానీ ఆనాడు మేము చేసిన సూచన పట్టించుకోలేదు· రూ· 3·00 బాటిల్‌ను రూ· 60, రూ· 80తో బిల్‌చేసి మాగుంట సుబ్బిరామిరెడ్డిగారు కోట్లాది రూపాయలు తప్పించ చూస్తున్నారు· అటువంటి అవకాశం లేకుండా యాక్టు ఎమెండ్ చెయ్యండి· సుప్రీంకోర్టు ఫైండింగ్ ఏమంటే యాక్టు ఎమెండ్ చెయ్యలేదని· కనుక ఎమెండ్ చెయ్యండి· డ్యూయెల్ బిల్లింగ్ ఉండరాదు· రూ· 6 బాటిల్‌ను రూ· 60కు బిల్‌చేసి టోక్ ఎవేడ్ చేస్తే, లిక్కర్ కంటెంట్‌కు ఛార్జి చేస్తాము, ఒకసారి సీసాకు టాక్సేషన్ జరిగిందా కదా కనుక సెకెండ్ టైంలేదని చెప్పి అవకాశం ఇస్తున్నారు· అటువంటి అవకాశం లేకుండా డ్యూయెల్ బిల్లింగ్ సిస్టం రద్దు చేస్తే దాదాపు రూ· 40 కోట్లు రాష్ట్రానికి అదనంగా ఆదాయం పెరిగే అవకాశం ఉంది· గమనించాలి·

ఎన్·హెచ్· 5లో మాగ్జిమం ట్రాఫిక్ ఉంది· ట్రాఫిక్ బాగా పెరిగింది· దేశంలో అన్ని ప్రాంతాలలోకంటే ఏలూరు-విజయవాడ మధ్యనే బాగా పెరిగింది· బకింగ్‌హ్యామ్ కెనాల్ కనెక్టెడ్ మెడ్రాస్ పోర్టు - కాకినాడు పోర్టు ఉంది· జర్మనీ రిపోర్టు ఉంది· ఈ కెనాల్ టేకప్ చేస్తే బాగుంటుంది· ముఖ్యమంత్రిగారు ప్రయివెటైజేషన్ విషయంలో అన్ని ప్రాజెక్టులూ ప్రయివెటైజేషన్‌చేసి సంపాదించుకోవాలని చూస్తున్నారు· He seems to be empty of new projects. I am suggesting new projects. He can privatise them and make money on those also. కారణం ఏమంటే ట్రాఫిక్ తగ్గే అవకాశం ఉంది· 100 శాతం బోట్స్ కెనాల్ నేవిగేషన్‌లో చెయ్యడానికి అవకాశం ఉంది· కెనాల్ నేవిగేషన్ మెయిన్‌టెనెన్స్‌కూడా చీఫ్ అవుతుంది· ఒక కిలోమీటరు బి·టి·రోడ్డు మెయిన్‌టెయిన్ చెయ్యడం మూడు కిలోమీటర్ల కెనాల్ నేవిగేషన్‌కు ఈక్వల్ అవుతుంది· ఇది టేకప్ చెయ్యాలి· ఎ·పి·ఎస్·ఆర్·టి·సి·లో రూ· 63 కోట్లు నష్టం వచ్చిందన్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంక ముగించండి·

శ్రీ కె· విద్యాధరరావు:- ఫ్లోర్ లీడర్స్‌ను అందరినీ పిలిచారు· వెంకటేశ్వర రావుగారు అందరూ వచ్చారు· 1989-90 నుంచీ 1992-93 వరకూ కాస్ట్‌పర్‌కి 2·39 శాతం పెరిగింది అన్నారు· ఎంప్లాయిస్‌కు చెల్లించిన డి·ఎ· మెటీరియల్ కాస్టు హైక్, డీజిల్ కాస్టు హైక్ అన్నీ తీసుకుంటే డీజిల్ కాస్టు 2·39 శాతం హైక్ అన్నారు·

1989-90లో చెన్నారెడ్డిగారి టైంలో 2.88 శాతం టేరిఫ్ హైక్ పెంచారు. 1992-93లో కంటే 1990లోనే 2.88 శాతం పెంచితే రూ. 63 కోట్లు నష్టం వచ్చిందంటే ఎందుకు వచ్చింది? కేవలం మిస్‌మేనేజిమెంటువల్ల వచ్చింది. మంత్రి సాంబశివరాజుగారు నోరులేని వ్యక్తి. వారిని డబాయించి ప్రయివెటైజేషన్ చేశారు. ఇల్లీగల్‌గా రాయలసీమలో ప్రయివేటు బస్‌లు నడవడంవల్ల ఆర్.టి.సి. నష్టం వచ్చింది. ఇప్పటికయినా ఈ ప్రభుత్వానికి ఆర్.టి.సి. కాపాడాలని ఉంటే ప్రయివేటు వెహికిల్స్ ఆపరేషన్స్ ఆపాలి. కానీ ఆపరు. ఎందుకంటే ఆర్.టి.సి.ని కూడా ప్రయివేటైజేషన్ చెయ్యాలనే ఉద్దేశం వారికుంది. అమ్మే దుస్థితికి ఈ ప్రభుత్వం దిగజారింది. ప్రికాషన్స్ తీసుకోవాలి. ఆర్.టి.సి. బస్ షెడ్యూలు మెయిన్‌టెయిన్ చెయ్యడంలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- వైండప్ చెయ్యండి.

శ్రీ కె. విద్యాధరరావు:- వెహికిల్ ఆపరేషన్స్......

(ఇంటరప్షన్స్)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, ఇంకా ఎంతసేపండీ? సమయం మించిపోతోంది.

శ్రీ కె. విద్యాధరరావు:- బడ్జెట్ తయారు చేసేటప్పుడు వీరికి ఓపికలేదు. అసోసియేట్ చెయ్యడానికి ఓపికలేదు. ప్రతిపక్షాలు చెబుతుంటే వినే ఓపికలేదు. ఇందుకు నిరసనగా ఈ అసమర్థ బడ్జెటును ఏ రకంగానూ బలపరచమని తెలియచేస్తూ, నిరసన తెలియచేస్తూ కూర్చుంటున్నాను.

## హోంశాఖమంత్రి ప్రకటన
## గణపతి మహోత్సవం గురించి

Mr. Deputy Speaker:- Now Mr. Mysoora Reddy will make a statement.

Dr. M.V. Mysoora Reddy:- Some Hon'ble Members yesterday expressed that there was some harrassment of different organizers of Ganesh Vutshav by police by imposing some inconvenient conditions with eloborate procedures. I have examined the matter in detail. I have also looked into the application form prescribed by the Commissioner of Police for this purpose. Let me say at the outset that the details required in the application form are not meant to cause any harrassment but on the other hand they are intended to assist the organizers in conducting the celebrations and processions in a peaceful manner without public inconvenience. Further, they are in conformity with the decisions taken at the meeting held by the Chief Minister with all the floor leaders and the local MLAs on 16-7-1992. The main objection seems to be against requiring the organizers to obtain temporary connections from the A.P. State Electricity Board for illumination of pandals on payment basis. The Hon'ble Members

will kindly appreciate that insisting on legal connections is necessary in the interest of safety and prevention of illegal tapping. The payment prescribed is nominal and cannot be avoided. సర్ తమకు తెలిసిన విషయమే. లాస్టియర్‌కూడా 20 గణేశ్ మంటపాలు కాలి 2.5 పోయాయి ట్విన్ సిటీస్‌లో అని పెద్ద రూమర్స్ రావడం దానిని కంట్రోలు చేయడానికి పెద్ద మ. ప్రాబ్లమ్ రావడం ఇవన్నీ జరిగిన విషయం అందరికీ తెలిసిందే.

As regards to procedure to get the connections, arrangements are made to post one officer of A.P.S.E.B. each at all the Offices of Asst. Commissioners of Police to enable the Organisers to obtain connections on the spot without delay and inconvenience. As regards the requirement to furnish the Nos. of Lorries, details of Mantaps, addresses of the Organisers, etc. is to make advance arrangements for procession and immersion. The organisers can furnish the particulars one day in advance of the procession. I take this opportunity to appeal to Hon.Members, and to the Organisers of the Ganesh Festival and the public in general that the measures being taken by the administration is in the correct perspective and all these measures are necessary for ensuring the smooth and peaceful conduct of the festival and immersion. There will be no harrassment. Any specific case of harrassment may always be brought to my notice for prompt action.

I appeal to all the Organizers not to resort to forceful collection of funds. Stringent action will be taken if any illegal collection comes to our notice. I appeal to all to extend the co-operation.

## సభాకార్యక్రమము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాయలసీమసమస్య ఈ సభలో ప్రస్తావించినప్పుడు స్పీకర్‌గారిగురించి ఈ ప్రాబ్లమ్ లేవనెత్తినప్పుడు అడ్డ వచ్చి *** *** అన్నట్లుగా రికార్డులో కనపడుతున్నది This is imporoper and it is expunged from the records. అలాగే విద్యాధరరావుగారు మాట్లాడేటప్పుడు జె.ఎన్.టి.యు. వి.సి.గురించి *** అన్న మాట చెప్పడం జరిగింది. *** అన్నది It is not proper *** బదులు దట్ ఆఫీసర్ అని అంటే సరిపోతుంది.

The House is adjourned to meet again at 8.30 a.m. on Friday, the 28th August, 1992.

(The House, then adjourned at 2-58 p.m. till 8.30 a.m. on Friday the 28th August, 1992.)

***Expunged as ordered by the Chair.

౮. హోం శాఖా మంత్రి ప్రకటన:

– గణపతి మహోత్సవం గురించి. .. 516

౯. సబా కార్యక్రమము. .. 517